PRAJASAKTI Regd.No. 15795/68

ప్రజాశక్తి

ప్రతి అక్షరం ప్రజల పక్షం

Published from Vijayawada, Visakhapatnam, Kurnool, Tirupathi, Rajahmundry, Srikakulam, Ongole and Ananthapuramu

సంపుటి : 43 సంచిక : 321 | విజయవాడ, బుధవారం 26 జూన్ 2024 | 10 + 8 పేజీలు వెల : 5.50

Vol No | Vijayawada, Wednesday 26 June 2024 | Rs

సిటీ◆

చరిత్ర సృష్టించిన ఆఫ్ఘనిస్తాన్

- తొలిసారి టి20 ప్రపంచకప్ సెమీస్‌కు
- బంగ్లాదేశ్‌పై 8 పరుగుల తేడాతో గెలుపు

• లోపలి పేజీలో..•

పోలవరం పునరావాసంపై 15 రోజుల్లో నివేదిక


- సిఎస్‌కు జాతీయ ఎస్‌టి కమిషన్ నోటీసులు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్వాసితులకు ఆర్‌అండ్‌ఆర్ పనుల పురోగతిపై 15 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి జాతీయ ఎస్‌టి కమిషన్ నోటీసులు జారీ చేసింది. తమ ఎదుట హాజరై నిర్వాసితుల పునరావాస చర్యలను వివరించాలని ఆదేశించింది. బాధితులకు పరిహారం చెల్లింపు, పునరావాసానికి సంబంధించి జాతీయ ఎస్‌టి కమిషన్‌కు విశాఖపట్నానికి చెందిన రమేష్‌చంద్ర వర్మ అనే న్యాయవాది గతంలో ఫిర్యాదు చేశారు. అనంతరం పోలవరం ముంపు ప్రాంతాల్లో కమిషన్ పర్యటించి బాధితులకు నష్టపరిహారం, పునరావాసం ఆదేశాలు జారీ చేసింది. అయినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడంతో రమేష్‌చంద్ర వర్మ మళ్లీ ఫిర్యాదు చేశారు. దీంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్‌కు జాతీయ ఎస్‌టి కమిషన్ తాజాగా నోటీసులు జారీ చేసింది.

నేడు లోక్‌సభ స్పీకర్ ఎన్నిక

- 50 ఏళ్లలో తొలిసారి... పార్లమెంట్ చరిత్రలో మూడోసారి



కె సురేష్ (ఇండియా ఫోరం), ఓం బిర్లా (ఎన్‌డిఎ)

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

లోక్‌సభ స్పీకర్ పదవికి బుధవారం ఎన్నిక జరగనుంది. లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్‌డిఎ అభ్యర్థిగా ఓం బిర్లా ఏకగ్రీవం అవుతారని భావించిన బిజెపి, భాగస్వామ్య పార్టీలకు ప్రతిపక్ష ఇండియా ఫోరం షాక్ ఇచ్చింది. కేరళ నుంచి ఎనిమిదిసార్లు ఎంపిగా గెలిచిన కొడికున్నిల్ సురేష్‌ను ఇండియా ఫోరం స్పీకర్ అభ్యర్థిగా బరిలోకి దింపింది. మంగళవారం ఎన్‌డిఎ అభ్యర్థి ఓం బిర్లాతోపాటు, ప్రతిపక్ష ఇండియా ఫోరం అభ్యర్థిగా కె.సురేష్ మంగళవారం నామినేషన్ దాఖలు చేశారు. లోక్‌సభ స్పీకర్ పదవికి 50 ఏళ్ల తరువాత మళ్లీ ఎన్నిక జరగనుంది. ఇప్పటివరకు జరిగిన లోక్‌సభ స్పీకర్ పదవులన్నీ ఏకగ్రీవం అయ్యాయి.

స్పీకర్ ఎన్నికకు సహరించాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ప్రతిపక్ష ఇండియా ఫోరం నేతలను కోరారు. గత సాంప్రదాయాలకు అనుగుణంగా డిప్యూటీ స్పీకర్ పదవి ప్రతిపక్షాలకు ఇస్తే స్పీకర్ ఏకగ్రీవ ఎన్నికకు సహకరిస్తామని రాహుల్ గాంధీ తెలిపారు. అందుకు కేంద్రం సిద్ధపడలేదు. ఇండియా ఫోరం సభ్యులతో రాజ్‌నాథ్ సింగ్ జరిపిన చర్చల్లో ఏకాభిప్రాయం కుదరలేదు. దీంతో ప్రతిపక్ష ఇండియా ఫోరం కూడా స్పీకర్ పదవికి పోటీకి దిగింది. అయితే 2019-24 మధ్య లోక్‌సభలో డిప్యూటీ స్పీకర్ లేకుండానే మోడీ సర్కార్ లోక్‌సభను నిర్వహించింది.

స్వతంత్ర దేశంలో మూడో సారి

స్వతంత్ర భారతదేశంలో 1952లో తొలిసారి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. అప్పుడు లోక్‌సభ, రాజ్యసభ ఏర్పాటయ్యాయి. అదే ఏడాది తొలిసారి స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. అందులో శంకర్ శాంతారామ్ (55 ఓట్లు)పై మౌలంకర్ (394 ఓట్లు) విజయం సాధించారు. 1976లో జగన్నాథ్ రావుపై బలిరామ్ భగత్ 344 ఓట్లతో గెలుపొందారు. ఆ తరువాత ఎప్పుడూ లోక్‌సభ స్పీకర్ పదవి ఏకగ్రీవమే అయింది. మళ్లీ ఇప్పుడు స్పీకర్ పదవికి ఎన్నిక జరుగుతోంది. స్వాతంత్ర్యానికి పూర్వం 1925 ఆగస్టు 24న అప్పటి సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీకి ఎన్నికల నిర్వహించారు. తరువాత కాలంలో అదే పార్లమెంట్ మారింది. ఆ ఎన్నికల్లో టి.రంగాచారియార్ (56)పై స్వరాజ్య పార్టీ అభ్యర్థి విఠల్‌భాయ్ జె.పటేల్ (58) స్పీకర్‌గా కేవలం రెండు ఓట్ల తేడాతో గెలుపొందారు. 1925-46 మధ్య ఆరుసార్లు స్పీకర్ పదవికి ఎన్నికలు జరిగాయి. చివరిగా 1946లో స్పీకర్ పదవికి ఎన్నిక జరిగింది. అప్పుడు కాంగ్రెస్ నేత జివి మౌలాంకర్ ఎన్నికయ్యారు. ఆ తరువాత స్వాతంత్ర్యం రావడంతో తాత్కాలిక పార్లమెంట్‌కు కూడా ఆయన స్పీకర్‌గా కొనసాగారు.

ఇరు శిబిరాల బలాబలాలు


లోక్‌సభ స్పీకర్ ఎన్నిక జరుగుతున్న నేపథ్యంలో లోక్‌సభలోని అధికార, ప్రతిపక్షాల బలాబలాలపై చర్చ జరుగుతోంది. 543 మంది సభ్యుల్లో ప్రస్తుతం 542 మంది ఎంపిలు ఉన్నారు. రాహుల్ గాంధీ గెలుపొందిన రెండో స్థానం కేరళలోని వయనాడ్‌కు రాజీనామా చేశారు. దీంతో ఒక స్థానం ఖాళీగా ఉంది. 542 మంది ఎంపిల్లో ఎన్‌డిఎకి లోక్‌సభలో 293 మంది ఎంపిల బలం ఉండగా, ఇండియా బ్లాక్‌కు 233 మంది ఎంపిల బలం ఉంది. ఎన్‌డిఎలో బిజెపికి 240, టిడిపికి 16, జెడియుకి 12, శివసేన (షిండే)కి 7, ఎల్‌జెపికి 5, జెడిఎస్, జనసేన, ఆర్‌ఎల్‌డిలకు ఇద్దరు చొప్పున, ఎన్‌సిపి (అజిత్ పవర్), అప్నాదల్, ఎజిపి, ఎజెఎస్‌యు, హెచ్ఎఎం, ఎస్‌కెఎం, యుపిపిఎల్‌లకు ఒక్కొక్క ఎంపి ఉన్నారు. ఇండియా ఫోరంలో కాంగ్రెస్‌కి 98, ఎస్‌పికి 37, టిఎంసికి 29, డిఎంకెకి 22, శివసేన (ఠాక్రే)కి 9, ఎన్‌సిపి (శరద్‌పవర్)కి 8, సిపిఎంకి 4, ఆర్‌జెడికి 4, ఆప్‌కి 3, ఐయుఎంఎల్‌కి 3, జెఎంఎంకి 3, సిపిఐకి 2, సిపిఐ(ఎంఎల్)కి 2, నేషనల్ కాన్ఫరెన్స్‌కి 2, విసికెకి 2, ఆర్‌ఎస్‌పి, ఎండిఎంకె, కేరళ కాంగ్రెస్, ఆర్‌ఎల్‌పి, బిఎపిలకు ఒక్కొక్క సభ్యుడు ఉన్నారు. ఏ కూటమికి చెందని సభ్యులు 16 మంది ఉన్నారు. వారిలో మిగతా 9లో

మరిన్ని జగ్గయ్యపేటలు...?

- రాష్ట్రానికి పొంచి ఉన్న డయేరియా ముప్పు
- ఇంకొన్ని పట్టణాల్లోనూ ఆందోళనకర పరిస్థితులు
- వైసిపి హయాంలో ఆగిన ఎఐఐబి పనులు
- కేంద్రంపై ఒత్తిడి తెస్తేనే కొనసాగింపు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

రాష్ట్రానికి మరింతగా డయేరియా ముప్పు పొంచిఉందా? జగ్గయ్యపేట తరహాలో మరిన్ని పట్టణాల్లోనూ తాగునీరు విషతుల్యం కానుందా? ఈ ప్రశ్నలకు సమాధానం 'అవును' అనే! అధికారయంత్రాంగం చెబుతున్న మాటే ఇది! ఆసియాన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు (ఎఐఐబి) నిధులతో తాగునీటి సరఫరా కోసం జగ్గయ్యపేటలో చేపట్టిన ప్రాజెక్టు అర్ధంతరంగా ఆగిపోవడంతో నీరు కలుషితమయ్యే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగా మరో 49 పట్టణాల్లోనే ఇదే రకమైన పరిస్థితి ఉన్నట్లు సమాచారం. కేంద్ర ప్రభుత్వానికి ఇటీవల రాష్ట్ర అధికారులు రాసిన లేఖలో 'ప్రజల భద్రతకు ముప్పు' పొంచిఉందని పేర్కొన్నారు. 'ఆసియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బ్యాంకు (ఎఐఐబి) నిధులతో రాష్ట్రంలోని 50 మున్సిపాల్టీల్లో చేపట్టిన తాగునీటి ప్రాజెక్టు పనులు నిధులు కొరత కారణంగా అర్ధంతరంగా ఆగిపోయాయి. ప్రాజెక్టులో భాగంగా చేపట్టిన ఇన్‌టేక్ వెల్స్, ఎస్ఎస్ ట్యాంకులు,డబ్ల్యుటిపిలు, ఇఎల్ఎస్ఆర్‌లతో పాటు పైపులైన్ల పనులు వివిధ దశల్లో నిలిచిపోయాయి. ఈ పనులను ఇలా అసంపూర్తిగా వదలివేస్తే ప్రజా భద్రతకు ముప్పు ఏర్పడుతుంది. పనులను పూర్తి చేసేంతవరకు ఈ ప్రమాదం పొంచి ఉంటుంది.'అని అధికారులు కొన్నాళ్ల క్రితం కేంద్రప్రభుత్వానికి లేఖ రాశారు. పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకుని కేంద్ర ప్రభుత్వం, ఆర్థిక వ్యవహారాల శాఖ జోక్యం చేసుకుని ప్రాజెక్టును కొనసాగించేలా చూడాలని ఈ లేఖలో వారు కోరారు. అయితే, లేఖ రాసి ఊరుకుంటే చాలదని, ఆ మేరకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాల్సిఉందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.



b. So far, the value of work done for the project is Rs.597.77 Cr and all the components are at different stages of construction. At present, various components of the project such as intake wells, SS tanks, WTPs, ELSRs and laying of pipes, are at different stages of implementation. Leaving these works incomplete could *pose a threat to public safety* until the works are resumed, but the timeline for resumption remains uncertain in case the project is closed by June 2024 (Loan Closure Date).

కేంద్ర ప్రభుత్వానికి అధికారులు రాసిన లేఖలో ఒక భాగం



ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న అతిసార బాధితులు

ఏం జరిగింది..?

రాష్ట్రంలో 50 పట్టణ ప్రాంతాల్లో మంచినీటి పైపులైన్లు, ర్యాపిడ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్లు, సమ్మర్ స్టోరేజీ ట్యాంకులు వంటి పనులు చేపట్టడానికి 2018లో రాష్ట్ర ప్రభుత్వం ఎఐఐబిని రుణం కోరింది. దీనికోసం 2018లో ప్రతిపాదనలు సిద్ధం చేయగా, అదే ఏడాది డిసెంబర్లో అనుమతి వచ్చింది. దీనిలో ఎఐఐబి రూ.3480 కోట్లు ఇవ్వనుండగా రాష్ట్ర ప్రభుత్వం 30 శాతం వాటా రూ.1494 కోట్లు మొత్తం రూ.4982 కోట్లకు అనుమతి వచ్చింది. వీటికి స్థానిక సంస్థలు మెయింటినెన్స్ ఖర్చు కింద రూ.368 కోట్లతో మొత్తం ప్రాజెక్టు విలువ రూ.5350 కోట్లకు చేరింది. అనుమతి వచ్చిన వెంటనే అధికారులు పనులు మొదలుపెట్టారు. 2019లో జరిగిన ఎన్నికల్లో ప్రభుత్వం మారడంతో మారడం 25 శాతం కంటే ఎక్కువ పూర్తికాని పనులు నిలిపేయాలని ఆదేశాలు జారీ అయ్యాయి. దీంతో తాగునీటి సరఫరాకు ఉద్దేశించిన ఈ పనులు కూడా నిలిచిపోయాయి. చేపట్టిన పనులను ఎక్కడికక్కడ నిలిపేసి కాంట్రాక్టర్లు వెళ్లిపోయారు. వాటిల్లో కొన్ని పైపులైన్లు కనెక్షన్లు ఇచ్చారు. కొత్తపైపులు వేస్తున్నారనే పేరుతో పాతపైపులు తొలగించారు. పనులు ఆగిపోవడంతో ఎక్కడికక్కడ తాత్కాలిక కనెక్షన్లు ఇచ్చి అధికారులు చేతులు దులుపుకున్నారు. ఇటువంటి అన్ని ప్రాంతాల్లోనూ తాగునీరు కలుషితం కావడానికి అవకాశం ఉందని చెబుతున్నారు. ఉమ్మడి కృష్ణాజిల్లాలో జగ్గయ్యపేట, నందిగామ, తిరువూరు, పెడన, గుంటూరు జిల్లాల్లో గుంటూరు కార్పొరేషన్, తాడేపల్లి, వినుకొండ, మంగళగిరి, మాచర్లలో ఇలా చాలా పనులు మధ్యలో నిలిపేసినట్లు సమాచారం. రాష్ట్ర వ్యాప్తంగా అనేక మిగతా 5లో

సంక్షేమం, అభివృద్ధి పరుగులు

- హంద్రీనీవా కాలువకు కృష్ణా జలాలు అందిస్తాం
- పేదరికంలేని 'కుప్పం' నా లక్ష్యం : చంద్రబాబు




కుప్పం బహిరంగ సభలో మాట్లాడుతున్న చంద్రబాబు

ప్రజాశక్తి- తిరుపతి బ్యూరో

తమ ఐదేళ్ల పాలనలో సంక్షేమం, అభివృద్ధి సమానంగా పరుగులు తీస్తాయని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు హామీ ఇచ్చారు. 'ఈ రాష్ట్రంలో సంపద లేదు. ఎన్నికల హామీలు ఎలా నెరవేరుస్తారు? సంక్షేమాన్ని గాలికొదిలేస్తారు' అని కొంతమంది అపోహలు సృష్టిస్తున్నారని, ఆ మాటలను నమ్మొద్దని అన్నారు. కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతానని, పేదరికంలేని నియోజకవర్గంగా ప్రత్యేక ప్రణాళికతో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా గన్నవరం నుంచి ప్రత్యేక విమానంలో బెంగళూరుకు, అక్కడి నుంచి ప్రత్యేక హెలికాప్టర్‌లో కుప్పం పిఇఎస్ మెడికల్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చంద్రబాబు మంగళవారం చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ, కుప్పం ఇన్‌ఛార్జి కంచర్ల శ్రీకాంత్, చిత్తూరు జిల్లాలో గెలుపొందిన ఎమ్మెల్యేలు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడి నుంచి ముఖ్యమంత్రి నేరుగా శాంతిపురం మండలం జెల్లిగానిపల్లి, చిన్నారిదొడ్డి ప్రాంతాల్లో హంద్రీనీవా కాలువను పరిశీలించారు. పిఇఎస్ మెడికల్ కాలేజీ సమీపంలో తాను సొంతంగా నిర్మించుకుంటున్న ఇంటిని సందర్శించారు. అక్కడి నుంచి ఆర్ అండ్ బి అతిథి గృహంలో గంటసేపు విశ్రాంతి తీసుకున్నారు. అనంతరం బస్టాండ్ సమీపంలోని ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద జరిగిన బహిరంగ సభలో చంద్రబాబు మాట్లాడుతూ తనపై మోయలేని భారం ఉందని, అప్పులకుప్పగా రాష్ట్రాన్ని చేశారని అన్నారు. తాను, పవన్‌కల్యాణ్ కూర్చుని ఆర్థికం, పోలవరం, అమరావతిపై చర్చిస్తామని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో జరిగిన మద్యం మిగతా 2లో

ప్రతిపక్ష హోదా ఇవ్వండి

- స్పీకరుకు వైసిపి అధినేత జగన్‌మోహన్‌రెడ్డి లేఖ



ప్రజాశక్తి-అమరావతి బ్యూరో


రాష్ట్రంలో వైసిపికి ప్రతిపక్ష హోదా ఇవ్వాలని మాజీ ముఖ్యమంత్రి, ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం రాష్ట్ర శాసనసభ స్పీకరు చింతకాయల అయ్యన్నపాత్రుడుకు లేఖ రాశారు. ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం సందర్భంగా ముఖ్యమంత్రి తర్వాత ప్రతిపక్ష నేతతో ప్రమాణస్వీకారం చేయించడం సంప్రదాయమని, అయితే మంత్రుల తర్వాత సంప్రదాయానికి విరుద్ధంగా ప్రతిపక్ష నాయకుడితో ప్రమాణం చేయించడం సరైంది కాదని పేర్కొన్నారు. ఈ చర్య ప్రధాన ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపు ఇవ్వకూడదని ముందుగానే నిర్ణయించినట్టు వుందని విమర్శించారు. అలాగే విపక్షంలో ఎవరికి ఎక్కువ సీట్లు ఉంటే వారికే ప్రధాన ప్రతిపక్ష హోదా ఇవ్వాలని చట్టంలో ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బిజెపి ఎన్నికలకు ముందే కూటమి కట్టి పోటీ చేసినందున బిజెపి, జనసేన ప్రతిపక్షం కాదన్నారు. కూటమిపై తమ పార్టీ పోటీ చేసి 40 శాతం ఓట్లను పొంది 11 సీట్లను తెచ్చుకుందన్నారు. సభలో 10 శాతం సీట్లు వుంటేనే ప్రతిపక్ష హోదా ఇవ్వాలనే నిబంధన ఎక్కడా లేదన్నారు. గతంలో లోక్‌సభలో తెలుగు దేశం పార్టీకి 30 సీట్లు వస్తే ప్రతిపక్ష హోదా ఇచ్చారని గుర్తు చేశారు. 10 శాతం సీట్లతో సంబంధం లేకుండా తెలుగుదేశం ఎంపి పర్వతనేని ఉపేంద్రను ప్రతి పక్షనేతగా గుర్తించారని అన్నారు. అలాగే ఉమ్మడి రాష్ట్రంలో 1994 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు 294 అసెంబ్లీ సీట్లకు గానూ 26 స్థానాల్లో గెలుపొందినా పి జనార్ధన్‌రెడ్డికి ప్రతిపక్షనేతగా గుర్తింపునిచ్చారని అన్నారు. అలాగే 2015లో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో 70 సీట్లకు గానూ మూడు సీట్లలో గెలుపొందిన బిజెపికి ప్రతిపక్షస్థానాన్ని కల్పించారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ప్రజా సమస్యలను సభలో బలంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు తమ పార్టీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం ద్వారానే రాష్ట్రంలో చట్టబద్ధ భాగస్వామ్యం వస్తుందని తెలిపారు. ప్రజల తరపున అసెంబ్లీలో గొంతు విప్పడానికి తగిన సమయం లభించాలనే ఉద్దేశంతో ఈ లేఖ రాస్తున్నానని తెలిపారు. ఈ అంశాలను దృష్టిలో ఉంచుకుని లేఖను పరిశీలించాలని కోరుతున్నానని జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు.



వికీలీక్స్ అసాంజె ఎట్టకేలకు విడుదల

- స్వాగతించిన సిపిఎం

లండన్: దాదాపు దశాబ్దన్నర పాటు అమెరికా ప్రభుత్వం నుండి తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొన్న వికీలీక్స్ వ్యవస్థాపకుడు జులియన్ అసాంజె ఎట్టకేలకు స్వేచ్ఛావాయువులు పీల్చుకున్నారు. లండన్ శివార్లలోని బెల్మార్ష్ సూపర్ మాక్స్ జైలు నుండి సోమవారం సాయంత్రం 5 గంటలకు ఆయన విడుదలయ్యారు. అసాంజె విడుదలను సిపిఎం స్వాగతించింది. జాతీయ రక్షణకు సంబంధించిన రహస్యాలను సంపాదించి, బయటకు వెల్లడించడం నేరమేనని అసాంజె అంగీకరిస్తే ఈ కేసును మూసివేసేందుకు అమెరికా అంగీకరించింది. ఇప్పటికే అయిదేళ్లకు పైగా జైలులో ఉన్నందున ఇంకా అదనంగా శిక్ష విధించబోమని కూడా చెప్పింది. ఈ మేరకు డీల్ కుదరడంతో అసాంజె స్వేచ్ఛా ప్రపంచంలోకి అడుగుపెట్టారు. అసాంజె గత అయిదేళ్లుగా బెల్మార్ష్ జైలులో ఉంటూ అమెరికాకు తన మిగతా 9లో



స్పెక్ట్రం వేలం ప్రారంభం

- కనీస ధర రూ.96,000 కోట్లు

కాల్వల కింద చివరి ఎకరాకూ నీరిస్తాం

- వైసిపి హయాంలో ఇరిగేషన్‌పై నిర్లక్ష్యం : మంత్రి నిమ్మల

టెట్ ఫలితాల్లో 58.4 శాతం ఉత్తీర్ణత

- ఫలితాలు విడుదల చేసిన నారా లోకేష్

• లోపలి పేజీలో..•

గిరిజన ప్రాంతాల్లో డిపోల ద్వారా రేషన్

- మంత్రి గుమ్మడి సంధ్యారాణి

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

గిరిజన ప్రాంతాల్లో ఎండియు వాహనాల ద్వారా రేషన్‌ను ఇంటి వద్దే పంపిణీ చేసే విధానంతో గిరిజనులు అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తోందని రాష్ట్ర గిరిజన, స్త్రీ, శిశు సంక్షేమశాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో 962 రేషన్ డిపోలున్నాయని, ఆ డిపోల ద్వారా రేషన్ పంపిణీ చేసేందుకు అనుమతించే విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తామన్నారు. సచివాలయంలో గిరిజన సంక్షేమశాఖ అధికారులతో మంత్రి మంగళవారం సమీక్ష నిర్వహించారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 554 గిరిజన పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ఎఎన్ఎమ్‌ల సేవలను అందుబాటులోకి తీసుకురానున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రతినెలా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. గిరిజన పాఠశాలల్లో అనారోగ్యం, పోషకాహారలోపం సమస్యలు తలెత్తకుండా, విద్యార్థుల మరణాలు సంభవించకుండా పటిష్టమైన చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయుల కొరత లేకుండా ఉండేందుకు త్వరలో నిర్వహించనున్న మెగా డిఎస్‌సి ద్వారా 2,024 ఉపాధ్యాయులను గిరిజన పాఠశాలల్లో భర్తీ చేస్తామన్నారు. గిరిజన బాలికల పాఠశాలల్లో మహిళా ఉపాధ్యాయులను నియమిస్తామన్నారు. ఆయా పాఠశాలల్లో అటెండర్లను సైతం మహిళలనే నియమించనున్నట్లు మంత్రి తెలిపారు. విద్యాబోధన, ఆహారం తదితర అంశాలపై ఫిర్యాదు చేసేందుకు ప్రత్యేకంగా ఫిర్యాదు బాక్సులను ఏర్పాటు చేయడంతోపాటు ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, ఫిర్యాదులపై విచారణ అనంతరం చర్యలు తీసుకుంటామని అన్నారు. తల్లీబిడ్డ ఎక్స్‌ప్రెస్ సేవలను పునరుద్ధరిస్తామని, ప్రసవం అనంతరం తల్లీబిడ్డలను క్షేమంగా వారి ఇళ్లకు చేరుస్తామని అన్నారు. జిసిసి పరిధిలో 16 పెట్రోల్ బంకులు, 12 గ్యాస్ డిపోలు, 12 సూపర్ మార్కెట్లు ఉన్నాయన్నారు. అరకు కాఫీకి అంతర్జాతీయ గుర్తింపు ఉందని, దేశ, విదేశాల్లో అరకు కాఫీ విక్రయాలను విస్తరింపజేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తామన్నారు. వంద రోజుల్లో గంజాయి, డ్రగ్స్ నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఒడిశా నుంచి ఎటువంటి మాదక ద్రవ్యాలు రాష్ట్రంలోకి రాకుండా చెక్‌పోస్టుల్లో పటిష్టమైన తనిఖీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

అనంతపురం టవర్ క్లాక్ వద్ద మెడలో కూరగాయల హారాన్ని వేసుకుని నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు



ధరల నియంత్రణలో పాలకులు విఫలం

- కూరగాయల దండలతో 'అనంత'లో సిపిఎం నిరసన

ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకులు, కూరగాయ ధరలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ అనంతపురంలోని టవర్ క్లాక్ వద్ద సిపిఎం ఒకటో నగర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళనకు దిగారు. కూరగాయల హారాన్ని మెడలో వేసుకొని ర్యాలీ నిర్వహించి వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ పదేళ్లుగా కేంద్రంలో పరిపాలన సాగిస్తోన్న బిజెపి ప్రభుత్వం నిత్యావసరాలు, కూరగాయల ధరలను నియంత్రించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

-అనంతపురం కలెక్టరేట్

టెట్ ఫలితాల్లో 58.4 శాతం ఉత్తీర్ణత

- ఫలితాలు విడుదల చేసిన నారా లోకేష్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉపాధ్యాయ అర్హత పరీక్ష -2024 ఫలితాలను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మంగళవారం విడుదల చేశారు. ఫిబ్రవరిలో నిర్వహించిన టెట్ పరీక్షకు 2,67,789 మంది దరఖాస్తు చేసుకోగా, 2,35,907 మంది పరీక్షలకు హాజరయ్యారు. వీరిలో 1,37,904 మంది (58.4 శాతం) మంది ఉత్తీర్ణులయ్యారు. పరీక్షా ఫలితాలను పాఠశాల విద్య వెబ్‌సైట్ https//cse.ap.gov.in నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చని ప్రభుత్వం పేర్కొంది. ఇదే అంశంపై లోకేష్ ఎక్స్‌లో స్పందిస్తూ.. టెట్‌లో అర్హత సాధిస్తేనే డిఎస్‌సి రాసేందుకు అర్హులని, డిఎస్‌సిలో టెట్ మార్కులకు 20 శాతం వెయిటేజీ ఉండటంతో ఈ ఫలితాల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 2.35 లక్షల మంది నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు. టెట్‌లో అర్హత సాధించిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. టెట్‌లో క్వాలిఫై కాని అభ్యర్థులకు, కొత్తగా బిఇడి, డిఇడి పూర్తి చేసుకున్న వారికి కూడా అవకాశం కల్పిస్తూ త్వరలోనే టెట్ నిర్వహించబోతున్నామని, అనంతరమే మెగా డిఎస్‌సి ఉంటుందని లోకేష్ పేర్కొన్నారు.

ప్రజాశక్తిపై స్పందన ఫోన్ : 9490099006

ప్రజల పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. ప్రజాశక్తిలో మీకు నచ్చిన నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మరింత పదును పెట్టుకోవడానికి వీలవుతుంది.

94900 99006 ఫోన్ నెంబర్‌కు ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయింత్రం 6 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే..

స్పందన, ప్రజాశక్తి తెలుగు డైలీ, ప్రజాశక్తి భవనం-అమరరెడ్డి కాలనీ, అరవింద హైస్కూల్ దగ్గర, తాడేపల్లి, గుంటూరు జిల్లా - 522 501కు కానీ **editorprajasakthi@gmail.com**కు పంపవచ్చు.

నూతన పథకాల రూపకల్పనకు ప్రణాళికలు : అచ్చెన్నాయుడు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

నూతన పథకాల రూపకల్పనలో అధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశించారు. పథకాలను మరింత విస్తృత పరచాలని, బడుగు, బలహీన తరగతులకు మరింత లబ్ధి చేకూర్చాలని ఆయన సూచించారు. విజయవాడ పశు సంవర్థకశాఖ సంచాలకుల కార్యాలయంలో మంగళవారం సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా పశుసంవర్థకశాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎంఎం నాయక్ పథకాల వివరాలను పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమీక్షలో ఐఎఎస్ అధికారి బాబు ఎ, పశుసంవర్థకశాఖ అధికారులు పాల్గొన్నారు.

చిరుత పులి దాడిలో మహిళ మృతి

ప్రజాశక్తి - మహానంది (నంద్యాల)

చిరుతపులి దాడిలో మహిళ మృతి చెందిన సంఘటన నంద్యాల జిల్లాలో చోటు చేసుకుంది. స్థానికులు, మృతుని బంధువుల వివరాల మేరకు.. మహానంది మండలం పచ్చర్ల మాజీ ఉపసర్పంచ్ షేక్ మెహరూన్‌బీ(35) మంగళవారం ఉదయం నల్లమల అడవిలో కట్టెల కోసం వెళ్లారు. మెహరూన్‌బీ తిరిగి ఇంటికి రాకపోవడంతో ఆమె బంధువులు అడవిలో గాలించారు. చిరుతపులి దాడిచేసి చంపినట్లు గుర్తించారు. వెంటనే వారు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందజేశారు. చలమారేంజ్ ఆఫీసర్ ఈశ్వరయ్య, డిఆర్‌ఒ రాజు ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. గత నెలరోజులుగా చిరుతపులి దాడులు జరుగుతున్నాయని, అటవీ శాఖ అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.



ఉప్పుటేరులో మృత్యువాత పడి నీటిపై తేలిన చేపలు

ఉప్పుటేరులో పరిశ్రమల కలుషిత నీరు

- భారీగా చేపలు మృత్యువాత

ప్రజాశక్తి - పరవాడ (అనకాపల్లి)

అనకాపల్లి జిల్లా పరవాడ మండలం తిక్కవానిపాలెంలోని ఉప్పుటేరులో మంగళవారం భారీగా చేపలు మృత్యువాతపడ్డాయి. ఫార్మా కంపెనీల నుంచి విడుదలవుతున్న రసాయన వ్యర్థాల కారణంగా ఇవి మృతి చెందాయి. పరవాడ మండలంలోని ఫార్మా పరిశ్రమలు శుద్ధి చేయని రసాయన జలాలను నేరుగా ఉప్పుటేరులోకి విడిచిపెడుతుండటం వల్ల కొన్నేళ్లుగా మత్స్యసంపదకు తీవ్ర నష్టం చేకూరుతోంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, రెవెన్యూ, మత్స్యశాఖ, పోలీసు అధికారులు స్పందించి సదరు కంపెనీలపై చర్యలు తీసుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా చేపల మృతి ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఫార్మా పరిశ్రమలు నిబంధనలు ఉల్లంఘిస్తుండడంతో సమీప ప్రాంతాల్లోని జలాలు, సముద్రపు నీరు కలుషితమవుతున్నాయని, పర్యావరణం దెబ్బతింటోందని అన్నారు. ఇప్పటికే దీనిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌లో కేసు వేసినట్లు తెలిపారు.

నియంత్రణ మాటలు... నీటి మూటలు!

- జగ్గయ్యపేటలో పెరుగుతున్న అతిసార కేసులు

ప్రజాశక్తి- కృష్ణా ప్రతినిధి

అతిసార నియంత్రణకు ముందస్తు చర్యలు తీసుకుంటున్నామని అధికార యంత్రాంగం చెబుతున్న మాటలు ఆచరణలో నీటి మూటలుగా మారాయి. తొలుత ఎన్‌టిఆర్ జిల్లా కేంద్రం విజయవాడలో వ్యాధి ప్రబలిన తర్వాత కూడా సరైన చర్యలు చేపట్టకపోవడంతో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలోనూ అతిసార ప్రబలింది. అక్కడ మంగళవారం మరో 13 మంది అతిసార పీడితులు ఆస్పత్రిలో చేరడంతో బాధితుల సంఖ్య పెరిగింది. ఈ నెల 19వ తేదీ నుంచి ఇప్పటి వరకు జగ్గయ్యపేట పట్టణంలోని 16 వార్డుల్లో 39 మంది, ఇదే మండలంలోని తొమ్మిది గ్రామాల్లో 31 మంది, వత్సవాయి మండలంలోని తొమ్మిది గ్రామాల్లో 25 మంది అతిసార బారిన పడ్డారు. మొత్తం 95 మంది బాధితుల్లో 55 మంది ఆరోగ్యం మెరుగుపడి ఆస్పత్రుల నుండి డిశ్చార్జి అయ్యారు. వాంతులు, విరేచనాలతో ఐదుగురు మరణించారని మృతుల కుటుంబ సభ్యులు చెబుతుండగా, జగ్గయ్యపేట మండలం బోధవాడకు చెందిన గగులోతు జమ్మ (67) మాత్రమే అతిసారతో మరణించినట్లు వైద్యాధికారులు ధ్రువీకరిస్తున్నారు.

హడావుడిగా మంచినీటి ట్యాంకుల క్లీనింగ్, పైప్‌లైన్ల మరమ్మతులు

కలుషిత నీరు తాగడం, కలుషిత ఆహార పదార్థాలు తినడం వల్లే అతిసార ప్రబలినట్లు అధికారులు చెబుతున్నారు. జగ్గయ్యపేట పట్టణం, పరిసర ప్రాంతాల్లో ఏ కారణంతో వ్యాధి వ్యాప్తి చెందిందనే అంశంపై అధికారులు స్పష్టత ఇవ్వడం లేదు. వ్యాధి ప్రబలిన ప్రాంతాల్లో 25 మంచినీటి నమూనాలకు మైక్రో బయాలజీ పరీక్షలు నిర్వహించినట్లు, మరో 15 నమూనాలను ప్రివియంటివ్ ల్యాబ్ టెస్టు నిమిత్తం మెడికల్ కళాశాలకు పంపినట్లు ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు చెబుతున్నారు. తాము ప్రాథమికంగా నిర్వహించిన మైక్రో బయోలజీ టెస్టులో 25 నీటి నమూనాల్లో ఎటువంటి వ్యాధి కారకాలూ లేవని చెబుతున్నారు. అయితే, క్షేత్రస్థాయిలో పరిస్థితులు వేరుగా కనిపిస్తున్నాయి. వ్యాధి వ్యాప్తి చెందిన తర్వాత అధికార యంత్రాంగం హడావుడిగా చర్యలు చేపట్టింది. పట్టణంలోనే పైప్‌లైన్లకు 15 ప్రాంతాల్లో లీకులు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. 13 లీకులకు మరమ్మతులు నిర్వహించారు. మరో రెండు లీకులకు త్వరలో మరమ్మతులు చేస్తామంటున్నారు. జగ్గయ్యపేట మండలంలో 39, వత్సవాయిలో 55 ఓవర్ హెడ్, గ్రౌండ్ లెవెల్ వాటర్ సప్లయ్ కేంద్రాలు ఉన్నాయి. ఈ ట్యాంకులను పిరియాడికల్‌గా శుభ్రం చేయాలి. అతిసార ఘటన తర్వాత హడావుడిగా వీటిని శుభ్రపరిచారు. మున్సిపాల్టీ, పంచాయతీలకు సరఫరా చేసే పైప్‌లైన్ లీకులకు మరమ్మతులు చేశారు. పట్టణంలోనూ, గ్రామీణ ప్రాంతాల్లోనూ పైప్‌లైన్లు డ్రెయినేజీల పక్కనే ఉన్నాయి. లీకులకు సకాలంలో మరమ్మతులు చేయకపోవడంతో డ్రెయిన్లలోని నీరు పైప్‌లైన్ల ద్వారా ప్రవహించి వ్యాధి వ్యాప్తికి కారణమైందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఎన్ని గ్రామాల్లో ఎన్ని లీకేజీలను గుర్తించి మరమ్మతులు చేశారనే విషయాన్ని అధికారులు వెల్లడించడం లేదు. పంచాయతీల్లో సరఫరా చేసే తాగునీటిలో ఎటువంటి లోపమూ లేదని చెబుతూనే జగ్గయ్యపేట మండలం బోధవాడలో కుళాయి నీటిని పూర్తిగా నిలిపివేశారు. ఈ గ్రామంతోపాటు జగ్గయ్యపేట, వత్సవాయి మండలాల్లోని మరో 13 గ్రామాలకు క్లోరినైజేషన్ చేసిన నీటిని ట్యాంకర్ల ద్వారా సరఫరా చేస్తున్నారు.



ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్న అతిసార బాధితులు

ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం

డయేరియా నియంత్రణకు చర్యలు తీసుకున్నాం. వ్యాధి వ్యాప్తికి కారణాలపై ఆశ, ఎఎన్‌ఎంలతో ఇంటింటికీ సర్వే నిర్వహిస్తున్నాం. వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని, పరిశుభ్రమైన వేడి ఆహారాన్ని తీసుకోవాలి.

-సుహాసిని, డిఎంఅండ్‌హెచ్‌ఒ, ఎన్‌టిఆర్ జిల్లా

సజ్జల, ఆయన అనుచరులపై సిఐడికి ఫిర్యాదు

- రూ.550 కోట్ల నుంచి రూ.800 కోట్ల వరకు మైనింగ్ దోపిడీ : బద్రీనాథ్

ప్రజాశక్తి - నెల్లూరు

నెల్లూరు జిల్లా సైదాపురం మండలం జోగుపల్లి గ్రామం పరిసర ప్రాంతాల్లో వైసిపి నాయకులు అదూరు శ్రీచరణ్, కృష్ణయ్యను అడ్డుపెట్టుకుని గత ప్రభుత్వ ముఖ్య సలహాదారు సజ్జల రామకృష్ణా రెడ్డి కనుసన్నల్లో బిరదవోలు శ్రీకాంత్ రెడ్డి, డిఆర్ ఉత్తమ్ హోటల్ యజమాని కొడవలూరు ధనుంజయ్ రెడ్డి, సజ్జల భార్గవ్, మాజీ మంత్రి కారుమూరు నాగేశ్వరరావు అల్లుడు సందీప్‌లు అక్రమంగా మైనింగ్ దోచేశారని నెల్లూరు సిఐడి డిఎస్‌పికి ఆ ప్రాంత మైన్స్ యజమాని ఆదూరి బద్రీనాథ్ మంగళవారం ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి అనుమతి పొందిన ఎనిమిది మైనింగ్ క్వారీలను తన నుంచి బలవంతంగా లాక్కున్నారని తెలిపారు. ఇందులో లక్ష నుంచి లక్షా యాభైవేల టన్నుల వరకు మైకా క్వార్ట్జ్‌ను దోచేశారని ఆరోపించారు. సుమారుగా రూ.550 కోట్ల నుంచి రూ.800 కోట్ల వరకు దోపిడీకి పాల్పడ్డారని వివరించారు. అక్రమ మైనింగ్‌కి పాల్పడిన బిరదవోలు శ్రీకాంత్‌రెడ్డి దేశం వదలి విదేశాలకు వెళ్లిపోయే ప్రమాదం ఉందని, ప్రభుత్వం స్పందించి ఆయన పాస్‌పోర్టును తక్షణమే రద్దు చేయాలని బద్రీనాథ్ కోరారు. బిరదవోలు శ్రీకాంత్‌తో పాటు కొడవలూరు దనుంజయరెడ్డి, సజ్జల రామకృష్ణారెడ్డి తనయుడు సజ్జల భార్గవ్, సందీప్‌లపై ప్రభుత్వం విచారణ చేపట్టి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హయగ్రీవ భూముల వ్యవహారంలో.. మాజీ ఎంపి ఎంవివిపై కేసు

ప్రజాశక్తి - ఆరిలోవ (విశాఖపట్నం)

హయగ్రీవ భూముల వ్యవహారంలో విశాఖ మాజీ ఎంపి ఎంవివి.సత్యనారాయణ, ఆయన అనుచరుడు, ఆడిటర్ గన్నమనేని వెంకటేశ్వరరావు (జివి), పార్టనర్ గద్దె బ్రహ్మాజీలపై ఆరిలోవ పోలీసులు ఈ నెల 22న కేసు నమోదు చేశారు. ఆ విషయం మంగళవారం వెలుగులోకి వచ్చింది. హయగ్రీవ ఫార్మ్స్ అండ్ డెవలపర్స్ భాగస్వామ్య సంస్థ యజమాని చిలుకూరి జగదీశ్వరుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం ప్రకారం.. విశాఖ జిల్లా ఎండాడ గ్రామంలోని సర్వే నెంబరు 92/3లో 12.51 ఎకరాల కొండ పోరంబోకు స్థలాన్ని 2008లో హయగ్రీవ సంస్థకు ప్రభుత్వం కేటాయించింది. పది శాతం భూమిలో అనాథాశ్రమం, వృద్ధాశ్రమం ఏర్పాటు చేసి, 90 శాతం భూమిలో వయో వృద్ధులకు గృహ నిర్మాణాలు చేసి విక్రయించే నిబంధనలతో అప్పట్లో భూ కేటాయింపు జరిగింది. సకాలంలో ఆ ప్రాజెక్టును పూర్తి చేయడంలో హయగ్రీవ సంస్థ విఫలం కావడంతో రెవెన్యూ అధికారులు సంబంధిత స్థలాన్ని వెనక్కి తీసుకున్నారు. దీనిపై హయగ్రీవ సంస్థ కోర్టులో సవాలు చేసింది. మూడేళ్లలో ప్రభుత్వం కేటాయించిన ప్రతిపాదిత ప్రాజెక్టును పూర్తి చేయాలని కోర్టు తీర్పు ఇచ్చింది. నిర్ణీత సమయంలో ప్రాజెక్టు పూర్తి చేయకుండా పనులను విస్మరించి 26 మంది ప్రయివేటు వ్యక్తులకు 32 వేల గజాల స్థలాన్ని రిజిస్ట్రేషన్ చేసిన విషయం ఆ తరువాత వెలుగులోకి వచ్చింది. దీంతో స్థల కేటాయింపు నిబంధనలకు విరుద్ధంగా జరిగిందంటూ రిజిస్ట్రేషన్ శాఖ ఆ రిజిస్ట్రేషన్లను రద్దు చేసింది. అదే సమయంలో గత విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున హయగ్రీవకు కేటాయించిన భూమిని వెనక్కి తీసుకోవాలని 2022లో ప్రభుత్వానికి లేఖ కూడా రాశారు. ఈ క్రమంలో మాజీ ఎంపి ఎంవివి.సత్యనారాయణ, గన్నమనేని వెంకటేశ్వరరావు, బ్రహ్మాజీలు హయగ్రీవ సంస్థ యజమానులైన చిరుకూరి జగదీశ్వరుడు, భాగస్వామి అయిన రాధారాణిలతో భవన నిర్మాణ ఒప్పందం చేసుకుందామని ఒత్తిడి తెచ్చారు. అప్పట్లో రాజకీయ పలుకుబడితో భయపెట్టి బలవంతంగా ఖాళీ చేయించి తెల్లకాగితాలు, నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి వాటిపై సంతకాలు తీసుకొని మోసం చేశారని ఈ నెల 22న ఆరిలోవ పోలీసులకు సంస్థ యజమాని చిలుకూరి జగదీశ్వరుడు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తులో ఉంది.

ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపజేద్దాం

- సభ నియమావళిపై అవగాహన పెంచుకోవాలి
- డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

శాసనసభలో ప్రజల ఆకాంక్షలను ప్రతిఫలింపజేద్దామని, సభ నియమావళిపై అవగాహన పెంచుకోవాలని, సభా సంప్రదాయాలను గౌరవించాలని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ అన్నారు. జనసేన పార్టీ శాసనసభ్యులకు మంగళవారం విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో శాసనసభా వ్యవహారాలు, నియమావళి, సంప్రదాయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. సభలో హుందాగా ఉండాలని, మన నడవడిక, చర్చించే విధానం ప్రజల మన్ననలు పొందేలా ఉండాలని సూచించారు. ఇప్పటి నుంచి 100 రోజులు పాలనాపరమైన విషయాలపై అవగాహన, అధ్యయనంపై దృష్టి పెట్టాలని ఎమ్మెల్యేలకు సూచించారు. ప్రభుత్వ శాఖలు, పాలనాపరమైన విధి విధానాలు, నిబంధనలు, పథకాలు, వాటి అమలు తీరు, సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు చేరుతున్నాయా లేదా వంటి విషయాలపై అధ్యయనం చేయాలన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల మాఫియా, బ్లేడ్ బ్యాచ్ ముఠాల నుంచి యువతను కాపాడుకోవడం సమాజానికి ఎంతో అవసరమని పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండాలన్నారు. నియోజకవర్గాల్లో జనవాణి చేపట్టాలని, జనసేన నుంచి గెలిచిన ఎంపిలు, ఎమ్మెల్యేలకు అభినందన కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించామన్నారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో పనిచేసిన జనసైనికులు, వీర మహిళలను, సభలు, కార్యక్రమాల్లో వాలంటీర్లుగా పనిచేసిన వారిని గుర్తించి వారి కోసం ప్రత్యేకంగా కృతజ్ఞత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు.



పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. బడ్జెట్ సమావేశాలు త్వరలో మొదలుకాబోతున్నాయన్నారు. నూతనంగా ఎన్నికైన సభ్యులు ఈ సమావేశాల ద్వారా ఎన్నో విషయాలు తెలుసుకోగలుగుతారన్నారు. సభలో లేవనెత్తే అంశాలు, చర్చల్లో పాల్గొనేందుకు తగిన అధ్యయనం చేయాలన్నారు. నియోజకవర్గ అంశాలతోపాటు వాటిని రాష్ట్ర స్థాయి కోణంలోనూ సభలో చర్చించడం కూడా ముఖ్యమన్నారు.

కలిసి పని చేద్దాం : పవన్‌కల్యాణ్

పంచాయతీరాజ్ వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చేందుకు, గత ప్రభుత్వ హయాంలో గాడి తప్పిన వ్యవస్థలను గాడిలో పెట్టేందుకు అందరమూ కలిసి పనిచేద్దామని డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ అన్నారు. విజయవాడలోని ఆయన క్యాంపు కార్యాలయంలో మంగళవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ ఉద్యోగ సంఘాల నాయకులు, ఉద్యోగులు కలిశారు. ఈ సందర్భంగా పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. ఉద్యోగులను కుటుంబ సభ్యులుగా పరిగణిస్తానన్నారు. సమస్యలను చెప్పడమే కాకుండా వాటికి ఆమోదయోగ్యమైన పరిష్కార మార్గం చెప్పాలని ఉద్యోగ సంఘ నేతలను కోరారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘాల నుంచి పలు వినతులు అందాయి. వీరితోపాటు ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు నేతృత్వంలోని ప్రతినిధుల బృందం కూడా పలు డిమాండ్లను పరిష్కరించాలంటూ వినతిపత్రం అందజేసింది.

పవన్‌కల్యాణ్‌ను కలిసిన క్రికెటర్ హనుమ విహారి

డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్‌ను క్యాంపు కార్యాలయంలో క్రికెటర్ హనుమ విహారి మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా కెరీర్, ఇటీవల ఎదుర్కొన్న సవాళ్ల గురించి చర్చించారు.

దేవాలయ భూముల కౌలు వేలంలో వివక్ష

ప్రజాశక్తి - రుద్రవరం

నంద్యాల జిల్లా రుద్రవరం మండలం పేరూరు గ్రామ దేవాలయ భూముల కౌలు వేలం పాటలో దళితులు పాల్గొనరాదని పెత్తందారులు (టిడిపికి చెందిన వారు) అడ్డుకున్నారు. దీంతో ఇరువురి మధ్య మాటామాటా పెరిగి ఘర్షణకు దారి తీసింది.పోలీసుల రంగప్రవేశంలో సమస్య సద్దుమణిగింది. వేలంపాటను వాయిదా వేశారు.

దళితుల కథనం ప్రకారం... గ్రామంలోని రామాలయం, శివాలయం, ఆంజనేయస్వామి దేవాలయాలకు చెందిన 70 ఎకరాలకు మంగళవారం కౌలు వేలం పాట వేయాలని నిర్ణయించారు. అన్యమతస్తులు వేలం పాటలో పాల్గొనరాదని ఇఒకు పెత్తందారులు ఫిర్యాదు చేశారు. వేలం పాట కరపత్రంలో కూడా ఇదే అంశం ఉందని చెప్పారు. దళితులు వేలం పాటలో పాల్గొనాలంటే తాము చెప్పినట్లుగా నడుచుకోవాలని హెచ్చరించారు. తమను వేలం పాటల్లో పాల్గొనరాదని చెప్పడానికి మీరెవ్వరిని దళితులు ప్రశ్నించారు. గత 30 సంవత్సరాల నుంచి ఎన్నడూ లేని విధంగా ఈ సారి ఆధిపత్యం కోసం తమపై అన్యమతస్తులని తప్పుడు ప్రచారం చేసి వేలం పాటలో పాల్గొనకుండా చేస్తున్నారని అన్నారు. ఇఒ నరసయ్య మాట్లాడుతూ.. అన్యమత కులస్తులు అనే అంశం దేవదాయ శాఖ 2015లో జిఒ జారీ చేసిందని, కరపత్రంలో ఉన్న మాట వాస్తవమేనని అన్నారు. దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలియజేసి వారి ఆదేశాల మేరకు మరుసటి ఏడాది వేలం పాటలు నిర్వహిస్తామని చెప్పారు. వేలంపాటను ఇఒ కొనసాగించగా పెత్తందారులు అడ్డుకున్నారు. దళితులు పాల్గొనవద్దని పెత్తందారులు పట్టుబట్టారు. దీంతో ఘర్షణకు దారితీసింది. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇరు గ్రూపుల వారిని చెదరగొట్టారు. వేలంపాటలను వాయిదా వేశామని, ఎప్పుడు నిర్వహించేది త్వరలో తెలియజేస్తామని ఇఒ తెలిపారు. గ్రామంలో ఎలాంటి సంఘటనలూ చోటు చేసుకోకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

జగన్‌పై వ్యక్తిత్వ హననం తగదు : పేర్ని నాని

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

వైసిపి అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై టిడిపి వ్యక్తిత్వ హననం చేయడం తగదని మాజీ మంత్రి పేర్ని నాని విమర్శించారు. టిడిపికి చిత్తశుద్ధి వుంటే..భద్రత వ్యవహారాలపై, కార్యాలయాల నిర్మాణాలపై చర్చకు రావాలన్నారు. తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రిగా వున్నపుడు భద్రత కోసం 196 మంది పోలీసులు వుంటే, 986 మంది అని దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు.

అలాగే భద్రతపై సమీక్ష నిర్వహించకుండానే జగన్ ఇంటి ముందున్న రోడ్డుపై ట్రాఫిక్ నియంత్రణ ఎత్తివేయడం తగదన్నారు. చంద్రబాబు సిఎంగా వున్నపుడు ఆయన, ఆయన తనయుడు లోకేష్‌కు భారీ భద్రత ఏర్పాటు చేసుకోలేదా? అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వమిచ్చిన జిఒ 340 ఆధారంగానే వైసిపి కార్యాలయాలకు స్థలాలను కేటాయించారని, అది తప్పు ఎలా అవుతుందని నాని ప్రశ్నించారు.

ఐక్య పోరాటాలతో ఉక్కును రక్షించుకుంటాం

ప్రజాశక్తి - ఉక్కునగరం (విశాఖపట్నం)



ఐక్య పోరాటాలతో వైజాగ్ స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకుంటామని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఛైర్మన్ డి ఆదినారాయణ అన్నారు. స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కూర్మన్నపాలెం కూడలిలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు మంగళవారానికి 1230వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షల్లో స్టీల్ సిఒసిసిపి విభాగానికి చెందిన ఉద్యోగులు కూర్చున్నారు. వారినుద్దేశించి ఆయన మాట్లాడుతూ ఇటీవల పెదగంట్యాడలో జరిగిన సమావేశంలో విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రయివేటీకరణ జరగకుండా చూసే బాధ్యత తనదని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు చెప్పడం అభినందనీయమన్నారు. కేంద్ర ప్రభుత్వంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకొచ్చి స్టీల్‌ప్లాంట్‌ను ప్రభుత్వ రంగంలోనే కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్రంపై ఉక్కు పరిరక్షణ విషయంలో పోరాడితే కార్మికుల మద్దతు ఉంటుందని తెలిపారు.

ఆరు నెలల్లో స్వర్ణకార కార్పొరేషన్ : లోకేష్


ప్రజాశక్తి - మంగళగిరి (గుంటూరు జిల్లా)

ఆరు నెలల్లో స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్మికులను, స్వర్ణకారులను ఆదుకుంటామని మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారు. గుంటూరు జిల్లా ఉండవల్లిలోని లోకేష్ నివాసంలో మంగళవారం జరిగిన ప్రజా దర్బార్లో ఆయనను మంగళగిరికి చెందిన లక్ష్మీ నరసింహా గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ ప్రతినిధులు కలిశారు. తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటుకు సంబంధించిన విధివిధానాలు ఏ విధంగా ఉండాలి, స్వర్ణకారులు ఎదుర్కొంటున్న సమస్యలపై అధ్యయనం చేసి వివరాలు సమర్పించాలని సొసైటీ ప్రతినిధులకు సూచించారు. స్థానికంగా స్వర్ణకార వృత్తిపై ఆధారపడి అనేక మంది జీవనం సాగిస్తున్నారని, మంగళగిరిని గోల్డ్ హబ్‌గా రూపొందిస్తామనే హామీకి కట్టుబడి ఉన్నామని తెలి పారు. కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆధునిక సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.



లోకేష్‌కు జ్ఞాపికను అందిస్తున్న స్వర్ణకార సంఘం ప్రతినిధులు




PALNADU URBAN DEVELOPMENT AUTHORITY
PROVISIONAL ORDER

నిర్మాణం పూర్తయిన వైసిపి జిల్లా కార్యాలయం, పుడా కార్యాలయం ఇచ్చిన నోటీసు

వైసిపి జిల్లా కార్యాలయాలకు నోటీసులు

- జారీ చేసిన మున్సిపల్ అధికారులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా, పల్నాడు జిల్లా

బాపట్ల, పల్నాడు జిల్లాల్లో ఎలాంటి అనుమతులూ లేకుండా నిర్మించిన వైసిపి జిల్లా కార్యాలయాలకు మంగళవారం మున్సిపల్ అధికారులు నోటీసులు ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా వైసిపి కార్యాలయ భవనాల విషయంపై చర్చ జరుగుతున్న నేపథ్యంలో మున్సిపల్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక అధికారులు నోటీసులు అందజేశారు. బాపట్లలోని వైసిపి జిల్లా కార్యాలయానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు మోపిదేవి వెంకటరమణ పేరుతో నోటీసులు జారీ చేశారు. ఆయన అందుబాటులో లేకపోవడంతో నోటీసును వైసిపి భవన గేట్ గోడకు మున్సిపల్ సిబ్బంది అంటించారు. మోపిదేవికి రిజిస్టర్ పోస్టులో నోటీసులు పంపినట్లు తెలిపారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణ సమీపంలో లింగంగుంట్ల గ్రామ పంచాయతీ పరిధిలో నిర్మించిన వైసిపి జిల్లా కార్యాలయానికి పుడా (పల్నాడు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ) అధికారులు మంగళవారం నోటీసులు జారీ చేసింది.

వైసిపి కార్యాలయాల జోలికొస్తే శాంతి భద్రతలు అదుపు తప్పుతాయి : మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి

వైసిపి జిల్లా కార్యాలయాల జోలికొస్తే రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పుతాయని, దీనికి రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులే బాధ్యత వహించాల్సి వస్తుందని పల్నాడు జిల్లా నరసరావుపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ మేరకు జిల్లా కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రెవెన్యూ స్థలంలో ప్రైవేటు నిధులతో నిర్మించిన వైసిపి జిల్లా కార్యాలయానికి లింగంగుంట్ల గ్రామ పంచాయతీకి సంబంధించి అనుమతులన్నీ ఉన్నాయని, జిఒ 364 ప్రకారం నిబంధనలూ పాటించామని చెప్పారు.

ఆళ్లగడ్డలో ఎమ్మెల్యే అఖిలప్రియ అనుచరురాలు దారుణ హత్య

ప్రజాశక్తి- ఆళ్లగడ్డ (నంద్యాల జిల్లా)

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ అనుచరురాలు దారుణహత్యకు గురయ్యారు. అనుచరురాలి భర్త తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో ఆళ్లగడ్డలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఇందుకు సంబంధించి పోలీసుల కథనం ప్రకారం... నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణంలోని పాతూరు వీధికి చెందిన అట్లా శ్రీదేవి, అట్లా భాస్కర్‌రెడ్డిలపై మంగళవారం రాత్రి కొందరు గుర్తు తెలియని దుండగులు దాడి చేశారు. భార్యాభర్తలు ఇంట్లో ఉండగా దుండగులు ఇంట్లోకి చొరబడి కళ్లలో కారంచల్లి కత్తులతో నరికారు. ఈ ఘటనలో శ్రీదేవి (55) మతి చెందారు. భాస్కర్‌రెడ్డి తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. అట్లా కుటుంబీల మధ్య కొద్దికాలంగా ఆస్తులకు సంబంధించిన వివాదం ఉంది. ఈ నేపథ్యంలో భాస్కర్‌రెడ్డి దాయాదులే ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటారని పోలీసులు ప్రాథమికంగా నిర్ధారణకు వచ్చారు. శ్రీదేవి ఇటీవల ఎన్నికల్లో టిడిపి తరపున భూమా అఖిలప్రియకు మద్దతుగా చురుకుగా ప్రచారం చేశారు. ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ, ఆమె భర్త భార్గవరామ్, తాలుకా టిడిపి యువ నాయకులు భూమా జగత్ విఖ్యాత్ రెడ్డిలు ప్రభుత్వాస్పత్రికి వచ్చి శ్రీదేవి మృతదేహాన్ని పరిశీలించారు. ఈ ఘటనకు కారకులు ఎంతటి వారినైనా ఉపేక్షించవద్దని, వెంటనే చర్యలు తీసుకోవాలని డిఎస్‌పి షర్ఫుద్దీన్‌ను అఖిలప్రియ కోరారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని, తాను ఇప్పుడే ఏమీ మాట్లాడేది లేదని చెప్పారు.



అట్లా శ్రీదేవి (ఫైల్)

సంక్షేమం, అభివృద్ధి పరుగులు

(మొదటి పేజీ తరువాయి)

అమ్మకాలు, ఖనిజ సంపద విచ్చలవిడి దోపిడీపై కూడా చర్చించి తగు చర్యలు తీసుకుంటామన్నారు. హంద్రీనీవా కాలువ పనులను త్వరగా పూర్తి చేసి కుప్పం నియోజకవర్గ ప్రజలకు ఏడాదిలోగా కృష్ణా జలాలను అందించి సాగు, తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను రద్దు చేశామన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి ఫొటో తీసేసి రాజముద్రతో ఉన్న పట్టాదారు పాస్‌పుస్తకాలు ఇస్తామని తెలిపారు. 183 అన్న క్యాంటీన్లను ఒకేసారి ప్రారంభించేలా సన్నాహాలు చేస్తున్నామన్నారు. అవసరమైతే వీటి సంఖ్య పెంచుతామని తెలిపారు. జన్మదినం జరుపుకునేవారు ఎవరైనా పది మంది నుంచి వెయ్యి మంది వరకూ అన్నం పెట్టాలనుకుంటే ముందుగా తెలియజేస్తే వారి ఫొటోలను అన్న క్యాంటీన్ల ముందు ఉంచి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసేలా ప్రోత్సహిస్తామన్నారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి ఏప్రిల్ బకాయిలతో కలిపి రాష్ట్రంలో 65.30 లక్షల మందికి సచివాలయ సిబ్బంది తలుపు ద్వారా ఇంటింటికీ పింఛన్లు అందజేస్తామని పునరుద్ఘాటించారు. తాను తొమ్మిదిసార్లు ఎమ్మెల్యేగా పోటీ చేశానని, 1989 నుంచి ఎనిమిదిసార్లు కుప్పం ప్రజలు తనను ఆదరించారని గుర్తు చేసుకున్నారు. కుప్పంలో పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పెట్టుకుని 'జీరో' పేదరికంతో అభివృద్ధి చేస్తానన్నారు.

అమరావతి నిర్మాణానికి డ్వాక్రా మహిళలు రూ.4.50 కోట్ల విరాళం

చిత్తూరు జిల్లా డ్వాక్రా సంఘాల సభ్యులు 4.50 లక్షల మంది డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్ తులసి, డ్వాక్రా అధికారి అనురాధ ఆధ్వర్యంలో అమరావతి నిర్మాణానికి వంద రూపాయల చొప్పున రూ.4.50 కోట్లు విరాళంగా అందజేశారు. రామకుప్పం మండలం టిడిపి కార్యకర్తలు అమరావతి నిర్మాణానికి రూ.4 లక్షలు విరాళంగా ఇచ్చారు.

దాడికి కారకులను శిక్షించండి

- జిల్లా ఎస్‌పికి వెంప బాధితుల వినతి



అంబేద్కర్ విగ్రహం వద్ద కెవిపిఎస్, జై భీమ్ నిరసన

ప్రజాశక్తి - భీమవరం టౌన్

ఆదివారం అర్ధరాత్రి పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం వెంప గ్రామం దళితపేటలో కత్తులు, కర్రలతో సామూహిక దాడి చేసి, దళిత యువతిపై అత్యాచార యత్నానికి పాల్పడిన వారిని తక్షణం అరెస్టు చేసి, రక్షణ కల్పించాలని కెవిపిఎస్ పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు, బాధితులు కోరారు. మంగళవారం పశ్చిమగోదావరి జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్లకు బాధితులు కెవిపిఎస్ ఆధ్వర్యాన వినతి పత్రం అందజేశారు. బాధితులు మాట్లాడుతూ.. ఆదివారం అర్ధరాత్రి సుమారు 70 మందికి పైగా ఆధిపత్య కులాలవారు తమపై దాడి చేశారని, మహిళలు అని కూడా చూడకుండా బట్టలు చింపేశారని వాపోయారు.

కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కె.క్రాంతిబాబు, జైభీమ్ సైనిక దళ్ అధ్యక్షులు మీసాల జయరాజు మాట్లాడుతూ.. ఈ నెల 23న కొందరు బిసి యువకులు ఉద్దేశపూర్వకంగా దళిత యువకులతో వాగ్వివాదానికి దిగి దాడి చేశారని తెలిపారు. అదే రోజు అర్ధరాత్రి సుమారు 70 మంది దళితవాడైన పెదపేటలో కర్రలు, కత్తులతో వీధుల్లో తిరుగుతూ బీభత్సం సృష్టించారన్నారు. రహదారిపై నిలిపిన వాహనాలను ధ్వంసం చేశారని తెలిపారు. పరుష పదజాలంతో దూషిస్తూ ఓ ఇంట్లోకి చొరబడి ఆమెపై అత్యాచారయత్నానికి పాల్పడ్డారని, ఆ సమయంలో పోలీసులు రావడంతో వారు అక్కడి నుంచి పారిపోయారన్నారు. పోలీసులు రాకపోయింటే మరో కారంచేడు, చుండూరు ఘటనల సరసన వెంప ఘటన చేరేదని ఆందోళన వ్యక్తం చేశారు. దళితులపై దాడి చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ కేసు నమోదు చేసి, వెంటనే అరెస్టు చేయాలని, అత్యాచార యత్నం చేసిన వారిపై నిర్భయ, దిశ చట్టం ప్రకారం బాధిత మహిళకు న్యాయం చేయాలని కోరారు. నరసాపురం డిఎస్‌పిని కలిసేందుకు వెళ్లిన బాధితులతో కనీసం ఆయన మాట్లాడకపోవడం దారుణమన్నారు. ఈ కేసును ఎస్‌పినే నేరుగా పర్యవేక్షించాలని కోరారు.

కమిటీ వేసి దర్యాప్తు : ఎస్‌పి అజిత వేజేండ్ల


జిల్లా అడిషనల్ ఎస్‌పి ఆధ్వర్యంలో నరసాపురం, భీమవరం డిఎస్‌పిలతో తక్షణం ఒక కమిటీ వేస్తామని, దోషులందరిపై చర్యలు తీసుకుంటామని ఎస్‌పి అజిత వేజేండ్ల హామీ ఇచ్చారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బాధితులకు అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. అనంతరం బాధితులు పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌కు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు బత్తుల విజయ్‌కుమార్, సిఐటియు నేతలు పెద్దపాటి శ్యామల, ఇంజేటి శ్రీనివాస్, బాధిత గ్రామస్తులు ఇంజేటి శ్రీమూర్తులు, బండి రాజు, ప్రభాకరరావు, చిరంజీవి, జి.అశోక్, పండు, ఎం.మార్తమ్మ, ఐ.మరియమ్మ, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

స్వతంత్ర శక్తిగా బలపడేందుకు సిపిఎం కృషి

- బిజెపి నుంచి రాష్ట్రాన్ని కాపాడేందుకు ప్రజా ఉద్యమాలు : వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

స్వతంత్ర బలం పెంచుకొని సిపిఎం అభివృద్ధి చెందాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం ఒంగోలులోని సుందరయ్య భవన్‌లో జరిగిన సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం ద్వారానే తమను తిరిగి అధికారంలోకి తెస్తారని వైసిపి ఆశించిందని, ఆ పథకాల కంటే ప్రజల మీద వేసిన భారాలు, కేంద్ర ప్రభుత్వం వేసిన భారాలు, నిరంకుశ పాలన కలిసి వైసిపి పరాజయానికి దారితీశాయని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను విస్మరించి అడ్డగోలుగా కేంద్రానికి అండగా నిలబడటం, ప్రజా వ్యతిరేక చట్టాలకు ఆమోదం తెలపడం కూడా వైసిపి ప్రభుత్వాన్ని ప్రజలు వ్యతిరేకించారని వివరించారు.


జిల్లా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరావు

ఉద్యోగ వర్గాలను, నిరుద్యోగులను గత ప్రభుత్వం విస్మరించిందని, అమరావతిలో రాజధాని కాదని, మూడు రాజధానులంటూ ఊదరగొట్టిన వైసిపి ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రజలు తిరస్కరించారన్నారు. గత ప్రభుత్వం పరిశ్రమలు, ప్రాజెక్టుల నిర్మాణాన్ని గాలికి వదిలేసిందని.. వైసిపిని ఓడించాలనే ప్రజా వ్యతిరేకత టిడిపికి దోహదపడిందని పేర్కొన్నారు. టిడిపి, జనసేన, బిజెపి కలిసి కూటమిగా ఏర్పడడం, వైసిపి కంటే మెరుగైన సంక్షేమ పథకాలు అమలు చేస్తామని, సూపర్ సిక్స్ లాంటి పథకాలు ప్రకటించడంతో అత్యధిక సీట్లు, అత్యధిక ఓట్లు రావడానికి దారితీశాయని పేర్కొన్నారు. దేశమంతా బిజెపిని ఓడిస్తే రాష్ట్రంలో మతోన్మాద బిజెపి పెరుగుదలకు టిడిపి కూటమి కట్టడం దోహదపడిందన్నారు. చంద్రబాబు, నితీష్‌కుమార్‌ల అండతో అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రమాణ స్వీకారం నుంచే తన నిరంకుశ, మతోన్మాద చర్యలను ప్రారంభించిందని విమర్శించారు. ఈ మతోన్మాద చర్యలు మన రాష్ట్రంలో విస్తరించకుండా అడ్డుకునేందుకు వామపక్షాలతో కలిసి ఉద్యమాలు సాగిస్తామన్నారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను టిడిపి సంకీర్ణ ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.

రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన చట్టంలోని హామీలు, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి తగిన ప్రణాళిక రూపొందించి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి ప్రాజెక్టులు, పరిశ్రమలు, విద్య, వైద్య, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని, పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయడంతో పాటు నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయాలని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచే విధంగా ప్రభుత్వ పాలన సాగించాలని సిపిఎం ఉద్యమాలను సాగిస్తుందని తెలిపారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి కొండారెడ్డి అధ్యక్షత వహించారు. ఎన్నికలలో పార్టీ నిర్వహించిన కృషిని వివరించి భవిష్యత్తు కర్తవ్యాలను సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ ప్రవేశపెట్టారు.

ఎసిబి వలలో విద్యుత్ శాఖ ఎఇ

ప్రజాశక్తి-నెల్లూరు

వినియోగదారుడి నుంచి లంచం తీసుకుంటూ మంగళవారం విద్యుత్ శాఖ ఎఇ (అసిస్టెంట్ ఇంజనీర్) ఎసిబికి పట్టుబడ్డారు. ఎసిబి డిఎస్‌పి శిరీష తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరులోని అక్కచెరువుపాడు ప్రాంతానికి చెందిన హరిప్రసాద్ తన ఇంటికి విద్యుత్ మీటర్ కనెక్షన్ కోసం విద్యుత్ శాఖ ఎఇ శివశంకరయ్యను సంప్రదించారు. విద్యుత్ మీటర్‌కు అనుమతి ఇచ్చేందుకు ఎఇ రూ.80 వేలు డిమాండ్ చేశారు. దీంతో బాధితుడు ఎసిబి అధికారులను ఆశ్రయించారు. ఎసిబి అధికారుల సూచన మేరకు హరిప్రసాద్ రూ.50 వేలు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ డబ్బును హరిప్రసాద్.. ఎఇ శివశంకరయ్యకు అందజేస్తుండగా ఎసిబి డిఎస్‌పి శిరీష ఆధ్వర్యంలో సిఐలు శ్రీనివాస్, కిరణ్, ఆంజనేయరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి దాడి చేసి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఎఇని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు.

నీట్ అవకతవకలపై ఎస్‌ఎఫ్‌ఐ నిరసన

ప్రజాశక్తి - కలెక్టరేట్ (విశాఖపట్నం)



నీట్ అవకతవకలపై విశాఖ నగరంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన సాగుతున్న నిరసన ర్యాలీ

నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలపై ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యాన విశాఖ నగరంలో మంగళవారం విద్యార్థులు నిరసన చేపట్టారు. పరీక్ష మళ్లీ నిర్వహించాలని, బాధిత విద్యార్థులకు న్యాయం చేయాలని నినదించారు. తొలుత జివిఎంసి గాంధీ విగ్రహం వద్ద, అనంతరం అక్కడ నుంచి ఆశీలుమెట్ట జంక్షన్, ఆర్‌టిసి కాంప్లెక్స్, గురజాడ జంక్షన్ మీదుగా ర్యాలీ చేపట్టారు.

ఈ సందర్భంగా సంఘం జిల్లా నాయకులు జి అజయ్, జి రాము, పి సాయితేజ, రవి, నరేష్, అఖిల్, డివైఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్ రాజు మాట్లాడారు. నీట్ పరీక్షా పేపర్ లీకేజీ దుర్మార్గమన్నారు. దీంతో వేలాది మంది విద్యార్థులకు అన్యాయం జరిగిందని తెలిపారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టిఎ)ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేపర్ లీకేజీకి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశ ప్రజలందరికీ ఆయన క్షమాపణ చెప్పాల్సి ఉందన్నారు. రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ ఏర్పాటు చేసిన ఎన్‌టిఎని రద్దు చేసే వరకూ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. నీట్, యుజి, పిజి పరీక్షల నిర్వహణ బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వాలకు అప్పగించాలని డిమాండ్ చేశారు.

పార్వతీపురంలో ఏనుగు మృతి

ప్రజాశక్తి -పార్వతీపురం రూరల్

పార్వతీపురం మన్యం జిల్లాలోని పలు గ్రామాల్లో రైతులకు కంటిమీద కునుకులేకుండా చేస్తూ సంచరిస్తున్న ఏనుగుల గుంపులోని ఒక ఆడ ఏనుగు మంగళవారం అనారోగ్యం పాలై మృతి చెందింది. గత కొద్ది రోజులుగా నాగావళి పరివాహక ప్రాంతమైన గరుగుబిల్లి మండలంలో ఏనుగుల గుంపు తిష్ట వేసింది. అందులో అనారోగ్యానికి గురైన మహాలక్ష్మి అనే ఆడ ఏనుగు అదే మండలంలోని తోటపల్లికి చెందిన కర్రల డిపోలో అనారోగ్యం పాలై కనిపించింది. స్థానికులు గమనించి అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. దీంతో అటవీశాఖ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని ఏనుగును పరిశీలించారు. వైద్య సహాయం అందించినప్పటికీ ఏనుగు మరణించింది. ఉన్నతాధికారుల సూచనల మేరకు తదుపరి కార్యక్రమాలకు సిబ్బంది సన్నద్ధమవుతున్నారు.

రన్నింగ్ స్టాఫ్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి

- లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్


సమావేశంలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఆలిండియా లోకో రన్నింగ్ స్టాఫ్ అసోసియేషన్ (ఎఐఎల్ఆర్ఎస్ఎ) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. రన్నింగ్ స్టాఫ్ దీర్ఘకాల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ జూన్ ఒకటి నుంచి ఎఐఎల్ఆర్ఎస్ ఆధ్వర్యాన దక్షిణ మధ్య రైల్వేలో కొనసాగుతున్న ఆందోళనలకు మద్దతుగా విజయవాడ రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో మంగళవారం రన్నింగ్ స్టాఫ్ కుటుంబాలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తలుగా హాజరైన సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు యు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. భారతీయ రైల్వేలో అందరి కార్మికులకు ఇచ్చినట్లుగా రన్నింగ్ స్టాఫ్ సిబ్బందికి కూడా (16 ప్లస్ 30 గంటలు) వారాంతపు విశ్రాంతిని ఇవ్వాలని, రన్నింగ్ స్టాఫ్ డ్యూటీ 8 గంటలు చేయాలన్నారు. ఎఐఎల్ఆర్ఎస్ఎ చేస్తున్న డిమాండ్లు న్యాయబద్ధమైనవన్నారు. అసోసియేషన్ అధ్యక్షులు ఎం వెంకటేశన్, జోనల్ సెక్రటరీ గురుమూర్తి, డివిజనల్ సెక్రటరీ కె రామకృష్ణ మాట్లాడుతూ.. విధుల్లో బయలు దేరిన రన్నింగ్ కార్మికులను 48 గంటల్లో తిరిగి హెడ్ క్వార్టర్స్‌కు తీసుకుని రావాలన్నారు. రాత్రి డ్యూటీని వరుసగా రెండు రాత్రులకు పరిమితం చేయాలని నేతలు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో రన్నింగ్ బ్రాంచ్ సెక్రటరీ (ఒబిసి) డి శ్రీకాంత్ యాదవ్, అసిస్టెంట్ సెక్రటరీ జివి లూ, రన్నింగ్ బ్రాంచ్ ఎఙఎస్/ఎస్‌సిఆర్ఇఎస్ వైఎన్ బాబుతోపాటు విజయవాడ, బిట్రగుంట, రాజమండ్రి, కృష్ణపట్నం డిపోల లోకో పైలెట్లు హాజరయ్యారు.

కాల్వల కింద చివరి ఎకరాకూ నీరిస్తాం

- వైసిపి హయాంలో ఇరిగేషన్‌పై నిర్లక్ష్యం
- మంత్రి నిమ్మల రామానాయుడు

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో


అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతున్న మంత్రి నిమ్మల రామానాయుడు, ఇంజనీరింగ్ ఇన్ ఛీఫ్ నారాయణరెడ్డి

వైసిపి ప్రభుత్వ హయాంలో సాగునీటి పారుదల రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు విమర్శించారు. వ్యవసాయానికి సంబంధించి సాగునీటికి సమస్యలు రాకుండా పంటకాల్వల కింద చివరి ఎకరాకు కూడా నీరందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని తన ఛాంబర్ నుంచి జిల్లాల్లోని జలవనరులశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ప్రస్తుత వర్షాకాలంలో ముంపు సమస్య రాకుండా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలన్నారు. కాలువలు, డ్రైన్లను పది రోజుల్లో పూర్తిగా ప్రక్షాళన చేయాలన్నారు. ప్రధానంగా తూడు, గుర్రపు డెక్క, మట్టి తొలగింపు పనులను తక్షణం చేపట్టాలన్నారు. కాలువలు, డ్రైన్లలో లాకులు, అవుట్ స్లూయిస్, షట్టర్ తలుపుల మరమ్మతు పనులు చేపట్టాలన్నారు. గత ఐదేళ్లలో వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రాజెక్టులు, కాలువలు, డ్రైన్లు, ఏటిగట్లు వంటి పనులు కూడా అస్తవ్యస్తంగా తయారయ్యాయని విమర్శించారు. చిన్నపాటి వర్షానికి వేలాది ఎకరాల పంట పొలాలు ముంపునకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాకాలంలో గోదావరి ఏటి గట్ల పటిష్టతకు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. పోలవరంతోపాటు ఇతర ప్రాజెక్టులు, ఎత్తిపోతల పథకాలు గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో విధ్వంసానికి గురయ్యాయన్నారు. అన్నమయ్య, పింఛా, గండ్లకమ్మ, పులిచింతల ప్రాజెక్టులను పట్టించుకోకపోవడంతో అవి ధ్వంసమైన విషయం తెలిసిందేనని అన్నారు. సాగునీటి పారుదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాజెక్టుల వద్ద, రిజర్వాయరు వద్ద మరమ్మతు పనులు చేపట్టాలని ఆదేశించారు. నదుల అనుసంధానం ద్వారా కరువు రహిత రాష్ట్రంగా మార్చేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. దవళేశ్వరం, నాగార్జునసాగర్, శ్రీశైలం నుంచి విడుదల చేసే నీటిని సద్వినియోగం చేసుకోవడానికి ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో పత్యేక ప్రధాన కార్యదర్శి జి సాయి ప్రసాద్, జలవనరులశాఖ సలహాదారు ఎం వెంకటేశ్వరరావు, ఇంజినీరు ఇన్ చీఫ్ నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అనకాపల్లి రైల్వే స్టేషన్ వద్ద ధర్నా చేస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి లోకనాథం, తదితరులు

రైళ్లను పునరుద్ధరించాలని ధర్నాలు

ప్రజాశక్తి - అనకాపల్లి జిల్లా విలేకరులు

విశాఖపట్నం నుంచి విజయవాడ మీదుగా వెళ్లే రైళ్లను తక్షణం పునరుద్ధరించి ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలంటూ సిపిఎం ఆధ్వర్యాన అనకాపల్లి, యలమంచిలి, నర్సీపట్నం రోడ్డు రైల్వే స్టేషన్ల వద్ద మంగళవారం ధర్నాలు చేపట్టారు. అనకాపల్లి రైల్వే స్టేషన్ వద్ద జరిగిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి కె లోకనాథం మాట్లాడారు. పేద, మధ్య తరగతి ప్రజలకు, విద్యార్థులకు, ఉద్యోగులకు, వలస కార్మికులకు అందుబాటులో ఉండే రైళ్ల సేవలను ఇటీవల కాలంలో రద్దు చేయడం వల్ల వారంతా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఆర్థిక భారం పడుతోందని తెలిపారు.

ఇప్పటికే జనరల్, స్లీపర్ బోగీలను తగ్గించేయడంతో సామాన్యులకు రైలు ప్రయాణం భారంగా మారిందన్నారు. రైల్వే లైన్లు తాజాగా ఆధునీకరణ పేరుతో విశాఖ నుంచి విజయవాడ వెళ్లే పాసింజర్ రైళ్లతో పాటు సింహాద్రి, రత్నాచల్, ఉదయ్, మచిలీపట్నం, గుంటూరు, రాయగడ ఎక్స్‌ప్రెస్‌లను తరచూ నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రత్యామ్నాయ మార్గాలను అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. రైలు ప్రయాణం పట్ల ఆసక్తి తగ్గించి క్రమంగా రైళ్లను ప్రయివేటీకరించాలన్న కుట్రలో భాగంగానే బిజెపి ప్రభుత్వం ఇటువంటి చర్యలు చేపడుతోందని అన్నారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో జిల్లా నాయకులు ఆర్ శంకరరావు, వివి శ్రీనివాసరావు, గంటా శ్రీరామ్, ఎం అప్పలరాజు, కర్రి అప్పారావు, ఆర్ రాము పాల్గొన్నారు. పరవాడ సినిమా హాల్ జంక్షన్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పి మాణిక్యం మాట్లాడారు.

రాక్ కార్మికుల వినూత్న నిరసన

- నష్టాల పేరుతో తొలగించడం అన్యాయం : సిఐటియు

ప్రజాశక్తి - సామర్లకోట (కాకినాడ జిల్లా)

విధుల్లోకి తీసుకోవాలంటూ రాక్ సిరామిక్స్ కంపెనీ గేటు వద్ద కార్మికులు వినూత్న నిరసన తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన మంగళవారం నాటికి 15వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కంపెనీ గేటు వద్ద క్రికెట్ ఆడుతూ నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి డి.క్రాంతికుమార్ మాట్లాడుతూ.. 18 సంవత్సరాలుగా పనిచేస్తున్న కార్మికులకు ఎటువంటి నోటీసులూ ఇవ్వకుండా నష్టాల పేరుతో 24 మందిని తొలగించడం అన్యాయమన్నారు. కార్మికులను తొలగించి 71 రోజులు గడుస్తున్నా యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కంపెనీ లాభాల్లో ఉన్నట్లు ఆన్‌లైన్‌లో యాజమాన్యమే ప్రకటించిందన్నారు. 45, 50 సంవత్సరాలు పైబడిన కార్మికులను ఫ్యాక్టరీ నుంచి తొలగించడంతో వారి కుటుంబాలు నేడు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణం యాజమాన్యం స్పందించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేకుంటే కంపెనీ షట్‌డౌన్ అయ్యేలా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు గంగాధర్, చంద్రశేఖర్, సతీష్, వరప్రసాద్, రామకృష్ణ, మల్లికార్జున్‌రావు తదితరులు పాల్గొన్నారు.


రాక్ కంపెనీ గేట్ ఎదుట క్రికెట్ ఆడుతూ నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

స్పెక్ట్రం వేలం ప్రారంభం

- కనీస ధర రూ.96,000 కోట్లు



న్యూఢిల్లీ : కనీస ధర రూ.96,000 కోట్ల విలువ చేసే స్పెక్ట్రం కోసం మంగళవారం వేలం ప్రారంభమైంది. ఈ 10వ విడత స్పెక్ట్రం వేలంలో ఎనిమిది బ్యాండ్‌లను విక్రయానికి పెట్టారు. 5జి మొబైల్ సేవల కోసం స్పెక్ట్రం పొందేందుకు రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా పోటీ పడుతున్నాయి. 2010 నుంచి స్పెక్ట్రం బిడ్డింగ్ ప్రక్రియ జరుగుతుండగా.. చివరి సారిగా 2022 ఆగస్ట్‌లో 5జి సేవల కోసం వేలం జరిగింది. ఈ దఫా రూ.96,371 కోట్ల కనీస ధర వద్ద 800, 900, 1,800, 2,100, 2,300, 2,500, 3,300 మెగాహెర్ట్జ్ సహా 26 గిగాహెడ్జ్ బ్యాండ్‌ల స్పెక్ట్రంను టెలికం మంత్రిత్వ శాఖ వేలానికి పెట్టింది.

స్పెక్ట్రం వేలం కోసం రిలయన్స్ జియో రూ.3,000 కోట్లను డిపాజిట్ చేసింది. భారతీ ఎయిర్‌టెల్ రూ.1,050 కోట్లు, వొడాఫోన్ ఐడియా రూ.300 కోట్లు చొప్పున డిపాజిట్ చేశాయి. మొత్తం స్పెక్ట్రమ్ విలువలో 37.36 శాతానికి రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్ 13.07 శాతానికి, వొడాఫోన్ ఐడియా 3.73 శాతానికి బిడ్ వేసే అవకాశం ఉందని టెలికం రంగ నిపుణుడు పరాగ్ కర్ అంచనా వేశారు. 5జి సేవలకు 3300 మెగాహెడ్జ్, 26 మెగాహెడ్జ్ బ్యాండ్స్ 5జి సేవలకు ఉపయోగించడానికి వీలుంది. వొడాఫోన్ ఐడియా 26 గిగాహెడ్జ్ బాండ్‌కు ఆసక్తి చూపుతుందని సమాచారం. 2022లో జరిగిన వేలంలో రూ.1.5 లక్షల కోట్ల స్పెక్ట్రం విక్రయించబడింది. కొనుగోలు చేసిన స్పెక్ట్రం 20 ఏళ్ల పాటు వాడుకోవడానికి గడువు ఉంటుంది.

ఉప్పు ఉత్పత్తిదారుల లీజులు పునరుద్ధరించాలి

- ఉప్పు ఉత్పత్తిదారుల సంఘం

ప్రజాశక్తి - నౌపడ


వినతిపత్రం అందజేస్తున్న ఉప్పు ఉత్పత్తిదారుల సంఘ సభ్యులు

రాష్ట్రంలో ఉప్పు పరిశ్రమ మనుగడ సాధించాలంటే ఉప్పు ఉత్పత్తిదారుల లీజులను పునరుద్ధరించాలని ఉప్పు ఉత్పత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు పీరుపల్లి రాజశేఖర్ కోరారు. ఉప్పు పరిశ్రమ శాఖ రాష్ట్ర కమిషనర్ ప్రేరణ జోషిని కాకినాడలో కలిసి వినతిపత్రం అందజేశారు. 2013 నుంచి ఉప్పు ఉత్పత్తిదారుల లీజులు నిలిచిపోవడంతో వేలాది మంది కార్మికులకు ఉపాధి లేకుండా పోయిందని, దీంతో లైసెన్స్‌దారులు, కార్మికులు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిపోవాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. లీజులు పునరుద్ధరించడంతోపాటు అసైన్మెంట్ ఫీజులు తగ్గించాలని కోరారు. టెండర్ విధానంలో ఉప్పు భూములు అప్పగించాలని కోరారు. ఈ ఏడాది రాష్ట్రంలో ఉప్పు సాగు ఆశించిన స్థాయిలో లేదని, పరిశ్రమ మనుగడకు లీజులు పునరుద్ధరించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాకినాడ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాచారావు, భీమిలి అసోసియేషన్ ప్రెసిడెంట్ మల్లికార్జునరావు, బుచ్చిబాబు, సంతోష్ కుమార్, నౌపడ డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ సాల్ట్ షేక్ ముజ్రేల్ ఇస్లామ్ తదితరులున్నారు.

సెన్సెక్స్ @78వేలు



ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లు నూతన రికార్డ్‌లను చేరాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలతో దేశీయంగా ప్రయివేటు బ్యాంకింగ్ స్టాక్స్ రాణించడంతో మంగళవారం సెన్సెక్స్, నిఫ్టీలు భారీగా పెరిగాయి. బిఎస్ఇ సెన్సెక్స్ తొలిసారి 78వేల మార్క్‌ను దాటింది. ఇంట్రాడేలో సెన్సెక్స్ 78165కు చేరగా.. తుదకు 712 పాయింట్లు లేదా 0.92 శాతం పెరిగి రూ.78,053 వద్ద ముగిసింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ తొలిసారి 23,700 కు చేరింది. చివరకు 183 పాయింట్లు లేదా 0.78 శాతం రాణించి 23,721కు చేరింది. ప్రారంభం నుంచి ఆర్థిక, బ్యాంకింగ్ స్టాక్‌లలో లాభాల మద్దతు కొనసాగింది. చివరి వరకు అదే ఊపు కొనసాగింది. నిఫ్టీలో శ్రీరామ్ ఫైనాన్స్, యాక్సిస్ బ్యాంక్, ఐసిఐసిఐ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, టెక్ మహీంద్రా, లార్సెన్, విప్రో, ఎస్ఃబిఐ, బ్రిటానియా సూచీలు భారీగా లాభపడిన వాటిలో ముందు వరుసలో ఉన్నాయి. బిపిసిఎల్, ఐచర్ మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఏషియన్ పేయింట్స్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, టాటాస్టీల్, బజాజ్ ఆటో సూచీలు అధిక నష్టాలను చవి చూశాయి.

రూ.1.30 లక్ష కోట్ల పెట్టుబడులు : అదానీ గ్రూపు

అహ్మాదాబాద్ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2024-25)లో రూ.1.30 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టనున్నట్లు అదానీ గ్రూపు ప్రకటించింది. తమ మూలధన వ్యయాలను రూ.70 వేల కోట్ల నుంచి రూ.1.30 లక్షల కోట్లకు పెంచనున్నట్లు అదానీ గ్రూపు సిఎఫ్ఓ జుగేషిందర్ సింగ్ తెలిపారు. ఇందులో భాగంగానే అదానీ గ్రీన్ ఎనర్జీ 6 గిగావాట్ల సామర్థ్యాన్ని అదనంగా పెంచుకోవడానికి రూ.34 వేల కోట్లను వ్యయం చేయనున్నామన్నారు.

క్వాంట్ ఎంఎఫ్‌లో సెబీ సోదాలు..!

ఇన్వెస్టర్లలో ఆందోళన

ముంబయి : క్వాంట్ మ్యూచువల్ ఫండ్ కార్యకలాపాలపై పెట్టుబడులు, మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి విచారణ చేపట్టింది. ఫ్రంట్ రన్నింగ్ కార్యకలాపాలు జరుగుతున్నాయన్న సమాచారంతో ఆకస్మిక దాడులు చేసింది. ముంబయి, హైదరాబాద్‌లోని కంపెనీ కార్యాలయాల్లో సోదాలు చేపట్టింది. ఈ విషయాన్ని క్వాంట్ మ్యూచువల్ ఫండ్ ధృవీకరించడంతో.. ఇన్వెస్టర్లు తీవ్ర ఆందోళనకు గురైతున్నారు. సెబీ అడిగిన వివరాలు అన్నీ అందిస్తామని క్వాంట్ ఎంఎఫ్ పేర్కొంది. ఒక సంస్థకు చెందిన షేర్లను మ్యూచువల్ ఫండ్ భారీగా కొనుగోలు చేయబోతుందని ముందే తెలుసుకుని ఆ షేర్లను అంతకంటే ముందే కొనుగోలు చేసి లబ్ధి పొందడాన్ని ఫ్రంట్ రన్నింగ్ వ్యవహారంగా భావిస్తారు. ఇది అక్రమ ప్రయోజనం అవుతుంది. ఫ్రంట్ రన్నింగ్ కేసుల్ని గత కొంత కాలంగా సెబీ తీవ్రంగా పరిగణిస్తుంది. ప్రస్తుతం క్వాంట్ ఫండ్ ఆస్తులు రూ.90వేల కోట్లు పైగా ఉన్నాయి.

సంపాదకీయం

తీర్పు మారినా.. మారని తీరు!

ఇటీవలి ఎన్నికల్లో జనం కర్రు కాల్చి వాత పెట్టినా... మోడీ పరివార్‌లో ఇసుమంతైనా మార్పు లేదు. తమకు ప్రజాస్వామ్య సాంప్రదాయాలు ఏమాత్రం సరిపడవని 18వ లోక్‌సభ సమావేశాల ప్రారంభం సందర్భంగా మరోసారి రుజువు చేసుకున్నారు. 400 సీట్లు సాధించి.. రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లు కాలరాయాలని కలలుగన్న కమలం పార్టీ రాజకీయాల్ని జనం ఛీకొట్టినా... తాము సాధించింది ఘన విజయమని మోడీ చెప్పుకున్నారు. ఎన్నికల ప్రక్రియ అద్భుతంగా సాగిందని కితాబు ఇస్తూ.. ఎన్నికల కమిషన్ ప్రవర్తనా నియమావళిని తుంగలో తొక్కిన విషయాన్ని దాచిపెట్టారు. యుఎపిఎ కేసులు పెట్టి, గళమెత్తిన మేధావులను, విద్యార్థి, యువ నేతలను, ప్రబీర్ పుర్కాయస్థ లాంటి ప్రఖ్యాత జర్నలిస్టులను, ప్రతిపక్ష పార్టీల కీలక నాయకులు, సిఎంలను సైతం కేంద్ర ఏజెన్సీలతో తప్పుడు కేసులు పెడుతూ.. జైళ్లలో కుక్కుతూ...ఎమర్జెన్సీ గురించి సుద్దులు చెబుతున్నారు. దశాబ్దం కిందటి వ్యాఖ్యలను ముందుకు తెచ్చి అరుంధతీ రాయ్‌పై తాజాగా ఉపా కేసు పెట్టడం, కేజ్రీవాల్ బెయిల్‌ను అడ్డుకోవడానికి ఇ.డి ద్వారా శతవిధాలా ప్రయత్నించడం...ఇవన్నీ కమలం పార్టీ సర్కారు నిరంకుశ, నియంతృత్వ పోకడలు కావా? ప్రతిపక్షాలు ఈసారైనా తీరు మార్చుకుంటాయని, ప్రజాస్వామ్య హుందాతనాన్ని కాపాడతాయని ఆశాభావంతో ఉన్నానని ప్రధాని వ్యాఖ్యలు చేశారు. తీరు మార్చుకోవాల్సింది ఎవరు? గత ఏడాది పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వంద మంది లోక్‌సభ సభ్యుల్ని, 46 మంది రాజ్యసభ సభ్యుల్ని సస్పెండ్ చేసి.. ఎటువంటి చర్చా లేకుండా ప్రజా వ్యతిరేక చట్టాల్ని ఆమోదించుకున్నది ఎవరు? రైతు వ్యతిరేక నల్ల చట్టాలను, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్‌లను, వివాదాస్పద 370 ఆర్టికల్ రద్దు, సిఎఎ.. ఇలా ఎన్నింటినో పార్లమెంట్ సభ్యుల గొంతునొక్కి... ప్రజాభిప్రాయాన్ని బుల్డోజ్ చేసి, నిరంకుశంగా ఆమోదించుకున్న చరిత్ర మోడీ సర్కారుది కాదా! ఏ సాంప్రదాయాలు పాటించబోమని, గత పదేళ్ల నిరంకుశ, నియంతృత్వ పోకడలను ఏమాత్రం వీడబోమని... తాజాగా ప్రొటెం స్పీకర్ విషయంలోనూ నిరూపించుకున్నారు కదా! అత్యంత సీనియర్ సభ్యుడిని ప్రొటెం స్పీకర్‌గా నియమించే సాంప్రదాయాన్ని సైతం తుంగలో తొక్కడం, ఎనిమిదిసార్లు ఎన్నికైన కె సురేష్‌ను పక్కనపెట్టి, ఏడుసార్లు ఎన్నికైన బిజెపి ఎం.పి భర్తృహరి మెహతాబ్‌ను ఎంపిక చేయడం...ప్రజాస్వామ్య హుందాతనాన్ని కాపాడటమా? స్పీకర్‌గా అధికార పక్షం నుంచి, డిప్యూటీ స్పీకర్‌గా ప్రతిపక్షం నుంచి ఎంపికయ్యే సాంప్రదాయానికి సైతం మంగళం పాడుతూనే ఉన్నారు. డిప్యూటీ స్పీకర్ పదవిని ఐదేళ్లుగా ఖాళీగానే ఉంచారు. తమ స్పీకర్ అభ్యర్థి ఓం బిర్లాకు మద్దతు సాధించేందుకు ప్రతిపక్షాల్లో చీలిక తెచ్చే ఎత్తుగడలు వేస్తున్నారు. వీటికి అడ్డుకట్ట వేసేందుకు పోటీలో తమ అభ్యర్థిని నిలపాలని ప్రతిపక్షాలు నిర్ణయించడం సముచితం. మోడీ సర్కారు ఎత్తుగడల వెనుక ఓ స్పష్టమైన ఎజెండా ఉంది. ప్రతిపక్షాలతో ఏమాత్రం సయోధ్య లేదని, సంఖ్య తగ్గినా తమ టెంపరితనం తగ్గలేదని నిరూపించుకోవాలనుకుంటోంది.

ఈ పెడధోరణులకు అడ్డుకట్ట వేసేందుకు ఇండియా వేదిక మరింత బలంగా సిద్ధమవ్వాలి. బిజెపి గెలిచిన 240 స్థానాలకు దీటుగా... 234 స్థానాలకు బలాన్ని పెంచుకున్న ఈ వేదిక పార్లమెంట్‌లో కీలక అంశాలు చర్చకు వచ్చేలా సమిష్టిగా సిద్ధమవడం సత్సంప్రదాయం. ఆకాశాన్నంటుతున్న ద్రవ్యోల్బణం, నిరుద్యోగం, రైతులకు కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, నీట్- ఎన్‌టిఎ, ఎగ్జిట్ పోల్-స్టాక్ మార్కెట్ కుంభకోణాలు, అగ్నిపథ్ పథకం రద్దు, ఎన్నికల బాండ్ల స్కామ్‌పై సమగ్ర విచారణ, అదానీ వ్యవహారాలపై సంయుక్త పార్లమెంటరీ కమిటీ ఏర్పాటు, దేశవ్యాప్త కులగణన, పెట్రోలియం ఉత్పత్తుల ధరల తగ్గింపు, ఓటింగ్ ప్రక్రియపై వ్యక్తమవుతున్న అనుమానాలను నివృత్తి చేయడం తదితర అంశాలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు వేదిక సమాయత్తమవుతోంది. పార్లమెంట్‌లో బలమైన ప్రతిపక్షాన్ని ప్రజలిచ్చారు. ప్రజాతీర్పును గుర్తెరిగి, ప్రజాస్వామ్య హననాన్ని మాని... సంకీర్ణ ధర్మాన్ని పాటిస్తూ... ప్రతిపక్షాలనూ కలుపుకు పోవాల్సిన బాధ్యత మోడీ సర్కారుదే! లేకుంటే తగిన బుద్ధి చెప్పేందుకు ప్రజలెప్పుడూ సిద్ధంగానే ఉంటారు.


మహనీయుల మాట



చరిత్ర సృష్టించింది ప్రజలే.
అది మనది.
రేపటి రోజు ప్రజలదే.


- సాల్వెడార్ అలెండీ,
చిలీ పూర్వ అధ్యక్షుడు.

జననం: 26.6.1908 - మరణం: 11.9.1973



రైతులకు మోడీ సర్కారు మోసం !

వ్యాఖ్య



ఎం కోటేశ్వరరావు

మూడవ సారి నరేంద్ర మోడీ ప్రధాని పదవి చేపట్టారు. ఎంతో వేగంగా పని చేస్తారనే ప్రచారం పెద్ద ఎత్తున చేశారు. దానికి పక్కా నిదర్శనం జమ్ము కాశ్మీరుకు రాజ్యాంగం కల్పించిన ఆర్టికల్ 370ని ఎంత వేగంగా రద్దు చేశారో దేశం చూసింది. 2019 జులై చివరి వారంలో అసాధారణ రీతిలో కాశ్మీరులో భద్రతా దళాలను మోహరించారు. ఆగస్టు రెండవ తేదీ శుక్రవారం నాడు అమరనాథ్ యాత్రీకులకు ముప్పు ఉందంటూ యాత్ర నిలిపివేయాలని భద్రతా హెచ్చరిక కాశ్మీరు రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసింది. ఆదివారం నాడు రాష్ట్రమంతటా 144 సెక్షన్ ప్రకటించారు. ఇంటర్నెట్ నిలిపివేశారు. సోమవారం నాడు ఆర్టికల్ 370ని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. దానికి ముందు అదే రోజు రాష్ట్రపతి ఉత్తరువు వెలువడింది. వెంటనే మంత్రివర్గ సమావేశం, అనంతరం అదే రోజు దాని మీద రాజ్యసభలో బిల్లును ప్రవేశ పెట్టారు. సభ్యులకు దాని కాపీలు ఇవ్వలేదు. ఉదయం పదకొండు గంటలకు సభ సమావేశమైతే గంటన్నరలో అంటే 12.30 లోగా 57 పేజీల పత్రం మీద కావాలంటే సవరణలు ప్రవేశ పెట్టవచ్చని చెప్పారు. వాటిని చదివేందుకు కూడా ఆ సమయం చాలదు. అదే రోజు సభలో ఆమోదం కూడా పొందారు. మరుసటి ఏడాది కరోనాను అవకాశంగా తీసుకొని మూడు సాగు చట్టాలనూ అంతే వేగంగా ఆమోదించి అమలు చేసేందుకు పూనుకున్నారు. వేగంగా పని చేసే నాయకత్వ ఘనత గురించి నరేంద్ర మోడీ భక్తులు, గోడీ మీడియా పండితులను అడిగితే కొండవీటి చాంతాడంత జాబితాను మన ముందుంచుతారు. రైతుల మహత్తర ఉద్యమం కారణంగా స్వాతంత్ర్యానంతరం దేశంలో తొలిసారిగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టాలను క్షమాపణ చెప్పి మరీ 2021లో వెనక్కు తీసుకోవటం కూడా వేగంగా జరిగినట్లే !

ఈ వేగం కోట్లాది మంది కోట్లాది మంది రైతులు కోరుతున్న, గతంలో నరేంద్రమోడీ కూడా డిమాండ్ చేసిన కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించేందుకు ఎందుకు లేదు? రెండు సంవత్సరాల క్రితం ఎంఎస్‌పితో సహా రైతాంగ సమస్యలపై నియమించిన కమిటీ నుంచి ఇంతవరకు తాత్కాలిక నివేదికను కూడా ఎందుకు తెప్పించుకోలేదు? ఇష్టం లేని పెళ్లికి తలంబ్రాలు పోసినట్లుగా ప్రభుత్వ తీరు ఉంది. మూడు సాగు చట్టాలను 2021 నవంబరులో రద్దు చేసినపుడు వెంటనే ఒక కమిటీని వేస్తామన్నారు. వెంటనే అంటే ఎనిమిది నెలలు, 2022 జులై 12న కమిటీని వేశారు. ఆలస్యం ఎందుకంటే కొన్ని రాష్ట్రాలలో ఎన్నికల కారణంగా ఎన్నికల సంఘం అనుమతి ఇవ్వలేదని, సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నుంచి స్పందన కోసం ఎదురు చూడాల్సి రావటం అని వ్యవసాయ మంత్రి సాకులు చెప్పారు. ఆ కమిటీకి నివేదించిన అంశాలు, కమిటీలో ప్రతిపాదించిన వ్యక్తుల పట్ల అభ్యంతరాలు తెలుపుతూ మోర్చా తన ప్రతినిధులను పంపేందుకు తిరస్కరించింది. కేంద్ర ప్రభుత్వం-ఎన్నికల కమిషన్ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను అందించాలని సమాచార హక్కు కింద కోరగా అలాంటి రికార్డులు లేవని సమాధానం ఇవ్వటాన్ని బట్టి అసలు బండారం వెల్లడైంది. అంతేకాక రైతు సంఘాలతో సంప్రదింపుల సమాచారం కూడా లేదని 2023 డిసెంబరు నాలుగవ తేదీన మరో సమాచార హక్కు ప్రశ్నకు సమాధానం వచ్చింది. ఇక ప్రభుత్వం నియమించిన కమిటీ తీరుతెన్నులను చూస్తే ఎస్‌కెఎం ఎందుకు బహిష్కరించిందో వివరణ అవసరం లేదు. మొత్తం 29 మంది సభ్యులలో ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ సంస్థలు, కాలేజీల్లో పనిచేసే వారే 18 మంది ఉన్నారు. మిగిలిన పదకొండు మంది అధికారేతర సభ్యులలో ఎస్‌కెఎం నుంచి ముగ్గురిని నియమిస్తామని ప్రభుత్వం ప్రతిపాదించింది. మరో ఎనిమిది మంది అధికార పార్టీ కనుసన్నలలో వ్యవహరించే రైతు ప్రతినిధులే ఉన్నారు. ఈ కమిటీకి అధ్యక్షుడు సంజయ్ అగర్వాల్. వివాదాస్పద మూడు సాగు చట్టాలను ప్రతిపాదించినపుడు వ్యవసాయ శాఖ కార్యదర్శి. మరో సభ్యుడు ఇఫ్‌కో ఛైర్మన్ దిలీప్, ఇతగాడు గుజరాత్ బిజెపి మాజీ ఎంపీ. మరొకరు ఆర్‌ఎస్‌ఎస్ అనుబంధ బికెఎస్ జాతీయ కార్యవర్గ సభ్యుడైన ప్రమోద్ చౌదరి, ఐదవ సభ్యుడు సయ్యద్ పాషా పటేల్ మహారాష్ట్ర బిజెపి మాజీ ఎంఎల్‌సి, ఇలా అందరూ గత సాగు చట్టాలను అడ్డంగా సమర్థించిన వారితోనే నింపిన తరువాత ఎస్‌కెఎం గళానికి అవకాశం ఎక్కడ ఉంటుంది.

ఇక ఈ కమిటీ తొలి పద్దెనిమిది నెలల కాలంలో 35 సమావేశాలు జరిపినట్లు, ఎప్పుడు నివేదిక సమర్పిస్తుందో చెప్పకుండా పార్లమెంటుకు ప్రభుత్వం జవాబిచ్చింది. ఫిబ్రవరి తరువాత మరో రెండు సార్లు సమావేశమైనట్లు వార్తలు. ఈ కమిటీ అనేక ఉపసంఘాలను ఏర్పాటు చేసింది. వాటి నివేదికలు ఇవ్వాలని కోరినా అందుబాటులో లేవన్నదే ప్రభుత్వ సమాధానం. గతంలో స్వామినాథన్ కమిషన్, తరువాత నరేంద్ర మోడీ ఏర్పాటు చేసిన 2016 కమిటీ కూడా అనేక అంశాలను చర్చించింది. అందువలన కొత్త కమిటీ చర్చల పేరుతో కాలయాపన తప్ప మరొకటి కాదు. వాటి సిఫార్సులకు వ్యతిరేకంగా మూడు సాగు చట్టాల్లోని అంశాలు ఉన్నాయి.



అనేక చోట్ల రైతులు కనీస మద్దతు ధరల కంటే తక్కువకే అమ్ముకుంటున్నారు. రైతుల రాబడి రెట్టింపు ఎంతవరకు వచ్చిందన్న ప్రశ్నకు 2023 డిసెంబరులో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ స్పందిస్తూ...వ్యవసాయం రాష్ట్రాల అంశం గనుక అవి చూసుకుంటాయని దాట వేశారు. మూడు సాగు చట్టాలను రాష్ట్రాలతో సంప్రదించకుండానే...వాటి ఆమోదం లేకుండా అమలుకు పూనుకున్నపుడు ఈ అంశం గుర్తులేదా? రైతుల్లో పెరుగుతున్న అసంతృప్తిని గమనించి గత ఎన్నికలకు ముందు కొంత మంది రైతులకు నెలకు రూ.500 ఏడాదికి ఆరువేల చొప్పున పి.ఎం కిసాన్ నిధి పేరుతో ఇస్తున్నారు. ఐదేళ్లలో పెరిగిన వ్యవసాయ ఖర్చులతో పోల్చితే ఇది ఏ మూలకూ రాదు. ఈ మొత్తాన్ని ఎనిమిది వేలకు పెంచనుందనే లీకులను వదిలి రైతాంగాన్ని మభ్యపెట్టేందుకు చూసింది. ఇప్పుడు దాని గురించి మాట్లాడటం లేదు.

పంటల ధరల పెరుగుదల శాతం

పంట	యుపిఎ పాలన	మోడీ ఏలుబడి
వరి ముతక	138.2	66.7
గోధుమ	122.2	62.5
చెరకు	187.7	50.0
ఆవాలు	90.6	85.3
పత్తి	114.5	78.9
మొక్క జొన్న	159.4	59.5
శనగలు	121.4	75.5
కందులు	216.2	62.8

అయినా మోడీ వాటిని రద్దు చేస్తూ 2021లో చేసిన ప్రసంగంలో రైతులకు కొత్త ఆశలను రేకెత్తించారు. 2014 ఎన్నికల సమయంలో బిజెపి చేసిన వాగ్దానానికి వ్యతిరేకంగా మోడీ సర్కార్ సుప్రీం కోర్టులో అఫిడవిట్ దాఖలు చేసింది. దేశ 75వ స్వాతంత్ర్య దినోత్సవం (2022) నాటికి రైతుల ఆదాయాలను రెట్టింపు చేస్తామని 2016 ఫిబ్రవరి 28 బడ్జెట్ సందర్భంగా మోడీ చెప్పారు. అదే ఏడాది ఏర్పాటు చేసిన అశోక్ దలవాయి కమిటీ 2012-13 ఎన్‌ఎస్‌ఎస్‌ఓ అంచనా ప్రాతిపదికన 2015-2016లో ఒక రైతు రాబడి ఏడాదికి రూ.96,703, నెలకు రూ.8,058 ఉంటుందని అంచనా వేసి 2022-23 నాటికి అది రూ.2,71,378-రూ.22,610 ఉండాలని, దాన్ని సాధించాలంటే ఏటా 10.4 శాతం పెరుగుదల ఉండాలని చెప్పింది. ఇప్పుడు ఎంత ఉందో ఎక్కడా ప్రభుత్వం ప్రకటించలేదు. అయితే 2018-19లో 77వ రైతు కుటుంబాల పరిస్థితి అంచనా సర్వే ప్రకారం రాబడుల మొత్తాలు రూ.1,22,616-రూ.10,218 ఉన్నట్లు తేలింది.

ఈ నివేదికను 2021లో విడుదల చేశారు. దీని ప్రకారం చూస్తే వార్షిక పెరుగుదల కేవలం 2.8 శాతమే ఉంది. పదేళ్ల యుపిఎ పాలన సగటు మూడు శాతం కంటే తక్కువ. అయితే ఏ ప్రాతిపదిక లెక్కించారో చెప్పకుండా కొన్ని పంటలకు 2022 ఆర్థిక సంవత్సరంలో రాబడి రెట్టింపు ఉన్నట్లు ఎస్‌బిఐ పరిశోధనా విభాగం చెప్పిన అంకెలను బిజెపి పెద్దలు ఊరూ వాడా ప్రచారం చేశారు. గోడీ మీడియా దాన్ని ఇంకా ఎక్కువ చేసింది. నిజంగా అంత పెరిగి ఉంటే రైతాంగం ఈ ఎన్నికల్లో అనేక చోట్ల బిజెపి, దాని మిత్రపక్షాలను ఎందుకు మట్టి కరిపించినట్లు? అనేక చోట్ల రైతులు కనీస మద్దతు ధరల కంటే తక్కువకే అమ్ముకుంటున్నారు. రైతుల రాబడి రెట్టింపు ఎంతవరకు వచ్చిందన్న ప్రశ్నకు 2023 డిసెంబరులో కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ స్పందిస్తూ... వ్యవసాయం రాష్ట్రాల అంశం గనుక అవి చూసుకుంటాయని దాట వేశారు. మూడు సాగు చట్టాలను రాష్ట్రాలతో సంప్రదించకుండానే...వాటి ఆమోదం లేకుండా అమలుకు పూనుకున్నపుడు ఈ అంశం గుర్తులేదా? రైతుల్లో పెరుగుతున్న అసంతృప్తిని గమనించి గత ఎన్నికలకు ముందు కొంత మంది రైతులకు నెలకు రూ.500 ఏడాదికి ఆరువేల చొప్పున పి.ఎం కిసాన్ నిధి పేరుతో ఇస్తున్నారు. ఐదేళ్లలో పెరిగిన వ్యవసాయ ఖర్చులతో పోల్చితే ఇది ఏ మూలకూ రాదు. ఈ మొత్తాన్ని ఎనిమిది వేలకు పెంచనుందనే లీకులను వదిలి రైతాంగాన్ని మభ్యపెట్టేందుకు చూసింది. ఇప్పుడు దాని గురించి మాట్లాడటం లేదు.

తాజాగా వర్తమాన ఖరీఫ్ పంటలకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ధరలను ప్రకటించింది. ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని గతేడాది ఏడు శాతం పెంచగా ఇప్పుడు ఓట్లతో నిమిత్తం లేదు గనుక 5.4 శాతం మాత్రమే పెంచారు. తాజా ఎన్నికల్లో 159 గ్రామీణ నియోజక వర్గాలలో ఓడిపోయిన బిజెపి దాన్నుంచి ఎలాంటి పాఠం నేర్చుకోలేదన్న సంయుక్త కిసాన్ మోర్చా వ్యాఖ్యను గమనించాలి. ఈ సందర్భంగా పదేళ్ల యుపిఎ పాలనలో పెరిగింది ఎంత, రాబడిని రెట్టింపు చేస్తామన్న నరేంద్ర మోడీ ఎంత పెంచారు అన్నది మీడియాలో చర్చకు వచ్చింది. దీన్ని గోడీ మీడియా మూసిపెట్టేందుకు చూసింది. ప్రభుత్వ సమాచారం ప్రకారమే మచ్చుకు సోయాబీన్‌కు గత పాలకులు, 175, పత్తికి 115 శాతం పెంచగా మోడీ పదేళ్లలో 80, 79 శాతాల చొప్పునే పెంచారు. అనేక పంటల ధరల పెరుగుదల శాతాల తీరు తెన్నులు దిగువ విధంగా (పట్టిక) ఉన్నాయి. దీనికి ఆధారం కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ వద్ద ఉన్న సమాచారం. ఈ కనీస మద్దతు ధరలు కూడా రైతాంగంలో కేవలం పద్నాలుగు శాతం మాత్రమే పొందుతున్నారన్నది అంచనా.

నరేంద్రమోడీ సర్కార్ రైతులకు చేసిన మేలు ఇలా ఉంది గనుకనే అనేక చోట్ల బిజెపి ఎదురుదెబ్బలు తిన్నది. గత ఎన్నికల కంటే సీట్లు, ఓట్ల శాతాన్ని కూడా కోల్పోయింది. దేశాన్ని ఊపివేస్తున్న నీట్ పరీక్షా పత్రాల కుంభకోణం ఎన్నికలకు ముందే వెలువడి ఉంటే దాని పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకోవచ్చు. దేశం కోసం-ధర్మం కోసమంటూ కబుర్లు చెప్పిన కాషాయదళం తీరుతెన్నులు వచ్చే ఐదు సంవత్సరాలూ వ్యవసాయ రంగంలో ఇదే విధంగా ఉండకూడదని అనేక మంది కోరుతున్నారు. పెడచెవిన పెడితే రైతాంగ ఉద్యమాలు వెల్లువెత్తుతాయి. జిడిపిలో వ్యవసాయ రంగం వాటా 15-16 శాతమే ఉన్నప్పటికీ జనాభాలో 45 శాతం మందికి ఉపాధి చూపుతున్నది. ఇది కూడా కుదేలైతే గ్రామీణ ప్రాంతాలలో అలజడి రేగుతుంది. జులై పదవ తేదీన సంయుక్త కిసాన్ మోర్చా జనరల్ బాడీ సమావేశం ఎన్నికల అనంతర పరిస్థితి గురించి సమీక్ష, కార్యాచరణ గురించి చర్చించనుంది.

బధిరుల జీవితాల్లో వెలుగు రేఖ


సందర్భం

జూన్ 27న హెలెన్ కెల్లర్ 144వ జయంతి

హెలెన్ కెల్లర్ అంధులకు, బధిరులకు వారధిగా... వికలాంగుల ఉద్యమాల సారథిగా నిలిచి ప్రపంచంలో ఎందరికో స్ఫూర్తి నింపారు. చిన్నతనంలోనే పెద్ద జబ్బు చేసి, చూపు, వినికిడి, మాట పోగొట్టుకొని పూర్తి వికలాంగురాలైన హెలెన్ కెల్లర్ ప్రపంచాన్ని చూడలేదు. ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలను తెలుసుకొనే అవకాశం లేదామెకు. కానీ, అవయవాలు సక్రమంగా ఉన్నవారందరి కంటే మహోన్నత స్థాయిలో నిలిచి...పట్టుదలతో సాధించలేనిది ఏదీ లేదని తన జీవితం ద్వారా నిరూపించి ప్రపంచ పౌరులందరికీ ఆదర్శవంతమైన సార్థక సేవా విదుషీమణిగా వన్నెకెక్కారు.

వికలాంగుల కోసమే కాకుండా మహిళల హక్కుల గురించి పత్రిక రచనలు చేసి మహిళా హక్కుల సాధనకు స్వయంగా ఉద్యమాలు నడిపిన ధీశాలి హెలెన్ కెల్లర్. 22 ఏళ్ల వయసులోనే "ది స్టోరీ ఆఫ్ మై లైఫ్" గ్రంథ రచనతో మొదలెట్టి 14 పుస్తకాలు రాశారు. వందలాది వ్యాసాలు రాశారు. వైకల్యానికి, అంధత్వానికీ మూలం పేదరికమనీ అది లేని సమాజ స్థాపన ద్వారా వికలాంగుల సమస్యల పరిష్కారం సాధ్యమనీ, సమ సమాజ స్థాపన ద్వారానే సాధ్యమనీ దృఢంగా విశ్వసించిన మానవతా మూర్తి హెలెన్ కెల్లర్.

హెలెన్ ఆడమ్స్ కెల్లర్ (జూన్ 27, 1880-జూన్ 1, 1968) అమెరికా లోని అలబామా రాష్ట్రంలోని టస్కాంబియా పట్టణంలో జన్మించారు. పుట్టుకతో వైకల్యం లేనప్పటికి 19 నెలల వయసులో స్కార్లేట్ ఫివర్ (మెనింజైటిస్ వ్యాధి) వలన చూపు, వినికిడి శక్తిని కోల్పోయి వికలాంగురాలిగా మారారు. హెలెన్ కెల్లర్‌లోని సాధారణ తెలివితేటలకు, ఇతర అవయవాలకు, ఆరోగ్యానికి ఎలాంటి లోపం రాలేదు. మూడేళ్ళ వయసులో ఉన్నప్పుడు ఒక రోజు గది వెచ్చదనం కోసం ఉంచిన పొయ్యి దగ్గరకు చేరుకోవడంతో ఆమె బట్టలు అంటుకొని కనుబొమలు, జుట్టు, నుదురు కాలాయి. ఈ సంఘటనతో చలించిపోయిన తల్లిదండ్రులు మరింత దిగులుపడ్డారు. బాల్టిమోర్ పట్టణంలోని ప్రఖ్యాత నేత్ర వైద్యున్ని సంప్రదించగా...చూపు వచ్చే అవకాశం లేదు గానీ, మెదడులోని నరాలన్నీ చాలా చురుకుగా పనిచేస్తున్నాయని సూచించి వాషింగ్టన్ లోని అలెగ్జాండర్ గ్రాహంబెల్ దగ్గరకు తీసుకెళ్ళమని సలహా ఇచ్చారు.



ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్త అలెగ్జాండర్ గ్రాహంబెల్ భార్యకు భయంకరమైన చెముడు. ఆమెకు మాటలు నేర్పే పట్టుదల, అవిరామ ప్రయత్నాల ఫలితమే టెలిఫోన్ ఆవిష్కరణ. గ్రాహంబెల్ సలహాతో అంధులకు విద్య నేర్పే "పెర్కిన్స్ ఇన్‌స్టిట్యూట్" యాజమాన్యాన్ని (బోస్టన్) కెల్లర్ తండ్రి అభ్యర్థించాడు. హెలెన్ కెల్లర్‌కు చదువు చెప్పేందుకు అధ్యాపకురాలిని ఒప్పించి ఇంటి దగ్గరే విద్య నేర్పేందుకు పంపమని అభ్యర్థించారు. పెర్కిన్స్ ఇన్‌స్టిట్యూట్‌లో ప్రపంచంలోకెల్లా మొదటిసారిగా బధిరులు, అంధులు మాట్లాడుకోవడం, రాయడం నేర్చుకున్న మొదటి వ్యక్తి లారా బ్రిడ్జియన్. పెర్కిన్స్ స్కూల్ ఫర్ ది బ్లైండ్‌లో హెలెన్ కెల్లర్‌కు జీవితకాల ఉపాధ్యాయురాలిగా అన్నె సలీవాన్‌ను నియమితురాలయ్యారు.

బాల్యంలోనే తల్లిదండ్రులను కోల్పోయి అంధుల సేవకు అంకితమైన సలీవాన్ అధ్యాపకురాలిగా నియమితమవడం ప్రపంచ వికలాంగుల చరిత్రలో ఒక మైలురాయి లాంటిది. దృష్టి లేని జీవితం వృధా అని భావించే సమాజానికి వెలుగులు నింపే క్రాంతి కిరణాలను అందించింది. జ్ఞానేంద్రియాలలో ముఖ్యమైన మూడూ లోపించిన కెల్లర్ విద్య నేర్చుకుంటారని ఎవరూ ఊహించలేదు కానీ అన్నె సలీవాన్ సాధ్యం చేశారు. బొమ్మను చేతికి ఇస్తే సూక్ష్మగ్రాహి అయిన కెల్లర్ వెంటనే ఆమె చేతి మీద 'డాల్' (బొమ్మ) అని తిరిగి రాసింది. కెల్లర్ తన జీవితంలో నేర్చుకున్న మొదటి పదమూ ఇదే. ఎ.బి.సి.డి లను చేతి మీద రాసి చూపడం ప్రారంభమైన తర్వాత కెల్లర్ అచంచలమైన ఆత్మ విశ్వాసంతో టీచర్ బోధనలను అర్థం చేసుకొని నిరంతరం సాధన చేశారు. ప్రతి వస్తువు పేరును హెలెన్ కెల్లర్ అరచేతిపై రాయడం వలన అక్షరాలను తడిమి చూసి గుర్తుపట్టేవారు. ఒకసారి కరచలనం చేస్తే ఆ స్పర్శ ద్వారా ఆ వ్యక్తిని చాలా కాలం తరువాత కూడా గుర్తుపట్టేవారు. భారతదేశం వచ్చిన సందర్భంలో ఎం.ఎస్.సుబ్బులక్ష్మి గళంలోని సంగీత మాధుర్యాన్ని, ఈమె తన చేతి వేళ్ళ ద్వారా ఆమె గొంతును తాకుతూనే నిర్ధారించగలిగారు. మనిషి నడుస్తున్నప్పుడు సహజంగా ఏర్పడే భూప్రకంపనాల తారతమ్యాలను అనుసరించి ఆ వ్యక్తి సహజ స్వభావాన్ని అంచనా వేసేవారు. ఈ తరహాలో అనేక అద్భుత మానసిక శక్తులతో ప్రపంచ దేశాలన్నిటినీ ఆకట్టుకొని, వికలాంగుల సేవా కేంద్రాలను నెలకొల్పేందుకు కృషి చేశారు. ఇవన్నీ హెలెన్ కెల్లర్ గొప్ప మేధో శక్తికి నిదర్శనాలు.

తన జీవితాన్ని అంధుల సేవకు స్వచ్ఛందంగా అర్పించుకొని 'అమెరికన్ ఫౌండేషన్ ఫర్ ద బ్లైండ్' సంస్థను స్థాపించి, దాని నిధి సేకరణకు ప్రపంచ వ్యాప్తంగా పర్యటించారు. సమావేశాలు, సదస్సులను నిర్వహించారు. భారీ స్థాయిలో నిధులు సేకరించి వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేశారు. వికలాంగులను దయాదాక్షిణ్యాలతో పోషించటం కాదని వారు స్వశక్తితో నిలబడేందుకు అవకాశాలు కల్పించి వారిలో ఆత్మవిశ్వాసం, మనో నిబ్బరం కల్పించడమే పరిష్కారమని కెల్లర్ ప్రగాఢంగా విశ్వసించారు.

తన జీవితాన్ని అంధుల సేవకు స్వచ్ఛందంగా అర్పించుకొని, అమెరికన్ ఫౌండేషన్ ఫర్ ద బ్లైండ్ సంస్థను స్థాపించి, దాని నిధి సేకరణకు ప్రపంచ వ్యాప్తంగా పర్యటించారు. సమావేశాలు, సదస్సులను నిర్వహించారు. భారీ స్థాయిలో నిధులు సేకరించి వికలాంగుల సంక్షేమం కోసం కృషి చేశారు. వికలాంగులను దయాదాక్షిణ్యాలతో పోషించటం కాదని వారు స్వశక్తితో నిలబడేందుకు అవకాశాలు కల్పించి వారిలో ఆత్మవిశ్వాసం, మనో నిబ్బరం కల్పించడమే పరిష్కారమని కెల్లర్ ప్రగాఢంగా విశ్వసించారు. అంతేగాక సార్థక సేవా దృక్పథానికీ బీజం వేశారు. అమెరికా, ఇంగ్లాండ్, స్వీడన్ వంటి అనేకానేక దేశాలలో ఈమె పేరు మీద నెలకొల్పిన సేవా కేంద్రాలు నేటికీ కొనసాగుతున్నాయి. 1902లో ప్రారంభించిన రచనా వ్యాసంగాన్ని, జీవిత పర్యంతం కొనసాగించారు. 'ద స్టోరీ ఆఫ్ ద డార్క్‌నెస్' అనంతరం 'మై రెలిజియన్, ద వరల్డ్ ఐ లివ్ ఇన్, అవుట్ ఆఫ్ ద డార్క్‌నెస్, ద ఓపెన్ డోర్, ద సాంగ్ ఆఫ్ ద స్టోరీ వెల్...' మొదలైన రచనలను వెలువరించారు. ఈమె జీవిత కథను ఆధారం చేసుకుని పలువురు డాక్యుమెంటరీ చిత్రాలు రూపొందించారు. ఆస్కార్ అవార్డు (1955) కూడా లభించింది.

అమెరికా దేశపు అత్యున్నత అవార్డు "ద ప్రెసిడెన్షియల్ మెడల్ ఆఫ్ ఫ్రీడమ్", పిలిప్పీన్స్ దేశపు "గోల్డెన్ హార్ట్" అవార్డు, లెబనాన్ దేశపు "ఆర్డర్ ఆఫ్ క్రాస్" అవార్డు, జపాన్ ప్రభుత్వం వారి "సీక్రెట్ ట్రెజర్" అవార్డు పొందారు హెలెన్ కెల్లర్. బ్రెజిల్ దేశపు ఆర్డర్ ఆఫ్ క్రాస్ అవార్డు అందుకున్నారు. ప్రపంచంలోని పలు ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాలలో డాక్టరేట్లు పొందారు. ఫ్రెంచ్ జాతీయ వికలాంగుల సంస్థ గౌరవ సభ్యురాలిగా కొనసాగారు. హెలెన్ కెల్లర్ జీవితాంతం తన శక్తి సామర్థ్యాలను వికలాంగులు, మహిళల అభివృద్ధి కోసం అంకితం చేశారు. మహిళలు, వికలాంగుల హక్కుల పరిరక్షణ కోసం, కార్మికులు వారి హక్కులు, మెరుగైన సౌకర్యాల సాధన కోసం చేస్తున్న పోరాటాలలో పాల్గొంటూ 'అమెరికన్ సివిల్ లిబర్టీస్ యూనియన్' స్థాపించడంలో ముందు భాగాన నిలిచారు. శ్వేత జాతీయుల ఆధిపత్యం, హత్యలకు వ్యతిరేకంగా పని చేస్తున్న 'నేషనల్ అసోసియేషన్ ఫర్ ది అడ్వాన్స్‌మెంట్ ఆఫ్ కలర్డ్ పీపుల్' సంస్థలకు అండగా నిలిచారు.

- ఎం. అడివయ్య,
ఎన్.పి.ఆర్.డి జాతీయ ఉపాధ్యక్షులు.

జనవాక్యం

ప్రమాదకరంగా అతిసార

కొద్ది రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా అతిసార వ్యాధి (డయేరియా) ప్రమాద ఘంటికలు మోగిస్తున్నది. తాగునీటి పైపుల లీకేజీ, తాగునీటి బావుల పక్కన చెత్త, చెదారం పేరుకు పోవడం, తాగునీటిని సరఫరా చేసే ట్యాంకులను సకాలంలో శుభ్రం చేయకపోవడం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పారిశుధ్యం విషయంలో వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, గ్రామ పంచాయితీ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధాసక్తులు కనబరచకపోవడం వంటివి ఇందుకు ప్రధాన కారణాలు. అతిసార వ్యాధి ధాటికి రాష్ట్ర వ్యాప్తంగా పలు ప్రాంతాల్లో పలువురు మృత్యువాత పడుతున్నారు. అంతేకాదు. ఏజెన్సీ గ్రామాలలోని కొన్ని ప్రాంతాలలో శానిటేషన్ మెరుగుదలకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు గాని, గ్రామ పంచాయితీ సిబ్బంది గాని యుద్ధ ప్రాతిపదికన ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్ల ఈ అతిసార వ్యాధి చాప కింద నీరులా విస్తరిస్తోంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ అతిసార వ్యాధిని నియంత్రించే విషయంలో ఏ మాత్రం అలసత్వానికి తావు ఇవ్వకుండా చర్యలు చేపట్టాలి. వైద్య, ఆరోగ్య, గ్రామ పంచాయితీ శాఖ అధికారులు అతిసార వ్యాధి మరింతగా ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, వాటి నియంత్రణకు అవలంభించాల్సిన తక్షణ చర్యలపై దిశా నిర్దేశం చేసేలా ప్రత్యేక హుకుం జారీచేయాలి. గ్రామాలలోని ప్రజలు సైతం ఈ అతిసార వ్యాధి నివారణకు తమ వంతుగా చిత్తశుద్ధితో పారిశుధ్యం, శుచి, పరిశుభ్రతలను పాటించాలి. పరిశుభ్రమైన నీరును మనమంతా సేవిద్దాం. అతిసార (డయేరియా) వ్యాధిని తరిమి కొట్టి మన ఆరోగ్యాన్ని అత్యంత సురక్షితంగా కాపాడుకుందాం.

- బుగ్గన మధుసూదనరెడ్డి,
బేతంచెర్ల,
నంద్యాల జిల్లా.

మీ రచనలను పంపాల్సిన మెయిల్ :
editpageps@gmail.com

విశాఖ ఉక్కు ఆస్తులు అమ్ముకునేందుకు అనుమతించండి

- హైకోర్టును కోరిన విశాఖ ఉక్కు యాజమాన్యం

ప్రజాశక్తి-అమరావతి

విశాఖ ఉక్కు పరిశ్రమ భూములు, ఆస్తుల అమ్మకాల విషయంలో స్టేటస్‌కో కొనసాగించాలన్న గత ఉత్తర్వులను సవరించాలని ఆ సంస్థ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ వచ్చే మంగళవారానికి వాయిదా పడింది. విశాఖ ఉక్కు ఆస్తుల విక్రయం విషయంలో యథాతథస్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని గతంలో హైకోర్టు ఆదేశించింది. దీనిని సవరించాలని విశాఖ ఉక్కు యాజమాన్యం (ఆర్ఐఎన్ఎల్) మంగళవారం హైకోర్టును కోరింది. ఆర్ఎన్ఎల్ దాఖలు చేసిన అనుబంధ పిటిషన్‌పై కౌంటర్లు దాఖలు చేయాలని పిటిషనర్లందరినీ హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు జస్టిస్ ఉప్మాక దుర్గా ప్రసాదరావు, జస్టిస్ జగడం సుమతితో కూడిన ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది.

విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిమిత్తం కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ మాజీ ఐపిఎస్ అధికారి లక్ష్మీనారాయణ, ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులు కెఎ పాల్, సువర్ణరాజు విడివిడిగా పిల్స్ వేశారు. వీటి విచారణ వచ్చే నెల రెండుకు వాయిదా పడింది

వాసుదేవరెడ్డి కేసు నుంచి తప్పుకున్న న్యాయమూర్తి

ఎపి రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎపిఎస్‌బిసిఎల్)కు చెందిన ఫైళ్లు, కంప్యూటర్ పరికరాలు, ఇతర డాక్యుమెంట్లను అక్రమగా తరలించారంటూ సిఐడి పెట్టిన కేసును కొట్టేయాలంటూ ఆ సంస్థ మాజీ ఎమ్‌డి డి వాసుదేవరెడ్డి హైకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిని మంగళవారం జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి విచారణ జరిపేందుకు నిరాకరించారు. ఎవరు విచారణ చేయాలో సిజె నిర్ణయిస్తారని ప్రకటించారు. గురువారం విచారణకు వచ్చేలా చేయాలన్నారు.

మాజీ ఎజికి భద్రత కొనసాగించండి

మాజీ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్‌రెడ్డికి ఇప్పుడున్న 2ప్లస్2 భద్రతను నాలుగు వారాలపాటు కొనసాగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. విచారణను 4 వారాలకు వాయిదా వేస్తున్నామని, ఈలోగా ప్రభుత్వం కౌంటర్ వేయాలని జస్టిస్ కొనకంటి శ్రీనివాసరెడ్డి ఆదేశించారు. తనకు ఉన్న భద్రతను ప్రభుత్వం రద్దు చేయాలనే నిర్ణయం తీసుకుందని, ఆ భద్రతను కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ పొన్నవోలు పిటిషన్ వేశారు. సీనియర్ అడ్వకేట్ దేశాయ్ ప్రకాశ్ రెడ్డి వాదిస్తూ, తనకు వ్యతిరేకంగా పనిచేసిన వాళ్ల సంగతి చూస్తానని నారా లోకేష్ బాహాటంగా చెప్పారని, ఈ పరిస్థితుల్లో భద్రత రద్దు చేయరాదని అన్నారు.

మాజీ ఎంపికి లభించని ఊరట

హయగ్రీవ భూముల వ్యవహారంలో పోలీసులు తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలని కోరుతూ విశాఖ మాజీ ఎంపి, వైసిపి నేత ఎంవివి సత్యనారాయణ దాఖలు చేసిన కేసులో పోలీసులకు హైకోర్టు నోటీసులిచ్చింది. అరెస్టు నుంచి రక్షణ కల్పిస్తూ ఉత్తర్వులు ఇవ్వలేమని చెప్పింది. ముందస్తు బెయిల్ పిటిషన్ వేసుకోవాలని సూచన చేస్తూ జస్టిస్ కె శ్రీనివాసరెడ్డి ఆదేశాలిచ్చారు. హయగ్రీవ భూముల వ్యవహారంలో అరిలోవ పోలీసులు తనపై నమోదు చేసిన కేసును కొట్టేయాలంటూ ఎంవివి సత్యనారాయణ పిటిషన్ వేశారు. ఆ ఘటన జరిగిన నాలుగేళ్లకు క్రిమినల్ కేసు పెట్టారని న్యాయవాది అన్నారు. సివిల్ కేసును క్రిమినల్ కేసుగా మార్చడానికి వీల్లేదన్నారు. అరెస్టు కాకుండా ఉత్తర్వులివ్వాలని కోరగా.. అందుకు న్యాయమూర్తి నిరాకరించారు. విచారణను 2 వారాలకు వాయిదా వేశారు.

బాలికపై అత్యాచారం కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి - ముదినేపల్లి (ఏలూరు)

బాలికపై అత్యాచారానికి పాల్పడిన వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి ఎన్.మురళీకృష్ణ తెలిపారు. ముదినేపల్లి పోలీస్‌స్టేషన్‌లో మంగళవారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో నిందితుడిని హాజరు పరిచారు. డిఎస్‌పి మురళీకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఓ గ్రామంలో ఒక మహిళ భర్త చనిపోవడంతో హైదరాబాద్‌కి చెందిన ముక్కవరపు ఉదయ్ కుమార్(41)తో కొంతకాలంగా సహజీవనం చేస్తుంది. ఉదయ్‌కుమార్ హైదరాబాదు నుంచి తరచూ ఆమె వద్దకు వచ్చి వెళ్తున్నాడు. ఆమెకు పదేళ్ల కుమార్తె, ఏడేళ్ల కుమారుడు ఉన్నారు. గత నెల 19వ తేదీ అర్ధరాత్రి ఆమె కుమార్తెపై ఉదయ్ కుమార్ అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక కేకలు వేయటంతో నిద్రలేచిన ఆమె తల్లి అడ్డుకుంది. అయితే అప్పటికే ఆమెకు ఉదయ్ కుమార్ రూ.2.20 లక్షలు ఇవ్వాల్సి ఉండడంతో ఈ విషయం ఎవరికైనా చెబితే ఆ నగదు ఇవ్వనని, చంపేస్తానని బెదిరించాడు. దీంతో ఆ మహిళ ఈ విషయాన్ని గ్రామానికి చెందిన నలుగురు నాయకులకు, ఒక మహిళకు చెప్పింది. దీంతో వారు రాజీ చేసుకోవాల్సిందిగా ఆమెకు తెలిపారు.

ఈ నేపథ్యంలో ఈనెల 16వ తేదీన ఆ నలుగురు గ్రామపెద్దలు, మహిళ వచ్చి రూ.2.20 లక్షలు ఉదయ్ కుమార్ ఇచ్చేస్తాడని, కేసు ఏమి పెట్టనని తెల్ల కాగితంపై సంతకం చేయాలని కోరారు. దానికి మహిళ నిరాకరించడంతో ఆ నలుగురు వ్యక్తులు కుర్చీలతో కొట్టి గాయపరిచారు. దీంతో ఆమె ఈనెల 20వ తేదీ జరిగిన విషయంపై ముదినేపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీనిపై ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్‌పి నున్న మురళీకృష్ణ గ్రామంలో విచారించి వివరాలు సేకరించారు. అనంతరం బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఉదయ్‌కుమార్‌ను మంగళవారం అరెస్ట్ చేసి కైకలూరు కోర్టుకు హాజరు పరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు ముక్కవరపు ఉదయ్ కుమార్ ద్వారకాతిరుమల మండలం పి.కన్నాపురం గ్రామానికి చెందినవాడు. ఈ సమావేశంలో ఎస్‌డిపిఒ ఇ.శ్రీనివాసులు, కైకలూరు సిఐ కృష్ణకుమార్, ఎస్ఐ డి.వెంకట్ కుమార్ పాల్గొన్నారు.

పాఠశాలల్లో పుస్తక విక్రయాలు ఆపాలి

- శ్రీకృష్ణ స్కూల్లో ఎస్ఎఫ్ఐ ఆందోళన
- బుక్స్ సీజ్ చేసిన విద్యాశాఖాధికారులు



పాఠశాల యాజమాన్యాన్ని నిలదీస్తున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పండు

ప్రజాశక్తి- పార్వతీపురంటౌన్ (పార్వతీపురం మన్యం జిల్లా)

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పుస్తకాలు అమ్ముతున్న శ్రీకృష్ణ పాఠశాల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.రాజు, డి.పండు మాట్లాడుతూ ఏటా ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘిస్తూ విద్యార్థులను నిలువు దోపిడీ చేయడానికి ప్రయివేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పుస్తకాల అమ్మకాలు చేపడుతున్నాయన్నారు. శ్రీకృష్ణ పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్న గదులను విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గుర్తించామని తెలిపారు. ఇప్పటికే ట్యూషన్ ఫీజుల రూపంలో వేల రూపాయల్లో వసూలు చేస్తున్నారని, పుస్తకాలు, యూనిఫాంల రూపంలో అదనంగా వేలాది రూపాయలు చేస్తున్నాయని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పుస్తకాలు అమ్ముతున్న కార్పొరేట్, ప్రయివేట్ పాఠశాలలను తక్షణమే సీజ్ చేయాలని, వాటి లైసెన్స్‌లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాలల యాజమాన్యలు విద్యార్థుల ఆర్థిక స్థితిని దృష్టిలో ఉంచుకొని పుస్తకాల అమ్మకాలు ఆపాలని, లేనిపక్షంలో పుస్తకాలను అమ్ముతున్న పాఠశాలలోని రూములను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీజ్ చేయిస్తామని, పాఠశాలను లైసెన్స్ రద్దు చేసేలా పోరాడుతామని హెచ్చరించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ నాయకులు ఫిర్యాదు మేరకు డిప్యూటీ ఎంఇఒ కె.ప్రసాద్ ఘటన స్థలానికి వచ్చి శ్రీకృష్ణ పాఠశాలలో పుస్తకాలు అమ్ముతున్న గదులను సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు హెచ్.సింహాచలం, టి.అఖిల్, పట్టణ కమిటీ సభ్యులు లావణ్య, సూర్య, రవి, సంజీవ్, ఐబో పాల్గొన్నారు.

జ్యూట్‌మిల్లు మళ్లీ మూత

- రోడ్డున పడిన కార్మికులు



ప్రజాశక్తి- నెల్లిమర్ల (విజయనగరం జిల్లా)

విజయనగరం జిల్లా నెల్లిమర్లలోని జ్యూట్ మిల్లు అకారణంగా మూతబడింది. నెలలో రెండు వారాలు పనిచేస్తే మరో రెండు వారాలు ఇష్టానుసారం మూసివేసి కార్మికులను యాజమాన్యం ఇబ్బందులకు గురిచేస్తోంది. సుమారు రెండు వేల మంది పర్మినెంట్, కాంట్రాక్టు (పొడికూలి) కార్మికులు ఈ మిల్లులో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. ముడి సరుకు కొరత పేరిట యాజమాన్యం జ్యూట్ మిల్లును అక్రమంగా మూసివేసిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నెలలో రెండుమూడుసార్లు మిల్లు మూతబడడంతో కార్మిక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. గత కొన్నేళ్లుగా జ్యూట్ యాజమాన్యం తాము చెప్పిందే వేదంగా మిల్లును నడుపుతూ ఇఎస్ఐ, పిఎఫ్ వంటి కంట్రీబ్యూషన్ ప్రభుత్వానికి చెల్లించకుండా నిర్లక్ష్యం వహించినా కార్మికులు ఓపికతో పని చేస్తున్నారు. ముడిసరుకు కొరత కారణంగా మిల్లును మూసివేసినట్లు యాజమాన్యం చెబుతోంది. గత కొన్నేళ్లుగా ఇఎస్ఐ, పిఎఫ్ బకాయిల చెల్లించకుండా యాజమాన్యం నిర్లక్ష్యం చేయడంతో మిల్లులో పనిచేస్తున్న కార్మికులు, రిటైర్డు కార్మికులు పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలు పొందలేకపోతున్నారు. 2016 నుంచి గ్రాడ్యూటీ బకాయిలు కూడా జ్యూట్ యాజమాన్యం చెల్లించలేదు సరికదా చెక్కులు ఇచ్చినప్పటికీ ఖాతాలో నగదు లేకపోవడం అవి చెల్లకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వమైనా జ్యూట్ మిల్లు కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

మరిన్ని జగ్గయ్యపేటలు...?

(మొదటి పేజీ తరువాయి)

జిల్లాల్లో ఈ పరిస్థితి ఉంది.

కరోనా... నిధుల కొరత

డిసెంబర్ 2019లో తాగునీటి పనులను మళ్లీ ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఆ తరువాత కొద్ది నెలలకే కరోనా విజృంభించడంతో ఆ నిర్ణయం అమలు అరకొరే! రెండు సంవత్సరాల పాటు ఇదే పరిస్థితి కొనసాగింది. మరోవైపు నిధుల కొరత కూడా వెంటాడింది. చేసిన అరకొర పనులకు కూడా నిధులు చెల్లించలేని పరిస్థితికి రాష్ట్ర ప్రభుత్వం చేరింది. ఒప్పందంలో భాగంగా ఎఐఐబి అడ్వాన్స్‌గా విడుదల చేసిన 193.31 కోట్ల రూపాయలను కూడా ప్రాజెక్టు పనులకు చెల్లించకుండా అప్పటి ప్రభుత్వం ఇతర అవసరాలకు మళ్లించిందని, ఫలితంగా పనులు ముందుకు సాగలేదని అధికారులు అంటున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రాజెక్టుకోసం 597.77 కోట్ల రూపాయలను ఖర్చు చేశారు. ప్రస్తుతం వివిధ దశల్లో పనులు ఉన్నాయి.

ప్రాజెక్టు ఆగిపోతే....!

ఒప్పందం ప్రకారం ఈ నెలాఖరుతో ఈ పథకం ముగియనుంది. అదే జరిగితే ప్రజారోగ్యం పెను ప్రమాదంలో పడనుందని సమాచారం. పథకం అమలులో ఉన్న అన్ని పట్టణాల్లోనూ పనులు అర్థంతరంగా నిలిపోయిఉన్నాయి. అధికారులు తాత్కాలిక ఏర్పాట్లతో ఏరోజుకారోజు నీటిని సరఫరా చేస్తున్నారు. ఫలితంగా ఈ అన్ని పట్టణాల్లోనూ నీరు కాలుష్యమయ్యే ప్రమాదం పొంచి ఉంది. మరోవైపు తాత్కాలిక ఏర్పాట్లతో ఎక్కువ రోజులు నీటిని సరఫరా చేయలేమని అధికారులు అంటున్నారు. అంటే. ఈ పట్టణాలన్నింటికి నీటి కొరత పొంచి ఉంది. ఈ నేపథ్యంలో ఈ పథకం కొనసాగింపునకు అనుమతిచ్చేలా కేంద్రం పై ఒత్తిడి తీసుకురావడమే రాష్ట్ర ప్రభుత్వం ముందున్న మార్గం.

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్
డిమాండ్ నోటీసు
తేదీ: 26.06.2024, ప్రదేశం: గుంటూరు. సం/- అధీకృత అధికారి, హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్

రంగంవలస కొండల్లో ఏనుగుల సంచారం

ప్రజాశక్తి- సీతంపేట (పార్వతీపురం మన్యం జిల్లా)

పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేట మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన రంగంవలస సమీప కొండల్లో ఏనుగులు సంచరిస్తున్నాయి. దీంతో, అటవీ ఉత్పత్తులను సేకరించేందుకు, పొలాలకు వెళ్లేందుకు గిరిజనులు బిక్కుబిక్కుమంటున్నారు.

ఏనుగుల ఘీంకారాలతో రాత్రి వేళల్లో కంటిమీద కునుకు లేకుండా పోతోందని ఆందోళన చెందుతున్నారు.

నామినేటెడ్‌పై ఆశలు

- గ్రూపుల వారీగా జాబితాలు తయారీ
- తమకే ఇవ్వాలంటూ నేతల వద్ద విజ్ఞప్తులు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

కొత్త ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నామినేటెడ్ పోస్టులపై ఆశలు పెరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరలోనే నామినేటెడ్ పదవులు భర్తీ చేస్తామని ప్రకటించడంతో ఆశావహుల్లో ఉత్సాహం నెలకొంది. అప్పుడే పదవులు ఆశించే వారంతా తమతమ నాయకుల వద్దకు చేరుకుంటున్నారు. ఈసారైనా తప్పకుండా పదవులు లభించే విధంగా సిఫార్సు చేయాలని కోరుతున్నారు. ఈ ఐదేళ్లలో పార్టీ కోసం పనిచేసిన వారికి నామినేటెడ్‌లో అవకాశాలు కల్పించాలని ప్రజాప్రతినిధుల వద్దకు ఆశావహులు చేరకుంటున్నారు. తమకు కావాలంటే తమకంటూ పోటీపడుతున్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో ఇబ్బందులు పడ్డామని నేతల దృష్టికి తీసుకెళుతున్నారు. ఇటువంటి వారిని గుర్తించి నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత కల్పించాలని కోరుతున్నారు.

గ్రూపుల వారీగా జాబితాలు

తెలుగుదేశం పార్టీలో అనేక చోట్ల గ్రూపులున్నాయి. ఎన్నికల సమయంలోనూ ఈ గ్రూపులు కొనసాగాయి. కలసి పనిచేయడంతో సార్వత్రిక ఎన్నికల్లో ఆ పార్టీకి ఘన విజయం లభించింది. నామినేటెడ్ పదవులు వచ్చే సరికి ఈ గ్రూపులు మరోమారు యాక్టివ్ అయ్యాయి. తమ గ్రూపునకు సంబంధించిన వారికే నామినేటెడ్‌లో అవకాశాలు కల్పించే విధంగా చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. ఇప్పటికే కొన్ని నియోజకవర్గాల్లో తమ వర్గాలను సిద్ధం చేసుకుంటున్నారు. అనంతపురం జిల్లాలో ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో నాలుగు నియోజకవర్గాల్లో పాత నేతలుండగా, కొత్త నేతలు ఇప్పుడు ప్రజాప్రతినిధులుగా అయ్యారు. పాత, కొత్త నేతల తమతమ అనుయాయులకు నామినేటెడ్ పదవులు దక్కించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

వైసిపి తరహాలో భర్తీ చేస్తారా ?

గతంలో వైసిపి ప్రభుత్వ హయాంలో నామినేటెడ్ పదవులు పెద్దఎత్తునే జిల్లాకు వచ్చాయి. రాష్ట్ర స్థాయి పోస్టులు కూడా వచ్చాయి. అయితే అదే స్థాయిలో తెలుగుదేశం పార్టీ కూడా పదవులు ఇస్తుందా? లేదా? అన్న సందిగ్ధత తెలుగుదేశం శ్రేణుల్లోనూ నెలకొంది. ఎందుకంటే అంతకు మునుపు 2014 సమయంలో అనేక పోస్టులు భర్తీ చేయలేదన్న అంతృప్తి ఉంది. ఈసారి అందుకు భిన్నంగా నామినేటెడ్ పోస్టుల భర్తీని సంపూర్ణంగా చేపడతారన్న ఆశాభావం కూడా వ్యక్తమవుతోంది. ఇప్పటికే వైసిపి నామినేటెడ్ పోస్టుల్లోనున్న వారందరూ రాజీనామాలు చేశారు. ఈ ఖాళీ స్థానాలను త్వరలో భర్తీ చేయనున్నారు. వీటి కోసం తెలుగుదేశం నేతలు భారీగానే ఆశలు పెట్టుకున్నారు.

మేఘాలయ సిఎంను కలిసిన కేంద్రమంత్రి కింజరాపు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు మేఘాలయ ముఖ్యమంత్రి కొన్రాడ్ సంగ్మాను మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు.

ఆయన నివాసంలో కలిసి మేఘాలయలో పౌర విమానయాన సేవలను అభివృద్ధి చేసేందుకు అనువైన పరిస్థితులపై చర్చించారు. ఈశాన్య రాష్ట్రాల్లో పౌర విమానయాన సేవలను మరింతగా విస్తృపరుస్తామని హామీ ఇచ్చారు.

కౌలు రైతులకు కష్టాలు తప్పవా?

- సిసిఆర్ కార్డుల జారీలో తప్పని జాప్యం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

కౌలు రైతులకు ఈ ఏడాదీ కష్టాలు తప్పేలా కనిపించట్లేదు. నేటికీ సగం మందికి కూడా కౌలుదారు కార్డులు అందలేదు. ఫలితంగా వారు ప్రభుత్వం అందించే ప్రయోజనాలకు దూరమవుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఐదున్నర లక్షల మందికి పైగా వరి రైతులుండగా వీరిలో మూడున్నర లక్షల మందికి పైనే కౌలు రైతులున్నారు. సాధారణ రైతుల మాదిరిగా రుణాలు, రాయితీలు, వడ్డీ మాఫీ పథకాలు, పంటల నష్టపరిహారం వంటి ప్రభుత్వ ప్రయోజనాలు వీరికి సక్రమంగా అందడం లేదు.

సిసిఆర్‌సి కార్డుల జారీలో జాప్యం

కౌలు రైతులను గుర్తించేందుకు ప్రభుత్వం క్రాప్ కల్టివేటర్ రైట్స్ కార్డు (సిసిఆర్‌సి) పత్రాలు ప్రతి యేటా జారీ చేస్తుంది. వీటి గడువు 11 నెలల్లో ముగుస్తుంది. మళ్లీ భూ యజమాని అనుమతితో కార్డును రెన్యూవల్ చేయించుకోవాల్సి ఉంటుంది.

ఈ ప్రక్రియ నత్తనడకన నడుస్తుండటంతో ఆగస్టు, సెప్టెంబర్ వరకూ కార్డులు అందే పరిస్థితి కనిపించడం లేదు. మూడు జిల్లాల్లో మూడున్నర లక్షల మంది కౌలు రైతులు ఉంటారని అంచనా. కాకినాడ జిల్లాలో 57 వేల కార్డులను అందించాలని లక్ష్యంగా నిర్దేశించగా..సుమారు 46 వేల మందికి రూ.190 కోట్లు పంట రుణాలు ఇవ్వాలని నిర్ణయించారు.

అయితే ఇప్పటి వరకు కేవలం 450 మందికి మాత్రమే కార్డులు అందజేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 77 వేలు కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకున్నప్పటికీ ఇప్పటి వరకు ఒక్క కార్డు కూడా జారీ చేయలేదు. అలాగే తూర్పు గోదావరి జిల్లాలో 1.09 లక్షలు కార్డులు ఇవ్వాలని లక్ష్యంగా తీసుకోగా ఇప్పటి వరకు కేవలం 1300 మాత్రమే కార్డులు ఇచ్చారు. ప్రభుత్వం కౌలు రైతులకు కచ్చితంగా న్యాయం చెయ్యాలనుకుంటే భూ యజమాని ఒప్పంద పత్రం తీసుకునే బాధ్యతను రాష్ట్రప్రభుత్వమే తీసుకోవాలి. ప్రభుత్వం ఇప్పటికైనా క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి శాస్త్రీయమైన ఆధారాలతో వాస్తవ సాగు దారులకు కేటాయించిన రాయితీలు పూర్తిగా చేరితేనే ప్రభుత్వం లక్ష్యం నెరవేరుతుంది.

గోదావరి డెల్టాకు అదనంగా నీరు విడుదల

ప్రజాశక్తి-సీలేరు

జలవనరుల శాఖ అధికారులు విన్నపం మేరకు సీలేరు కాంప్లెక్స్ పరిధి డొంకరాయి జలాశయం నుంచి గోదావరి డెల్టా రబీ పంటలకు అదనంగా 2000 క్యూసెక్కుల నీటిని సోమవారం సాయంత్రం నుంచి విడుదల చేస్తున్నట్లు ఎపి జెన్కో ఎస్ఇ సివిల్ కెకెవి.ప్రశాంత్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ వాస్తవానికి డొంకరాయి జల విద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి అనంతరం పవర్ కెనాల్ ద్వారా 4000 క్యూసెక్కులు నీరు గోదావరి డెల్టాకు వెళుతుండగా, అదనంగా రబీ పంటకు నీరు విడుదల చేయాలని జల వనరుల శాఖ అధికారులు కోరారని తెలిపారు. ఈ మేరకు జెన్కో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం సాయంత్రం నుంచి నీటి విడుదల చేస్తున్నట్లు చెప్పారు. మూడు రోజులపాటు డొంకరాయి నుంచి 2000 క్యూసెక్కులు చొప్పున నీటిని విడుదల చేస్తామని, తరువాత రెండు రోజులు 1500 క్యూసెక్కులు చొప్పున విడుదల చేస్తామని తెలిపారు. ప్రస్తుతం బలిమెల జలాశయంలో ఎపి వాటాతో పాటు డొంకరాయి జలాశయంలో కలిపి 12.5 టిఎంసిల నీటి నిల్వలు ఉన్నాయని ఎస్ఇ వెల్లడించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) మునుకుట్ల లక్ష్మీ మాలతి, డోర్ నెం. 23-14-17, గడియారం వారి వీధి, సత్యనారాయణపురం, విజయవాడ - 520011. **2) మునుకుట్ల సాయి ప్రకాశ్,** డోర్ నెం. 23-14-17, గడియారం వారి వీధి, సత్యనారాయణపురం, విజయవాడ - 520011. **3) మునుకుట్ల లక్ష్మీ మాలతి,** హెచ్.నెం. 20-4/1-43ఇ/1ఎఫ్-210, ఫ్లాట్ నెం. 210, ఫస్ట్ ఫ్లోర్, పద్మావతి ఎన్‌క్లేవ్, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ దగ్గర, కొత్త రాజరాజేశ్వరి పేట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520015. **4) మునుకుట్ల సాయి ప్రకాశ్,** హెచ్.నెం. 20-4/1-43ఇ/1ఎఫ్-210, ఫ్లాట్ నెం. 210, ఫస్ట్ ఫ్లోర్, పద్మావతి ఎన్‌క్లేవ్, అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ దగ్గర, కొత్త రాజరాజేశ్వరి పేట, విజయవాడ, ఎన్‌టిఆర్ జిల్లా - 520015.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి మునుకుట్ల లక్ష్మీ మాలతి గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 24-05-2022** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 28-11-2022న** అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎ.ఆర్.బి. బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 24-05-2022** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

1. తనఖా పెట్టబడిన స్థిరాస్తి వివరాలు క్రింద తెలుపబడ్డాయి :
ఎన్‌టిఆర్ జిల్లా - 520015, విజయవాడ, కొత్త రాజరాజేశ్వరిపేట, అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ దగ్గర, హెచ్.నెం. 20-4/1-43ఇ/1ఎఫ్-210 వద్ద పద్మావతి ఎన్‌క్లేవ్ నందు మొదటి అంతస్తులోని ఫ్లాట్ నెం. 210కి చెందిన ఆర్‌సిసి రూఫ్డ్ నివాస ఫ్లాట్. **హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం. 209, **దక్షిణం :** లిఫ్ట్ & శూన్యాకాశము, **తూర్పు :** డొంక, **పడమర :** శూన్యాకాశము.

తేది : 20-06-2024 — సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ — యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఎపి - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా అబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ స్నేహ ఆగ్రో ఇండస్ట్రీస్, ప్రొ॥ దుగ్గెంపూడి మల్లిఖార్జునరెడ్డి, తండ్రి : శివ రామిరెడ్డి, డి.నెం. 11-10, చల్లావారిపాలెం గ్రామం, అంకిరెడ్డిపాలెం శివారు, గుంటూరు జిల్లా. **2) శ్రీ దుగ్గెంపూడి మల్లిఖార్జునరెడ్డి,** తండ్రి : శివ రామిరెడ్డి, డి.నెం. 11-10, చల్లావారిపాలెం గ్రామం, అంకిరెడ్డిపాలెం శివారు, గుంటూరు జిల్లా. **3) శ్రీ శిరసాని వీర రాఘవయ్య,** తండ్రి : రఘురామయ్య, డి.నెం. 10-78, చల్లావారిపాలెం గ్రామం, అంకిరెడ్డిపాలెం శివారు, గుంటూరు జిల్లా.

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ దుగ్గెంపూడి మల్లిఖార్జునరెడ్డి గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-11-2017** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 03-02-2018న** అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎ.ఆర్.బి. బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 02-11-2017** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించిగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

తనఖాపెట్టబడిన స్థిరాస్తి వివరాలు క్రింద తెలుపబడ్డాయి : **ఆస్తి నెం. 1 :** గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ డిస్ట్రిక్ట్, పొత్తూరు గ్రామం, ఓబులనాయుడుపాలెం గ్రామ పంచాయితీ, డి.నెం. 509/2, ప్లాట్ నెంబర్లు 26, 27, 28 వద్ద 450 చ॥గ॥లు (మొత్తం ఎకరా 3.07 సెంట్లు) విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలము. (సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 8934/2015, తేది : 29-10-2015) **హద్దులు : తూర్పు :** 30 అ॥ వెడల్పు రోడ్డు, **దక్షిణం :** ప్లాట్ నెం. 29 కి చెందిన స్థలము, **పడమర :** ప్లాట్ నెం. 15, 16, 17కి చెందిన స్థలము, **ఉత్తరం :** ప్లాట్ నెం. 25కి చెందిన స్థలము,

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీమతి నందెపు సుభాషిణి గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 10-10-2019** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 27-02-2020**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

ఆస్తిని స్వాధీన పరచుకున్న తర్వాత కూడా, మీరు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, **ఎ.ఆర్.బి. బ్రాంచి** కు చెల్లించవలసిన బకాయి మొత్తమును మీరు చెల్లించలేదు. అందువలన, ఈ నోటీసు తేదీ నుండి 30 దినములు తర్వాత దిగువ తెలిపిన ఆస్తిని ఇ-వేలం ద్వారా విక్రయించవలసిన అవసరం ఏర్పడినది. విడిగా జారీచేయబడు అమ్మకం ప్రకటన ద్వారా, వేలం తేదీ మరియు సమయం మరియు సర్వీసు ప్రొవైడర్ వివరములు తెలియచేయ బడతాయి మరియు హెచ్చు ధర ఆఫర్ చేసిన వ్యక్తికి ఆస్తి విక్రయించబడుతుంది.

కాబట్టి, ఆస్తుల లావాదేవీలు చేస్తున్న లేదా ఇతరాత్ర ఇట్టి ఆస్తులు కొనుగోలు పట్ల ఆసక్తి గల వ్యక్తులు నుండి కొటేషన్లు పొందుట లేదా పబ్లిక్ నుండి టెండర్లు కోరుట ద్వారా లేదా బహిరంగ వేలం నిర్వహించుట ద్వారా లేదా ప్రైవేటు ఒప్పందం ద్వారా బ్యాంక్ ఆమోదయోగ్యమైన నిబంధనలు మరియు షరతులకు లోబడి ఆస్తి విక్రయించవచ్చును.

మీరు ప్రైవేటు అమ్మకం ద్వారా లేదా కొటేషన్ పొందడం ద్వారా ఆస్తిని ఎవరికైనా విక్రయించే ప్రతిపాదనలను కలిగి ఉన్నట్లుయితే, ఈ నోటీసు అందిన తేది నుండి 7 రోజులలోపుగా దానిని బ్యాంక్‌కు తెలియజేయగలరు. విఫలమైనచో, మీకు అలాంటి ప్రతిపాదన ఏమీ లేదని పైన సూచించిన ప్రకారం ఇ-వేలం ద్వారా ఆస్తి విక్రయం చేయుటకు బ్యాంక్ తదుపరి ప్రక్రియ కొనసాగిస్తుంది.

ఇ-వేలం ప్రకటన ప్రచురణ తేదీన లేదా ఆలోగా బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 10-10-2019** నందు సూచించిన పూర్తి మొత్తంతో పాటు చెల్లించు తేదీ వరకు అందుపై తదుపరి వడ్డీ మరియు అప్పటివరకు సంభవించిన ఖర్చులు మరియు వ్యయాలు చెల్లించి ఆస్తిని విడిపించుకోవచ్చునని దయచేసి మీరు గమనించగలరు. ఇట్టి విషయంలో షెడ్యూలులో తెలిపిన ఆస్తి అమ్మకానికి తదుపరి వేలం ఉండదు.

షెడ్యూల్ ఆస్తి

విజయవాడ - 520015, లూనా సెంటర్ దగ్గర, అజిత్‌సింగ్ నగర్, డోర్ నెం. 42-68-24, ఆర్.ఎస్.నెం. 17 పార్ట్, ఫ్లాట్ నెం. 413 కి చెందిన 133.33 చ॥గ॥ల విస్తీర్ణంలోని నివాస భూమి & బిల్డింగ్ (జిఎఫ్+2). ఫ్లాట్‌కి **హద్దులు : తూర్పు :** ఫ్లాట్ నెం. 412కి చెందిన ఆస్తి, **పడమర :** ఫ్లాట్ నెం. 414కి చెందిన ఆస్తి, **దక్షిణం :** రోడ్డు, **ఉత్తరం :** ఫ్లాట్ నెం. 396కి చెందిన ఆస్తి,

తేది : 20-06-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా ఆబ్లిగెంట్ (లు) : 1) మెస్సర్స్ శ్రీరాజ్ ఎంటర్‌ప్రైజెస్, ప్రొప్రయిటర్ : మేడా వెంకట రాజేంద్రప్రసాద్, తండ్రి : సత్యనారాయణ, మెయిన్ షాపు నెం. 142, వస్త్రలత కాంప్లెక్స్, వన్‌టౌన్, విజయవాడ - 520001. **2) మేడా వెంకట రాజేంద్రప్రసాద్,** తండ్రి : సత్యనారాయణ, ఫ్లాట్ నెం. ఎఫ్-1, గ్రౌండ్ ఫ్లోర్, కార్తికేయ రెసిడెన్సీ, సిద్ధార్థ టెక్నికల్ నగర్, పటమట, విజయవాడ. **3) శ్రీ గుండవరపు సాయి శ్రీనివాస్,** తండ్రి : జి. వెంకటేశ్వర్లు, డి.నెం. 2-87, నెప్పల్లి గ్రామం, కంకిపాడు మండలం, కృష్ణా జిల్లా - 521245

విషయం: సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఎ.ఆర్.బి. బ్రాంచి వారికి శ్రీ గుండవరపు సాయి శ్రీనివాస్ గారి బకాయి వసూలు కొరకు మీకు చెందిన ఆస్తి అమ్మకం.

చట్టం 13(2) విభాగం పరిధిలో నేను / బ్యాంక్ డిమాండ్ నోటీసు **తేది. 07-04-2021** ద్వారా మీకు డిమాండ్ పంపినప్పటికీ మీరు బ్యాంకుకు చెల్లించవలసిన బకాయి మొత్తం చెల్లించుటలో మీరు విఫలమైనారు.

పైన చెప్పిన చట్టం పరిధిలో సంక్రమించిన అధికారాలతో ఈ దిగువ తెలిపిన ఆస్తిని **తేది. 26-08-2021**న అధీకృత అధికారి స్వాధీన పరచుకున్నారు.

[illegible]

షెడ్యూల్ ఆస్తి

కృష్ణా జిల్లా - 521245, కంకిపాడు మండలం, నెప్పల్లి గ్రామం, [illegible]

తేది : 20-06-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

[illegible]

తేది : 20-06-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

ఋణగ్రహీత (లు) / కో అప్లికెంట్ (లు) / తనఖాదారు (లు) / హామీదారు (లు) / సహా ఆబ్లిగెంట్ (లు) : 1) శ్రీ లక్ష్మి ఏజెన్సీస్, పార్టనర్స్ : ఎస్.నరసింహారావు & బి. సుధాకర్, [illegible]

షెడ్యూల్ ఆస్తి

[illegible]

తేది : 20-06-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా — భారత ప్రభుత్వ రంగ సంస్థ
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ. 4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

అమ్మకం గురించి ఋణగ్రహీతకు తెలియపరచు ప్రకటన (30 రోజుల ప్రకటన)
(RULE 6 (2) / RULE 8(6) OF SECURITY INTEREST (ENFORCEMENT) RULES 2002)

[illegible]

షెడ్యూల్ ఆస్తి

[illegible]

తేది : 31-05-2024 సం/- అధీకృత అధికారి
ప్రదేశం : విజయవాడ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

మంత్రులూ ఆదాయ పన్ను చెల్లించాల్సిందే

- మధ్యప్రదేశ్ క్యాబినెట్ నిర్ణయం

భోపాల్ : మధ్యప్రదేశ్ రాష్ట్ర మంత్రులు ఇక నుంచి తమ జీతాలు, అలవెన్సులపై ఆదాయ పన్నును వారే స్వయంగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మేరకు రాష్ట్ర క్యాబినెట్ మంగళవారం నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర మంత్రుల జీతాలు, అలవెన్సులపై రాష్ట్ర ప్రభుత్వం ఆదాయపు పన్ను చెల్లించే 1972 నిబంధనను రద్దు చేస్తూ క్యాబినెట్ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. క్యాబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనను ముఖ్యమంత్రే చేశారని రాష్ట్ర పట్టణ పరిపాలన శాఖ మంత్రి కైలాష్ విజయవర్గీయ మీడియాకు వెల్లడించారు. ఈ ప్రతిపాదనకు క్యాబినెట్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని చెప్పారు.

పూణే కారు ప్రమాదంలో మైనర్ విడుదల

- హైకోర్టు తీర్పు

ముంబయి : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పూణే పోర్షే కారు ప్రమాదం కేసులో మైనర్ నిందితుడ్ని విడుదల చేస్తూ బాంబే హైకోర్టు మంగళవారం తీర్పు చెప్పింది. ఈ కారు ప్రమాదం కేసు తీవ్రమైనదైనప్పటికీ చట్ట ప్రకారం నిబంధనలు పాటించవల్సిందేనని స్పష్టం చేసింది. మైనర్ నిందితుడికి జువెనల్ జస్టిస్ బోర్డు (జెజెబి) విధించిన రిమాండ్ ఉత్తర్వులు చట్ట వ్యతిరేకమని పేర్కొంటూ వాటిని హైకోర్టు పక్కనపెట్టింది. మైనర్ నిందితుడిని తక్షణమే విడుదల చేయాలని జస్టిస్ భారతి డాంగ్రే, మంజూష దేశ్‌పాండేలతో కూడిన డివిజన్ బెంచ్ తీర్పు చెప్పింది. నిందితుడిని అబ్జర్వేషన్ హోమ్ నుంచి విడుదల చేయాలని అతడి బంధువు దాఖలు చేసిన పిటీషన్‌ను విచారిస్తూ ధర్మాసనం ఈ తీర్పు చెప్పింది. మే 19 అర్ధరాత్రి మైనర్ నిందితుడు ఖరీదైన పోర్షే కారును వేగంగా, నిర్లక్ష్యంగా నడపడంతో ఇద్దరు యువకులు మరణించారు. ఈ ప్రమాదానికి ముందు నిందితుడు బార్‌లో తన స్నేహితులతో కలిసి మద్యం సేవించినట్లు సిసిటివి ఫుటేజీలో వెల్లడైంది.

మహా ఘటబంధన్ పాలనలోని రూ. 826 కోట్ల ఒప్పందాలు రద్దు

పాట్నా : బీహార్‌లోని బిజెపి, జెడి(యు)లతో కూడిన ఎన్‌డిఎ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలోని గత ప్రభుత్వం మహా ఘటబంధన్ పాలనలో కుదుర్చుకున్న రూ.826 కోట్ల విలువైన 350 ఒప్పందాలను రద్దు చేసింది. పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ (పిహెచ్ఇడి)లో కుదిర్చిన ఈ ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ వీటిని రద్దు చేసింది. శాఖా పరమైన విచారణకు ఆదేశించింది. ఈ వివరాలను పిహెచ్ఇడి మంత్రి నీరజ్‌కుమార్ సింగ్ మంగళవారం విలేకరులకు వెల్లడించారు. మహా ఘటబంధన్ ప్రభుత్వంలో జెడి(యు) భాగస్వామ్య పార్టీగా ఉన్న సంగతి తెలిసిందే. ఈ కూటమి నుంచి బయటకు వచ్చిన నితీష్‌కుమార్ బిజెపితో జత కట్టి మళ్లీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఒప్పందాలను రద్దు చేయడంపై ఆర్‌జెడి తీవ్రంగా స్పందించింది. తమ పార్టీ నాయకులు తేజస్వీ యాదవ్‌కు ఉన్న ప్రజాదరణ చూసి ఎన్‌డిఎ ప్రభుత్వం భయపడుతోందని ఆర్‌జెడి నాయకులు మృత్యుంజయ్ తివారీ అన్నారు. ఎలాంటి విచారణకైనా తమ పార్టీ సిద్ధమని, ఇటువంటి రాజకీయాలకు భయపడేది లేదని స్పష్టం చేశారు.

రాజ్యాంగ ప్రతులతో ప్రతిపక్ష ఎంపీల ప్రమాణం

ప్రజాశక్తి-న్యూఢిల్లీ బ్యూరో

ప్రతిపక్ష ఇండియా ఫోరం సభ్యులు రాజ్యాంగ ప్రతులను చేబూని ఎంపిలుగా ప్రమాణ స్వీకారం చేశారు. పార్లమెంటు సమావేశాల్లో రెండో రోజు మంగళవారం కూడా సభ్యుల ప్రమాణ స్వీకారం కొనసాగింది. మంగళవారం లోక్‌సభ ప్రారంభమైన వెంటనే ప్రొటెం స్పీకరు భర్తృహరి మెహతాబ్ ఎన్నికైన సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. మధ్య మధ్యలో ప్యానెల్ సభ్యులు రాధామోహన్ సింగ్ ప్రమాణ స్వీకారం చేయించారు. మంగళవారం రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్, సుప్రియా సూలే, కనిమొళి వంటి సీనియర్ నేతలు ప్రమాణ స్వీకారం చేశారు.


ప్రమాణ స్వీకారం చేస్తున్న సిపిఎం ఎంపిలు అమ్రారామ్, ఆర్ సచ్చితానందం, ఎస్ వెంకటేశన్


ప్రమాణ స్వీకారం చేస్తున్న రాహుల్ గాంధీ, అఖిలేష్ యాదవ్

జై జవాన్ జైకిసాన్ అంటూ అమ్రారామ్ నినాదం

రాజస్థాన్‌లోని సికార్ నుంచి ఎంపీగా గెలిచిన సిపిఎం నేత అమ్రారామ్ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని హిందీలో ప్రమాణ స్వీకారం చేశారు. సికార్ లోక్‌సభ నియోజకవర్గంలో ఆయన తన సమీప ప్రత్యర్థి బిజెపికి చెందిన అభ్యర్థిని 70వేలకు పైగా ఓట్ల తేడాతో ఓడించారు. ప్రమాణ స్వీకారం అనంతరం బిజెపి ఎంపీలు జై శ్రీరాం, జై జగన్నాథ్ అంటూ నినాదాలు చేయగా,.. రాజ్యాంగంపై ప్రమాణం చేసిన రైతు నాయకుడు అమ్రారామ్ మాత్రం' జై జవాన్ జై కిసాన్ 'అంటూ నినాదాలు చేశారు. ఆయన చేత ప్రొటెం స్పీకర్ ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకారానికి ఆయన సోమవారం ట్రాక్టర్‌తో ఢిల్లీలో ప్రవేశించారు. ఆందోళన చేస్తున్న రైతులను ఢిల్లీలో అడుగుపెట్టేందుకు మోడీ ప్రభుత్వం అనుమతించలేదు. ఈ రోజు ఒక రైతు తన ట్రాక్టర్‌తో ఢిల్లీకి రావడమే కాదు, పార్లమెంటులో అడుగుపెట్టాడు. సికార్‌లో చాలా కాలంగా ఆలిండియా కిసాన్ సభ ఆధ్వర్యాన మిలిటెంట్ ఉద్యమాలు నడిచాయి.

సిపిఎం సభ్యుల ప్రమాణ స్వీకారం

సిపిఎం సభ్యులు రాజ్యాంగ ప్రతులను పట్టుకుని ప్రమాణ స్వీకారం చేశారు. కేరళలోని అలత్తూరు నుంచి గెలుపొందిన కె రాధాకృష్ణన్ మలయాళంలోనూ, తమిళనాడులోని మధురై నుంచి గెలుపొందిన ఎస్ వెంకటేశన్, దిండిగల్ నుంచి గెలుపొందిన ఆర్ సచ్చితానందం తమిళంలో ప్రమాణ స్వీకారం చేశారు. తిరుప్పూర్ నుంచి సిపిఐ తరపున గెలిచిన కె.సుబ్బరాయన్ తమిళంలో ప్రమాణ స్వీకారం చేశారు. సిపిఐ (ఎంఎల్) తరపున బీహార్‌లోని కరకట్, అర్రా నుంచి ఎన్నికైన రాజారామ్ సింగ్, సుదామప్రసాద్ హిందీలో ప్రమాణం చేశారు.

తమిళ ఎంపి తెలుగులో ప్రమాణ స్వీకారం

లోక్‌సభలో ఎంపిలు తమ మాతృభాషల్లో ప్రమాణం చేశారు. తమిళనాడులోని కృష్ణగిరి లోక్‌సభ నియోజకవర్గం నుంచి గెలుపొందిన కాంగ్రెస్ ఎంపి కె గోపినాథ్ తమిళంలో కాకుండా తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా రాజ్యాంగ ప్రతిని ఓ చేత్తో పట్టుకుని తెలుగులో ప్రమాణం చేశారు. చివరిలో మాత్రం 'జై తమిళనాడు' అంటూ తమిళంలో నినదించారు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది. తెలంగాణకు చెందిన 17 మంది సభ్యుల్లో కేంద్ర మంత్రులు జి కిషన్ రెడ్డి, బండి సంజయ్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయగా, మంగళవారం 15 మంది సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

700 మంది... 300 కోట్లు టార్గెట్

- 24 ఏళ్లలో నీట్ సహా అనేక ప్రశ్నాపత్రాలు లీక్ చేశా
- జైలు.. బెయిల్.. వ్యాపారం.. అంతా రొటీన్
- 'ఇండియా టుడే' స్టింగ్ ఆపరేషన్‌లో బయటపడిన బిజేందర్ బాగోతం

న్యూఢిల్లీ : నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ కుంభకోణంపై 'ఇండియా టుడే' పత్రికకు చెందిన ప్రత్యేక బృందం జరిపిన స్టింగ్ ఆపరేషన్‌లో అనేక విస్తుపోయే విషయాలు బయటపడ్డాయి. ఈ నెట్‌వర్క్‌లో కీలక సభ్యుడైన బిజేందర్ గుప్తా గత 24 సంవత్సరాల కాలంలో అనేక ప్రశ్నాపత్రాలు లీక్ చేశాడు. ఇప్పటికి రెండుసార్లు అరెస్టయినప్పటికీ పోలీసుల నుండి తప్పించుకున్నాడు. నీట్ - యుజి పేపర్ లీక్ అవుతుందని మార్చిలోనే అతను చెప్పినట్లుగా ఓ వీడియో ఇప్పుడు వైరల్ అవుతోంది.


బిజేందర్

2023లో ఒడిషా స్టాఫ్ సెలక్షన్ కమిటీ (ఒఎస్ఎస్‌సి), మధ్యప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, బీహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షా పత్రాల లీకేజీలో గుప్తా ప్రమేయం ఉంది. గత ఇరవై నాలుగు సంవత్సరాలుగా తాను ఈ లీకేజీల వ్యాపారంలోనే ఉన్నానని బిజేందర్ చెప్పాడు. నీట్ - యుజి పేపరును 700 మందికి అందజేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, ఇది రూ.200-300 కోట్ల రాకెట్ అని తెలిపాడు. ఇండియా టుడే పత్రిక జరిపిన స్టింగ్ ఆపరేషన్‌లో బిజేందర్ గుప్తా అనేక విషయాలు బయటపెట్టాడు. రవాణా సమయంలో ప్రశ్నాపత్రాల బాక్సులను ఎలా తెరుస్తారో, బ్లాక్‌లిస్టులో ఉన్న కంపెనీలకు ఏ విధంగా టెండర్లు దక్కుతాయో వివరించాడు. కుంభకోణంలో కీలక నిందితుడిగా ఉండి ప్రస్తుతం పరారీలో ఉన్న సంజీవ్ ముఖియా, ఇటీవలే అరెస్టయిన విశాల్ చౌరాసియాలు తనకు తెలుసునని చెప్పాడు.

'జైలు... ఆనక బెయిలు... ఆ తర్వాత మళ్లీ వ్యాపారం... ఇవన్నీ రొటీన్‌గా జరిగేవే' అని స్టింగ్ ఆపరేషన్‌లో గుప్తా వ్యాఖ్యానించాడు. నీ వీడియో వైరల్ అయిన తర్వాత ఎవరైనా ఫోన్ చేశారా అని ప్రశ్నించగా, తన నెంబరు ఎవరికీ తెలియదని చెప్పాడు. 'ఏదైనా పొరబాటు జరిగితే పెద్ద గొడవవుతుంది. నీట్ పరీక్షలో ఇదే జరిగింది. ఆర్థిక వ్యవహారాల విభాగం సరైన దిశలోనే దర్యాప్తు చేస్తోంది. ఎన్‌టిఎ దీనిని అర్థం చేసుకోలేదు' అని అన్నాడు. ప్రశ్నాపత్రాలు ఉన్న బాక్సులను రవాణా సమయంలో ఎలా తెరిచేదీ వివరించాడు. బ్లాక్‌లిస్టులో ఉన్న కంపెనీలకు కూడా టెండర్లు లభిస్తాయని చెప్పాడు. ప్రశ్నాపత్రాలను వివిధ పరీక్షా కేంద్రాలకు తరలించేటప్పుడు ఆ బాక్సులను తెరుస్తామని తెలిపాడు.

'పేపర్ లీకేజీకి అనేక పద్ధతులు అనుసరిస్తాం. ఉదాహరణకు ప్రభుత్వంలో కీలక వ్యక్తులతోనూ, ప్రశ్నాపత్రాలు ముద్రించే ప్రెస్‌లతోనూ సంబంధాలు పెట్టుకుంటాం' అని గుప్తా చెప్పుకొచ్చాడు. పేపర్ లీకేజీలో ఎలా విజయం సాధించావు అని అడిగితే 'మీరు దేశంలోనే అతి పెద్ద పేపర్ లీక్ మాఫియా బేడీ రామ్ గురించి విన్నారా? నేను అసిస్టెంట్‌గా ఉన్నప్పుడు జునాపూర్‌లో జరిగింది. ఓ అభ్యర్థికి ఉద్యోగం రావడంలో సాయపడ్డాం. ఈ సందర్భంగా జైలుకు కూడా వెళ్లాం' అని తెలిపాడు. బేడీ రామ్ ఇప్పుడు ఉత్తరప్రదేశ్‌లోని జునాపూర్ ఎమ్మెల్యేగా ఉన్నారు. నీట్ - యుజి పేపర్ లీకేజీపై ప్రస్తుతం సిబిఐ విచారణ జరుపుతోంది. సంజీవ్ ముఖియా పరారీలోనే ఉన్నాడు. గతంలో సంజీవ్ పది సంవత్సరాల పాటు పేపర్ లీకేజీలలో భాగస్వామిగా ఉన్నాడని, చెవిలో బ్లూటూత్ సెట్‌ను పెట్టుకొని పరీక్ష రాస్తాడని గుప్తా చెప్పాడు. సంజీవ్ ముఖియాకు సుమారు రూ.30 కోట్ల అప్పు ఉందని, కానీ అతను ఇప్పుడు ఈ రాకెట్‌లో లేడని తెలిపాడు.

లండన్ నుండి సైపాన్ దాకా...

అసాంజె ప్రస్థానం

వాషింగ్టన్ : వికీలీక్స్ వ్యవస్థాపకుడు జూలియన్ అసాంజె విడుదల భావ ప్రకటనా స్వేచ్ఛ కోసం ఇన్నేళ్లుగా పోరాటాలు, ఉద్యమాలు చేసిన వారందరికీ సంతోషించే గొప్ప వార్త అనడంలో సందేహం లేదు. ఇంగిత జ్ఞానం, మీడియా స్వేచ్ఛ, మానవ మర్యాదకు లభించిన విజయమిది. తమ సైనిక సమాచారం బహిర్గతమైందన్న కారణంతో అసాంజె గూఢచర్య చట్టాన్ని ఉల్లంఘించారని అమెరికా అభియోగాలు మోపింది. ఆ నేరం రుజువైతే అసాంజెకు 176 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. ఆయనను అమెరికాకు అప్పగించేలా అమెరికా అనేక విధాలుగా ప్రయత్నించింది. ఒబామా ప్రభుత్వం ఆయనను అమెరికాకు తీసుకొచ్చి ప్రాసిక్యూట్ చేయాలని చూసింది. అయితే, ఇది పత్రికా స్వేచ్ఛతో ముడిపడి ఉన్న అంశం కావడంతో వెనక్కి తగ్గింది. ఆ తరువాత వచ్చిన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అసాంజెపై తీవ్రమైన సెక్షన్ల కింద ఛార్జిషీట్ తయారు చేసింది. సిఐఎ మాజీ చీఫ్ మైక్ పాంపియో ఇందుకు అవసరమైన స్క్రిప్టు తయారు చేశారు. అదే సమయంలో అసాంజెను లండన్‌లోనే హత్య గావించేందుకు కుట్ర కూడా పన్నారు. బైడెన్ ప్రభుత్వం కూడా అసాంజెను అమెరికా గడ్డపై విచారించి కఠినాతికఠినంగా శిక్షించాలని చూసింది. కానీ, భావ ప్రకటనా స్వేచ్ఛ పరిరక్షణకు కట్టుబడిన వారి కృత నిశ్చయం, అంకిత భావం కలిగిన ప్రగతిశీల శక్తుల పోరాటం వల్ల అది సాధ్యం కాలేదు. చిట్టచివరకు అసాంజెతో ఒక ఒప్పందాన్ని కుదుర్చుకుంది.



అసాంజె చేసిన ఈ సుదీర్ఘమైన న్యాయ పోరాటం వివిధ రూపాల్లో 14ఏళ్ల పాటు సాగింది. ఈక్వెడార్ ఎంబసీలో ఏడేళ్లు, లండన్‌కు దక్షిణాన నగర శివార్లలోని బెల్‌మార్ష్ సూర్‌మాక్స్ జైల్లో ఐదేళ్లు ఆయన గడిపారు. జైలు నుండి బయటకు వచ్చిన తర్వాత తన కుటుంబంతో గడపాలని ఆయన అనుకున్నాడు. బుధవారం ఉదయం పశ్చిమ పసిఫిక్‌లోని నార్తర్న్ మారియానాస్ దీవుల రాజధాని సైపాన్‌కు చేరుకుంటారు. అక్కడ విచారణ జరగనుంది. ఇది ఆస్ట్రేలియాకు వెళ్లే మార్గంలో ఉంది. అమెరికాకు వెళ్లడానికి అసాంజె నిరాకరించినందువల్ల ఈ దీవిలో విచారణ ఏర్పాటు చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో వికీలీక్స్ ఒక పోస్టు పెట్టింది. కష్టకాలంలో తమకు అండగా నిలిచిన, పోరాడిన, ఉద్యమించిన వారందరికీ కృతజ్ఞతలు తెలియజేసింది. ఆఫ్ఘన్, ఇరాక్ యుద్ధాలకు సంబంధించి అమెరికా మిలటరీ సమాచారం 2009లో అసాంజెకు లభించింది. దాదాపు 5లక్షల రికార్డులు కలిగిన ఈ డంప్‌లో ఎక్కువ రహస్య పత్రాలే వున్నాయి. సూక్ష్మాతిసూక్ష్మంగా మిలటరీలోని ముఠాలు, మానవ హక్కుల అక్రమాలు, ఇతర అకృత్యాల గురించిన సమాచారం వుంది. ఈ సమాచారాన్ని యథాతథంగా ప్రచురించడమే అసాంజెకు ముప్పు తెచ్చిపెట్టింది. ఎలాగైనా జైల్లో పెట్టాలని వరుసగా ఒబామా, ట్రంప్, బైడెన్ ప్రభుత్వాలు ప్రయత్నించాయి. పత్రికా స్వేచ్ఛకు ముప్పు కలుగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయంగా అసాంజెకు అనూహ్యమైన మద్దతు లభించింది. అసాంజె కేవలం జర్నలిస్టుగా మాత్రమే వ్యవహరించారంటూ ప్రపంచవ్యాప్తంగా సంఘీభావం తెలిపారు.

బెయిల్ అంశాలను అనవసరంగా వాయిదా వేయొద్దు

- సుప్రీం వ్యాఖ్య
- జులై 9న ఆప్ నేత సత్యేందర్ జైన్ బెయిల్ పిటిషన్‌పై విచారణ

న్యూఢిల్లీ : బెయిల్ విషయాలను అనవసరంగా వాయిదా వేయవద్దని సుప్రీంకోర్టు మంగళవారం వ్యాఖ్యానించింది. మనీ లాండరింగ్ కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న ఆప్ మాజీ మంత్రి సత్యేందర్ జైన్ బెయిల్ పిటిషన్‌పై తదుపరి విచారణలోనైనా ఢిల్లీ హైకోర్టు నిర్ణయం తీసుకోగలదని ఆశిస్తున్నట్లు పేర్కొంది. తన బెయిల్ పిటిషన్‌పై విచారణను ఆరు వారాల పాటు వాయిదా వేస్తూ హైకోర్టు తీసుకున్న నిర్ణయాన్ని ప్రశ్నిస్తూ జైన్ పిటిషన్ వేశారు. దానిపై విచారణ జరిపిన జస్టిస్ మనోజ్ మిశ్రా, జస్టిస్ భట్టిలతో కూడిన వెకేషన్ బెంచ్ పై వ్యాఖ్యలు చేసింది. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు జైన్ బెయిల్ పిటిషన్‌పై జులై 9న విచారణ చేపట్టాలని నిర్ణయించింది. అంతకుముందు జైన్ తరపు వాదనలు వినిపిస్తున్న సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వి మాట్లాడుతూ, నిందితుడి డీఫాల్ట్ బెయిల్ హక్కును హరించేందుకు దర్యాప్తు సంస్థ అసంపూర్తిగా వున్న ఛార్జిషీట్‌ను దాఖలు చేసిందా అనే అనుమానం కలుగుతోందని పేర్కొన్నారు. ఇదే విషయం సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం పరిశీలనలో వుందని, దానికి జైన్ బెయిల్ పిటిషన్‌ను జత చేసి విచారించాల్సిందిగా వెకేషన్ బెంచ్‌ను కోరారు. తమది ద్విసభ్య ధర్మాసనం అయినందున తాము దాన్ని విచారించలేమని జస్టిస్ మిశ్రా చెప్పారు. హైకోర్టు ముందు ఆ విషయాన్ని పరిష్కరిస్తే తర్వాత తాము చేపడతామని బెంచ్ పేర్కొంది. వాస్తవిక కోణాన్ని పరిగణనలోకి తీసుకుని హైకోర్టు ఈ కేసును విచారించాలని పేర్కొంది. మనీ లాండరింగ్ కేసులో సత్యేందర్ జైన్‌ను ఇడి అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.

కేజ్రీవాల్‌కు లభించని ఊరట !

- బెయిల్‌పై ఢిల్లీ హైకోర్టు స్టే

న్యూఢిల్లీ : ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఉపశమనం లభించలేదు. ఎక్సైజ్ పాలసీ కేసులో ఆయనను బెయిల్‌పై విడుదల చేయాలని ఈనెల 20న ట్రయల్ కోర్టు జారీ చేసిన ఉత్తర్వులపై ఢిల్లీ హైకోర్టు మంగళవారం స్టే విధించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అందజేసిన సమాచారాన్ని ట్రయల్ కోర్టు సరిగా సమీక్షించలేదని ఢిల్లీ హైకోర్టు పేర్కొంది. ఆయా పక్షాలు దాఖలు చేసిన వేలాది పేజీలను కూలంకషంగా సమీక్షించడం సాధ్యం కాదని ట్రయల్ కోర్టు న్యాయమూర్తి చేసిన కొన్ని వ్యాఖ్యలను హైకోర్టు ఈ సందర్భంగా ప్రస్తావించింది. కోర్టు ఇటువంటి వ్యాఖ్యలు చేయడం ఎంత మాత్రమూ సమర్థనీయం కాదని, పైగా కోర్టు ముందుంచిన సమాచారంపై ట్రయల్ కోర్టు తన దృష్టిని కేంద్రీకరించలేదని తెలుస్తోందని హైకోర్టు పేర్కొంది. ఇడి పిటిషన్‌ను అనుమతించామని, నిషేధించిన ఉత్తర్వు అమలుపై స్టే విధించామని హైకోర్టు పేర్కొంది. ముఖ్యమంత్రికి మంజూరు చేసిన బెయిల్‌ను సవాలు చేస్తూ ఇడి పిటిషన్ వేసింది. పిఎంఎల్ఎలోని సెక్షన్ 45 ప్రకారం ముఖ్యమంత్రి బెయిల్ పిటిషన్‌ను వ్యతిరేకించేందుకు ఇడికి తగిన అవకాశాన్ని ట్రయల్ కోర్టు ఇవ్వలేదని అదనపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి.రాజు చేసిన వాదనను కూడా హైకోర్టు పరిగణనలోకి తీసుకుంది. దీనిపై హైకోర్టు స్పందిస్తూ, బెయిల్‌పై వాదనలు వినిపించేందుకు ఇడికి తగిన అవకాశాన్ని ఇచ్చి వుండాల్సిందని వ్యాఖ్యానించింది. ఇటువంటి విషయాల్లో వాదనలు పూర్తయిన వెంటనే తీర్పును ఇవ్వాలని, ఇలా రిజర్వ్ చేసుకోవడం అసాధారణమని సుప్రీం సోమవారం వ్యాఖ్యానించింది. తన బెయిల్‌ను హైకోర్టు నిలుపుచేయడాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీం సోమవారం విచారణ జరిపిన సంగతి తెలిసిందే.

క్షీణించిన అతిషి ఆరోగ్యం

- ఢిల్లీ మంత్రిని ఆసుపత్రికి తరలించిన సిబ్బంది



న్యూఢిల్లీ : ఢిల్లీలో నీటి సంక్షోభంపై నిరాహార దీక్ష చేస్తున్న ఆ రాష్ట్ర మంత్రి అతిషి ఆరోగ్యం క్షీణించడంతో మంగళవారం తెల్లవారు జామున ఆమెను ఆసుపత్రిలో చేర్చారు. షుగర్ స్థాయిలు 36కు పడిపోవడంతో మంత్రి ఢిల్లీలోని లోక్ నాయక్ జై ప్రకాశ్ ఆసుపత్రిలో చేరినట్లు ఆప్ నాయకులు సౌరభ్ భరద్వాజ్ సోషల్ మీడియా ద్వారా తెలిపారు. ఢిల్లీ నీటి వాటాను హర్యానా ప్రభుత్వం విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ... అతిషి చేపట్టిన నిరాహార దీక్ష మంగళవారానికి ఐదో రోజుకు చేరింది. ఆమె ఆసుపత్రిలో చేరడంతో ఈ దీక్ష ముగిసింది. అతిషి ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగానే ఉందని, ఆమె ఐసియులో చికిత్స పొందుతున్నారని ఆసుపత్రి మెడికల్ డైరెక్టర్ డాక్టర్ సురేష్ కుమార్ తెలిపారు. సోమవారం రాత్రే ఆమెను ఆసుపత్రిలో చేరాలని సలహా ఇచ్చామని, ఆమె నిరాకరించారని చెప్పారు. మంగళవారం తెల్లవారుజామున ఆమె పరిస్థితి మరింతగా క్షీణించడం, మగతగా ఉండటంతో ఆమెను ఆసుపత్రితో చేర్చినట్లు తెలిపారు. ఈ నెల 21న అతిషి దీక్ష ప్రారంభమయింది. ఆమె ఆసుపత్రిలో చేరిన తరువాత ఈ దీక్ష ముగించినట్లు ఆప్ రాజ్యసభ ఎంపి సంజయ్ సింగ్ చెప్పారు. ఢిల్లీకి హర్యానా నుంచి న్యాయమైన నీటి వాటాను విడుదల చేయాలని కోరుతూ ఆప్ ఎంపిలందరూ ప్రధానమంత్రి నరేంద్రమోడీకి లేఖ రాస్తారని సంజయ్ సింగ్ తెలిపారు. ఇదే అంశాన్ని ఆప్, దాని మిత్రపక్షాలు పార్లమెంట్‌లో లేవనెత్తుతాయని ఆయన చెప్పారు.

వికీలీక్స్ అసాంజె ఎట్టకేలకు విడుదల

(మొదటి పేజీ తరువాయి)

అప్పగింతకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. 2019 మేలో లండన్‌లోని ఈక్వెడార్ ఎంబసీ నుంచి అసాంజెను బయటకు లాగి అరెస్టు చేసిన నెల రోజులకే తీవ్రమైన 18 నేరాభియోగాలతో అమెరికా న్యాయ శాఖ ఛార్జిషీట్‌ను ఆయనపై దాఖలు చేసింది. వీటిలో అత్యంత క్రూరమైన గూఢచర్య చట్టంలోని వివిధ క్లాజుల కింద 17 అభియోగాలు ఉన్నాయి. నేరం రుజువైతే ఆయనకు 175 ఏళ్ల జైలు శిక్ష పడుతుంది. ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్‌లలో అమెరికా సాగించిన యుద్ధ నేరాలు, అంతర్జాతీయ చట్టాలను అది ఎలా ఉల్లంఘిస్తున్నదీ తెలియజేసే రెండు విస్తారమైన సమాచార డంప్‌లను అసాంజె 2009లో బయటపెట్టడంతో అమెరికా ఆయనపై కత్తిగట్టింది. జర్నలిస్టుల సాధారణ కార్యకలాపాలను కూడా ప్రాసిక్యూట్ చేయడంపై ప్రపంచ వ్యాపితంగా జర్నలిస్టులు 'ఫ్రీ అసాంజె' పేరుతో ఉద్యమం ప్రారంభించారు. అసాంజె విడుదల వార్తను వికీలీక్స్ వెల్లడిస్తూ, ఇంతకాలం ఆయన తరపున పోరాడిన జర్నలిస్టులు, ప్రగతిశీలవాదులందరికీ కృతజ్ఞతలు తెలిపింది.

అసాంజె విడుదలను స్వాగతించిన సిపిఎం

దాదాపు దశాబ్దన్నర పాటు అమెరికా ప్రభుత్వం నుండి తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొన్న వికీలీక్స్ వ్యవస్థాపకుడు జులియన్ అసాంజె ఎట్టకేలకు విడుదల కావడాన్ని సిపిఎం స్వాగతించింది. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేసింది. అమెరికా, దాని మిత్రదేశాలు చేసిన భయంకరమైన యుద్ధనేరాలు, మానవత్వానికి వ్యతిరేకంగా చేసిన నేరాలను బహిర్గతం చేసినందుకు జులియన్ అసాంజె అన్యాయంగా హింసకు గురయ్యారని, జైలు శిక్ష అనుభవించారని ఈ ప్రకటనలో సిపిఎం విమర్శించింది.

నేడు లోక్‌సభ స్పీకర్ ఎన్నిక

(మొదటి పేజీ తరువాయి)

వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి 4, శిరోమణి అకాలీదళ్, వివిపి, జెడ్‌పిఎం, ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరామ్)లకు ఒక్కొక్క ఎంపి, స్వతంత్రులు ఏడుగురు ఉన్నారు. మహారాష్ట్రలోని సంగ్లీ నియోజకవర్గం నుంచి ఎన్నికైన ఇండిపెండెంట్ ఎంపి విశాల్ పాటిల్ కాంగ్రెస్‌లో చేరారు. దీంతో ఆయన మద్దతు కూడా ఇండియా ఫోరంకే ఉంటుంది. బీహార్ నుంచి ఎన్నికైన పప్పు యాదవ్ ఇండియా ఫోరం అభ్యర్థికి ఓటు వేసే అవకాశం ఉంది. ఆజాద్ సమాజ్ పార్టీ (కాన్షీరామ్) చంద్రశేఖర్ ఆజాద్ కూడా ఇండియా ఫోరం అభ్యర్థికి మద్దతు ఇచ్చే అవకాశం ఉంది. ఇటు బిజెపి, అటు కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు విప్ జారీ చేశాయి. బుధవారం ఉదయం 11 గంటలకే సభ్యులంతా సభకు హాజరుకావాలని సూచించాయి.

సభలో ప్రాతినిధ్యం లేని ప్రధాన పార్టీలు

18వ లోక్‌సభలో కొన్ని ప్రధాన పార్టీలు ప్రాతినిధ్యం పొందలేకపోయాయి. వాటిలో తెలంగాణలోని బిఆర్ఎస్, ఒరిస్సాలోని బిజెడి, తమిళనాడులోని అన్నాడిఎంకె, ఉత్తరప్రదేశ్‌లోని బిఎస్‌పి, హర్యానాలోని జెజెపి, జమ్మూకాశ్మీర్‌లోని పిడిపి ఉన్నాయి.

అతిభయంకరమైన కరువు ముంగిట గాజా

- హెచ్చరించిన ఐపిసి

న్యూయార్క్: ఇప్పటికే ఆహార సంక్షోభంతో అల్లాడుతున్న గాజాను రానున్న రోజుల్లో అతి భయంకరమైన కరువు పరిస్థితులు నెలకొనబోతున్నాయని ఇంటిగ్రేటెడ్ ఫుడ్ సెక్యూరిటీ ఫేజ్ క్లాసిఫికేషన్ (ఐపిసి) హెచ్చరించింది. డజనుకుపైగా దేశాలు, ఐరాస సహాయక సంస్థలు, సహాయక బృందాలు, ప్రభుత్వాలు, ప్రభుత్వేతర సంస్థలతో కూడిన ఐపిసి గాజాలో పరిస్థితిపై సోమవారం ఒక నివేదిక విడుదలజేసింది. గాజాలో 22 లక్షల మంది ఆహారం అందక అల్లాడుతున్నారు. పసిపిల్లలు, గర్భిణుల పరిస్థితి మరీ దయనీయంగా ఉందని ఆ నివేదిక పేర్కొంది. ఇప్పటికే 5 లక్షల మంది ఆకలి రక్కసి కోరల్లో చిక్కుకున్నారు. ఇజ్రాయిల్ వరుస బాంబు దాడులతో దక్షిణ గాజాలోని రఫా, తదితర ప్రాంతాలకు మానవతా సాయం నిలిచిపోయింది. దీంతో వారి పరిస్థితి అత్యంత దారుణంగా తయారైందని ఐపిసి ఆందోళన వ్యక్తం చేసింది. జబ్బులు, జ్వరాలతో బాధపడుతున్న పిల్లలకు ఎలాంటి మందులు అందక చనిపోతున్నారు. గర్భిణీలుగా ఉండగా సరైన పోషకాహారం అందక పోవడం వల్ల వారికి పుట్టే పిల్లలు తక్కువ బరువు కలిగివుండడం, ఎదుగుదల లేక పోవడం వంటి సమస్యలు ఉన్నాయి.దీనిపై అంతర్జాతీయ సమాజం వెంటనే స్పందించాల్సిన అవసరం ఉందని ఐపిసి పేర్కొంది.

గాజాలో దాడులు ఆపేది లేదు నెతన్యాహు మొండివైఖరి

గాజాలో కొనసాగిస్తున్న దాడులను ఆపేది లేదని ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు స్పష్టం చేశారు. పూర్తి స్థాయి కాల్పుల విరమణ ప్రతిపాదనను తాను తిరస్కరిస్తున్నానని అన్నారు. ఇజ్రాయిలీ చానల్ 14కు ఆయన ఇంటర్వ్యూ ఇస్తూ పాక్షిక కాల్పుల విరమణకు సిద్ధమంటూనే కొన్ని షరతులు పెట్టారు. గాజాలో బందీలుగా వున్న 120మందినీ విడుదల చేయాలనేది అందులో ఒకటి. కొంత విరామం ఇచ్చిన తర్వాత యుద్ధం కొనసాగించడానికే తేల్చి చెప్పారు. హమాస్‌ను



పూర్తిగా మట్టుబెట్టాలన్నదే తమ లక్ష్యమని చెప్పారు.

శాశ్వతంగా కాల్పుల విరమణ జరిగి, గాజా నుండి పూర్తిగా ఇజ్రాయిల్ బలగాలు వైదొలగితేనే మిగిలిన బందీలను విడుదల చేస్తామని హమాస్ చెబుతోంది. ప్రస్తుత దశ పోరాటం ముగిసిందని నెతన్యాహు చెప్పారు. లెబనాన్ మిలిటెంట్ గ్రూపు హెజ్బుల్లాను ఎదుర్కొనడానికి ఉత్తరాది ప్రాంతానికి మరిన్ని బలగాలను పంపే దశ ప్రారంభం కాబోతుందని చెప్పారు. అంత మాత్రాన గాజాపై యుద్ధం ముగిసినట్లు కాదని చెప్పారు. యుద్ధం ముగించేందుకు ఇజ్రాయిల్ ఆమోదించిందని అమెరికా ప్రభుత్వం చెప్పిన దానికి, నెతన్యాహ చెబుతున్నదానికి ఏ మాత్రమూ పొంతన లేదని హమాస్ పేర్కొంటోంది. నెతన్యాహు వ్యాఖ్యలు బందీల కుటుంబాల్లో తీవ్ర అలజడి కలిగించాయి. ప్రజల పట్ల ప్రభుత్వానికి గల నైతిక బాధ్యతను ఉల్లంఘించడమేనని వారు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

21,000 మంది పిల్లలు అదృశ్యం

గాజాస్ట్రిప్‌పై గత తొమ్మిది నెలలుగా ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధంలో 21,000 మంది చిన్నారులు అదృశ్యమయ్యారు. జాబితాలో లేదా శరణార్థి శిబిరాల్లో కనిపించని పిల్లలు సుమారు 21,000 మంది ఉండవచ్చని గాజా పాలనా యంత్రాంగం విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. వీరిలో అత్యధికులు మరణించి ఉంటారని అంచనావేసింది. 17,000 మంది చిన్నారులు తల్లిదండ్రుల నుండి వేరయ్యారని, సుమారు 4,000 మంది చిన్నారులు శిథిలాల కింద చిక్కుకుని ఉండవచ్చని ఎర్కొంది.

అక్టోబర్ 7 నుండి ఇజ్రాయిల్ 14,000 మందికి పైగా చిన్నారులను హత్య చేసిందని ఐరాస చిన్నారుల నిధి (యునిసెఫ్) ఈ ఏడాది ప్రారంభంలో విడుదల చేసిన ఓ నివేదికలో పేర్కొంది. మిగిలిన వారు పౌష్టికాహార లోపం, కనీసం ఏడ్చేందుకు కూడా శక్తిలేని స్థితిలో ఉన్నారని తెలిపింది. గాజాలో చిన్నారులు అదృశ్యమయ్యేందుకు దారితీసిన పరిస్థితులు, జవాబుదారీ కోసం స్వతంత్ర్య దర్యాప్తు చేపట్టాలని మధ్య ఆసియాకి చెందిన 'సేవ్ ది చిల్డ్రన్' ప్రాంతీయ డైరెక్టర్ జెరెమి స్టోనర్ పేర్కొన్నారు.

ఖాన్ యూనిస్‌లో కాల్పులు : ఎనిమిది మంది మృతి

ఖాన్ యూనిస్‌లోని బనీ సుహేలా పట్టణంలో నిత్యావసర సరుకుల ట్రక్కుల్లోని ఆహారం కోసం ఎదురుచూస్తున్న ప్రజలపై ఇజ్రాయెల్ దళాలు కాల్పులు జరపడంతో ఏడుగురు ప్రాణాలు కోల్పోయారు. వారిలో గాజా ఎమర్జెన్సీ అంబులెన్స్ సర్వీస్ డైరెక్టర్ హనీ అల్ - జాఫర్వి కూడా ఉన్నారు. గాజాకు ఎలాంటి సహాయం అందడం లేదని ఇయు విదేశాంగ విధాన చీఫ్ జోసెప్ బోరెల్ చెప్పారు. ఇప్పటివరకు ఇజ్రాయిల్ దాడుల్లో 37,626 మంది మరణించగా, 86,098 మంది గాయపడిన సంగతి తెలిసిందే.

చంద్రయానంలో చైనా ప్రపంచ రికార్డు !

- మట్టి, రాళ్ల నమూనాలు తీసుకుని భూమికి చాంగే-6

బీజింగ్ : చంద్రయానంలో చైనా ప్రపంచ రికార్డు సృష్టించింది. చాంగే -6 చంద్రుని ఆవల ఉపరితలంపై నుండి రాళ్లు, మట్టి నమూనాలను తీసుకుని భూమిపైకి వచ్చింది. ఈ నౌక మంగళవారం మధ్యాహ్నం ఉత్తర చైనాలోని ఇన్నర్ మంగోలియన్ ప్రాంతంలో దిగినట్లు అధికారులు తెలిపారు. మే 3న నింగిలోకి వెళ్లిన చాంగే -6 53 రోజుల అనంతరం నమూనాలు తీసుకుని నేడు భూమికి చేరింది. ఈ నౌక చంద్రుని ఉపరితలంపై డ్రిల్ చేసి మట్టిని, రాళ్లను సేకరించింది. 25 లక్షల ఏళ్ల నాటి అగ్ని పర్వత శిలలు, ఇతర పదార్థాలు ఈ నమూనాల్లో ఉండవచ్చని చైనా శాస్త్రవేత్తలు అంచనావేస్తున్నారు. దీంతో చంద్రుని రెండు వైపుల ఉన్న భౌగోళిక వైవిధ్యాలకు సంబంధించి పలు ప్రశ్నలకు సమాధానాలు లభిస్తాయని భావిస్తున్నారు. గతంలో అమెరికా, సోవియట్ రష్యా చంద్రుడి కనిపించే భాగం వైపు నుండి నమూనాలను సేకరించాయి. ఇటీవలి సంవత్సరాలలో చైనా చంద్రునిపై అనేక విజయవంతమైన మిషన్‌లను ప్రారంభించింది. గతంలో చాంగ్ -5 రోదసీ నౌకతో చంద్రుని ఇవతలి వైపు నమూనాలను సేకరించింది. ప్రస్తుతం చంద్రుని ఆవలివైపు నమూనాలు సేకరించిన మొదటి దేశంగా చైనా నిలిచింది. భూమి నుండి కనిపించే చంద్రుని భాగాన్ని నియర్ సైడ్ అని, కనిపించని ఆవలి వైపు భాగాన్ని ఫార్ సైడ్ అని పేర్కొంటారు. భూమికి కనిపించే ప్రదేశమంతా చదునుగా వున్నట్లు కనిపించినప్పటికీ, చంద్రునికి ఆవలివైపు మొత్తంగా పర్వతాలు, బిలాలతో నిండి వుంటుంది. ఇలా చంద్రునికి రెండు వైపులా వున్న ఈ వైవిధ్యానికి ఏ భౌగోళిక కార్యాచరణ బాధ్యత వహిస్తుందన్న ప్రధాన ప్రశ్నకు ఇప్పుడు సేకరించిన నమూనాలు సమాధానమిచ్చే అవకాశం ఉందని చైనీస్ అకాడమీ ఆఫ్ సైన్సెస్‌లో జియాలజిస్ట్ జోంగ్యు యుయె తెలిపారు.





నేర్చుకోండి

అక్షరం నేర్చుకో
అజ్ఞానం తొలగించుకో!

అమ్మను ఆదరించు
నాన్నను గౌరవించు!

అందరి బాగు కోరుకో
అందులో నీవుండాలనుకో!

అల్లరి పనులు చేయకు
అల్లరి పాలు కాకు!

అందరికన్నా మిన్నగా ఆలోచించు
అందరికన్నా ఉన్నతంగా రాణించు!

అద్దంలా స్వచ్ఛత కల్గియుండు
అర్థరహిత పనులు చేయకుండా ఉండు!



- ఆళ్ల నాగేశ్వరరావు,
74166 38823.

సరిచేసి రాయండి

పిల్లలూ, ఇక్కడ ఇచ్చిన ఆంగ్ల అక్షరాలు తికమకగా ఉన్నాయి. వాటిని సరిచేసి రాస్తే ఎదురుగా ఉన్న బొమ్మను ఆంగ్లంలో ఏమంటారో వస్తుంది. ట్రై చేయండి.


I R A C H ________
L C P I E N ________
E O R S H ________
U N E Q E ________
Y D R A I ________
N T O T C O ________
O M N A G ________
Y D I A S ________
E L P T A ________
S L S G A ________



నేను గీసిన బొమ్మ



ఎం.పీయూష,
4వ తరగతి,
శ్రీచైతన్య స్కూలు,
శ్రీకాళహస్తి,
తిరుపతి జిల్లా.



పిల్లలూ, మీ కథలు, బొమ్మలూ పంపండి. ఇదిగో మెయిల్ ఐడీ: chinnaarips@gmail.com

కౌమార దశే కీలకం...

బాల్యం అనేది భవిష్యత్తుకు పునాది వేసుకొనే అవకాశాల దశ. ఈ దశకు ఎదిగే క్రమంలో పిల్లలు ఎన్నో విషయాలను నేర్చుకుంటారు. పలు సామర్థ్యాలను రూపొందించుకుంటారు. శారీరకంగా, మానసికంగా పరిపక్వత సాధిస్తారు. కానీ, అనేక కారణాల వల్ల వారి ఆలోచనలు పక్కదారి పట్టొచ్చు కూడా. మాదక ద్రవ్యాలు (డగ్స్), మత్తు పానీయాలు, ధూమపానం వంటి అనారోగ్యకర వ్యసనాలకు లోనయ్యే దశ కూడా ఇదే! ఈ పరిస్థితుల్లో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల చాలా జాగ్రత్తలు తీసుకోవాలి. లేనిపక్షంలో చెడు అలవాట్లకు గుర్రై తమ బాల్యాన్ని మత్తులో గడిపి చిత్తయ్యే ప్రమాదం పొంచివుంది.

పేదరికం, పరిసరాల్లోని హింసాత్మక వాతావరణం, తల్లిదండ్రుల నుంచి ప్రేమాదరణలు లోపించడం, మత్తు పదార్థాలు సునాయాసంగా లభ్యం కావడం, సంక్లిష్ట మానసిక స్థితి, స్నేహితుల ప్రేరేపణ వంటివి పిల్లలు మాదకద్రవ్యాలు తీసుకోవడానికి కారణమవుతున్నాయి. తల్లిదండ్రులు ఈ విషయాలను గమనిస్తే పిల్లల పరిస్థితి తెలుసుకోవచ్చు. డ్రగ్స్‌లో కూడా అనేక రకాలుంటాయి. ముక్కు ద్వారా పీల్చేవి, నోటితో తీసుకునేవి, ఇంజెక్షన్ల ద్వారా తీసుకునేవి. పొగద్వారా పీల్చేవి. ధూమపానం ఆరోగ్యానికి హానికరం అని తెలిసినప్పటికీ సిగరెట్లు తాగేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతూ ఉంది.

డ్రగ్స్ తీసుకునే వారి లక్షణాలు

- మాదక ద్రవ్యాలకు బానిసలుగా మారిన యువకుల ప్రవర్తనలో స్పష్టమైన మార్పు కనిపిస్తుంది.
- తల్లిదండ్రులు, తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తుండాలి. -యువకుల కళ్లు కాస్త ఎరుపురంగులో కనిపిస్తూ ఉంటాయి.
- ఎక్కువగా ఒంటరిగా ఉండడానికి ఇష్టపడుతుంటారు.
- తాను ఉండే గదికి లోపలి నుంచి గడియ పెట్టుకుని గంటల తరబడి ఉంటారు.
- ఆలస్యంగా నిద్రపోవడం, ఉదయం ఆలస్యంగా లేవడం చేస్తూ ఉంటారు.
- మాటల్లో తేడాగా, కాస్తంత తడబడుతూ మాట్లాడుతూ ఉంటారు.
- శుభ్రతను ఎక్కువగా పట్టించుకోక మాసిన దుస్తులతో తిరుగుతుంటారు.
- కనీసం గడ్డం కూడా చేయించుకోరు.
- ఎందుకని అడిగితే ప్రస్తుత సినిమా ఫ్యాషన్ అంటూ చెప్పుకుంటారు.
- డబ్బులు కోసం పదే పదే తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తుంటారు.
- సామాజిక సంబంధాలకు దూరంగా, సన్నిహితులకు, స్నేహితులకు దూరంగా గడుపుతుంటారు.
- అనవసరంగా కోపం తెచ్చుకుంటూ తరచూ ఉద్రేకానికి గురవుతుంటారు
- స్వీయ సంభాషణకు (వారిలో వారే మాట్లాడుకోవడం) లోనవుతారు.

మాదక ద్రవ్యాలతో నరకమే!

మాదక ద్రవ్యాలు స్కిజోఫ్రీనియాకి కారకం. గంజాయి పీల్చేవారి మానసిక స్థితి క్రమేణా అధ్వానం అవుతుంది. వారు తరచూ, మనుషులు లేనిచోట మనుషులను చూడడం, మనుషుల మాటలను లేదా ఇతర శబ్దాలను, శూన్యంలో శబ్దాలను వింటుంటారు. తన స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులు హాని తలపెట్టే ఉద్దేశంతో ఉన్నారని భావిస్తూ ఉంటారు.

మెదడుపై పెత్తనం : మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు తీసుకుంటున్న వారిలో ఎక్కువ శాతం మంది ఊపిరితిత్తులు, మూత్ర పిండాలు, కిడ్నీవ్యాధుల భారిన పడుతున్నారు. టిబి, క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన జబ్బులతో మంచం పడుతున్నారు. మెదడు పనితీరు మందగిస్తుంది. శరీరం అనారోగ్యమే: మత్తు పదార్థాలు సరదాకోసం అలవాటు చేసుకొని వాటికి బానిసలై అతి చిన్న వయసులోనే వృద్ధులుగా కనిపిస్తారు. జీవచ్ఛవాల్లా కాలం గడుపుతుంటారు.మాదక ద్రవ్యాల కట్టడికి మూలాలను తొలగించే ప్రయత్నం చేయాలి: నిషేధంతోపాటు సమస్య మూలాల్లోకి వెళ్లి దాన్ని తొలగించే ప్రయత్నం చేయడం ద్వారా మాత్రమే సమస్యను అంతం చేయొచ్చు.



- గోళ్లమూడి శేఖర్ బాబు,
ప్రోగ్రాం మేనేజర్, నీతోడు మానసిక వికాస కేంద్రం,
విజయవాడ, 8121214386

చిరుప్రాయంలోనే అలవాటైతే ప్రమాదకరం



చిన్న వయస్సులోనే బాలలు మాదక ద్రవ్యాలకు అలవాటైతే జీవితాంతం మాన్పించటం కష్టమవుతుంది. బాలల్లో గంజాయి వినియోగం అత్యధిక ఉండటం ఆందోళన కల్గిస్తోంది. యువతీ యువకులు కొందరూ ఈ బారిన పడుతున్నారనేది గణాంకాల ద్వారా తెలుస్తోంది. టీనేజ్‌లో ఏదో ఒకటి కొత్తవి చేయాలనే ఆలోచనలతో ఇలాంటి దుర్వాసనాల బారిన పడుతున్నారు. పిల్లలు మాదక ద్రవ్యాలకు అలవాటుపడినట్లుగా తెలిస్తే తల్లిదండ్రులు కేవలం మందలించి వదిలేస్తే సరిపోదు. సరిగ్గా వారిని పరిశీలించటం, గైడెన్స్ చేయటం, ఏమి చేయాలి, ఏమి చేయకూడదనే విషయమై మంచిగా తెలియజేయాలి. తల్లితండ్రులు ఇళ్లల్లో గొడవలు పడుతుండటం, స్నేహితుల ఒత్తిడితో మరికొందరు పిల్లలు మాదక ద్రవ్యాల జోలికి వెళ్తున్నారు. ఇలాంటి వారికి కౌన్సెలింగ్ వంటివి ఇవ్వటం ద్వారా కొంతమేర తగ్గించొచ్చు. ప్రభుత్వాలు కూడా నియంత్రణకు చర్యలు తీసుకోవాలి.

-వి.రాధికారెడ్డి, ప్రముఖ మానసిక వైద్యనిపుణురాలు, విజయవాడ,
98482 29798

అభిప్రాయ సేకరణ :
యడవల్లి శ్రీనివాసరావు



సాధారణ స్థితికి తెచ్చేలా కృషి

మాదక ద్రవ్యాలకు బానిసలైన బాలలు యువతని సాధారణ స్థితికి తీసుకురావడానికి నవజీవన్ బాల భవన్ ద్వారా పెజ్జోనిపేటలో నీతోడు వికాసకేంద్రంలో మానసిక సమస్యలకు, మత్తుకు బానిసైన వారికీ సైకాలజిస్టు ద్వారా కౌన్సిలింగ్, థెరపి, నూజివీడు పోలసానపల్లిలో బోస్కో డి అడిక్షన్ ద్వారా మత్తు పదార్థాలకు బానిసైన వారికి పునరావాసం కల్పించి ఉచితంగా సైకియాట్రిక్ డాక్టర్ల ద్వారా వైద్యం, వ్యక్తిగత,గ్రూప్ కౌన్సిలింగ్, ప్యామిలీ కౌన్సిలింగ్ థెరపీ, జీవన నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చి వారిని సాధారణ స్థితికి తీసుకొస్తున్నాం. అన్ని సేవలను ఉచితంగా అందజేస్తున్నాం.



- ఎన్.రత్నకుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, నవజీవన్ బాలభవన్, విజయవాడ.

టిక్కెట్ల ధర పెంపునకు ప్రభుత్వం అనుమతి



హీరో ప్రభాస్ నటించిన 'కల్కి 2898 ఏడీ' ఈనెల 27న విడుదల కానున్న విషయం తెలిసిందే. ఈ నేపధ్యంలో ఆ సినిమా టిక్కెట్ రేట్లు పెంపునకు రాష్ట్రప్రభుత్వం అనుమతి ఇస్తూ ఉత్తర్వులు జారీచేసింది. విడుదలైన రోజు నుంచి 14 రోజుల వరకూ పెంచిన టిక్కెట్ల రేట్లు కొనసాగించుకునేలా అనుమతినిచ్చింది. సింగిల్‌స్క్రీన్ థియేటర్లలో టిక్కెట్‌పై రూ.75, మల్టీ ప్లెక్స్‌లో టిక్కెట్‌పై రూ.125 పెంచేందుకు అనుమతినిచ్చింది. రోజుకు ఐదు షోలు వేసుకునేందుకు అనుమతినిస్తూ హోంశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ హరీష్‌కుమార్ గుప్తా ఉత్తర్వులు జారీచేశారు. సోమవారంనాడు టాలీవుడ్‌కు చెందిన అగ్రనిర్మాతలంతా తన క్యాంపు ఆఫీసులో డిప్యూటీ సిఎం కె.పవన్‌కళ్యాణ్‌ను కలిసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తాజా ఉత్తర్వులు వెలువడ్డాయి. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో 'కల్కి 2898 ఏడీ' సినిమా భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన విషయం తెలిసిందే. ప్రభాస్‌తోపాటుగా హీరోయిన్‌గా దీపికా పదుకునే, అమితాబ్‌బచ్చన్, కమల్‌హాసన్, శోభన, రాజేంద్రప్రసాద్ కీలకపాత్రలు పోషించారు.

ఆగస్టు 15న '35-చిన్న కథ కాదు' విడుదల



సురేష్ ప్రొడక్షన్స్ కొత్త చిత్రం '35-చిన్న కథ కాదు'. సురేష్ ప్రొడక్షన్స్‌తో పాటు ఎస్ ఒరిజినల్స్, వాల్టెయిర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌లో ఈ సినిమా రూపొందుతోంది. నివేదితా థామస్, ప్రియదర్శి, విశ్వదేవ్, గౌతమి, భాగ్యరాజ్ ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. రానా దగ్గుబాటి, సృజన్ యరబోలు, సిద్ధార్థ్ రాళ్లపల్లి నిర్మిస్తున్న ఈ చిత్రానికి నందకిషోర్ ఈమని రైటర్, డైరెక్టర్. ఈ మూవీకి '35 - చిన్న కథ కాదు' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు. సినిమా పోస్టర్ ద్వారా టైటిల్‌ని మేకర్స్ విడుదల చేశారు. గుడి మెట్లపై కూర్చున్న ఫ్యామిలీని ప్రజెంట్ చేస్తూ క్యారికేచర్‌గా దీన్ని రూపొందించారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆగస్ట్ 15న విడుదల చేయనున్నట్లుగా మేకర్లు తెలిపారు. వివేక్ సాగర్ ఈ చిత్రానికి మ్యూజిక్ అందించారు. నికేత్ బొమ్మి ప్రొడక్షన్ డిజైనర్‌గా లతా నాయుడు వ్యవహరిస్తున్నారు.



విజయ్ దేవరకొండ మూవీ 'వీడీ 14'

హీరో విజయ్ దేవరకొండ, డైరెక్టర్ రాహూల్ సాంకృత్యన్, మైత్రీ మూవీ మేకర్స్, నవీన్ యెర్నేని, వై రవిశంకర్ కాంబోలో క్రేజీ ప్రాజెక్ట్ వీడీ 14 ఇటీవలే అనౌన్స్ అయ్యింది. పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా ఈ సినిమా తెరకెక్కనుంది. నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. వీడీ 14 నుంచి మంగళవారం కాస్టింగ్ కాల్ ప్రకటన చేశారు. ఔత్సాహిక నటీనటులను ఎంపిక చేసి వీడీ 14లో నటించే అవకాశం కల్పించనున్నారు. తిరుపతి, అనంతపురం, కడప, కర్నూలులో జూలై 1 నుంచి 9వ తేదీ వరకు ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆడిషన్స్ జరగనున్నాయి. ఈ సినిమా షూటింగ్ మొత్తం రాయలసీమలోనే జరగనుంది. నటనలో ప్రతిభ గల కొత్త టాలెంట్ ఉన్న వారిని ఎంపిక చేస్తారని సమాచారం. ఒక వీరుడి పోరాటాన్ని చూపిస్తూ 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1978 మధ్య కాలంలో జరిగిన యధార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా ఈ సినిమాను రూపొందిస్తున్నారు.

చరిత్ర సృష్టించిన ఆఫ్ఘనిస్తాన్



రషీద్ ఖాన్
4-0-23-4

తొలిసారి టి20 ప్రపంచకప్ సెమీస్ బెర్త్
నిర్ణయాత్మక మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌పై 8 పరుగుల తేడాతో గెలుపు

కింగ్స్‌టౌన్: టి20 ప్రపంచకప్ సెమీస్‌కు చేరి ఆఫ్ఘనిస్తాన్ జట్టు చరిత్ర సృష్టించింది. ఈ టోర్నీ చరిత్రలో ఆఫ్ఘన్ జట్టు సెమీస్‌కు చేరడం ఇదే ప్రథమం. సెమీస్‌కు చేరాలంటే తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్తాన్ జట్టు 8పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై సంచలన విజయం సాధించింది. సూపర్-8 మ్యాచుల్లో భాగంగా తొలుత ఆస్ట్రేలియాకు ఝలక్ ఇచ్చిన ఆఫ్ఘన్ జట్టు మంగళవారం బంగ్లాదేశ్‌ను ఓడించి దర్జాగా సెమీస్‌కు చేరింది. దీంతో టైటిల్ ఫేవరెట్‌గా బరిలోకి దిగిన ఆస్ట్రేలియాతోపాటు బంగ్లాదేశ్ సూపర్-8కే పరిమితమయ్యాయి. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆఫ్ఘన్ నిర్ణీత 20 ఓవర్లలో 5వికెట్ల నష్టానికి 115పరుగులే చేసింది. గుర్బాజ్ (43) టాప్ స్కోరర్. ఇబ్రహీం జద్రాన్(18), రషీద్ ఖాన్(19నాటౌట్) విలువైన పరుగులు సాధించారు. అనంతరం లక్ష్య ఛేదనలో బంగ్లాను 17.5 ఓవర్లలో 105 పరుగులకే ఆలౌట్ చేసింది. వర్షం కారణంగా డక్‌వర్త్‌లూయిస్ పద్ధతి ప్రకారం మ్యాచ్‌ను 19 ఓవర్లకు కుదించారు. టార్గెట్‌ను 114 పరుగులుగా నిర్ణయించారు. అఫ్గాన్ 8 పరుగుల తేడాతో విజయం సాధించింది. దీంతో సూపర్-8 గ్రూప్-1 నుంచి భారత్‌తో పాటు అఫ్గాన్ సగర్వంగా నాకౌట్ స్టేజ్‌కు వెళ్లింది. గురువారం ఉదయం 6 గంటలకు దక్షిణాఫ్రికాతో తొలి సెమీస్‌లో అఫ్గాన్ తలపడనుంది. అదే రోజు రాత్రి 8 గంటలకు భారతజట్టు ఇంగ్లాండ్‌తో రెండో సెమీస్‌లో తలపడనుంది. సూపర్-8లో మూడు జట్ల భవితవ్యం తేల్చే చివరి మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగింది. ఈ టోర్నమెంట్‌లో సంచలన విజయాలు నమోదు చేస్తున్న అఫ్గాన్ ఈసారి కూడా పట్టు వదల్లేదు. లక్ష్యం చిన్నదైనా సరే బంగ్లాను కట్టడి చేసి విజయం సాధించింది.

రషీద్, నవీనుల్ అద్భుతం..

బంగ్లా ఇన్నింగ్స్‌లో ఓపెనర్ లిటన్ దాస్ (54) చివరి వరకూ క్రీజ్‌లో ఉన్నా తన జట్టును గెలిపించలేకపోయాడు. బంగ్లాదేశ్ నిష్క్రమణ 13 ఓవర్లప్పుడే తేలినా.. అఫ్గాన్ ఆశలకు గండి కొట్టేలా అనిపించింది. అయితే, కెప్టెన్ రషీద్ ఖాన్ (4/23), నవీనుల్ హక్ (4/26), ఫరూఖి (1/15), గుల్బాదిన్ (1/5) కీలక సమయంలో చెలరేగిపోయారు. బంగ్లాను ఒత్తిడికి గురి చేస్తూ వికెట్లు పడగొట్టారు. లిటన్‌తోపాటు సౌమ్యా సర్కార్ (10), తౌహిద్ (14) మినహా ఎవరూ రెండంకెల స్కోరు చేయలేదు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నవీనుల్ హక్‌కు లభించింది. ఈ టోర్నీలోనే ఆఫ్ఘన్ జట్టు న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలను ఓడించిన సంగతి తెలిసిందే.

స్కోర్‌బోర్డు...

ఆఫ్ఘనిస్తాన్ ఇన్నింగ్స్: గుర్బాజ్ (సి)సౌమ్య సర్కార్ (బి)రిషాద్ హొస్సైన్ 43, ఇబ్రహీం జద్రాన్ (సి)తంజిమ్ హసన్ (బి)రిషాద్ హొస్సైన్ 18, అజ్మతుల్లా (సి)లింటన్ దాస్ (బి)ముస్తాఫిజుర్ 10, గులాబుద్దిన్ (సి)సౌమ్య సర్కార్ (బి)రిషాద్ హొస్సైన్ 4, నబి (సి)శాంటో (బి)తస్కిన్ అహ్మద్ 1, కరీమ్ జనత్ (నాటౌట్) 7, రషీద్ ఖాన్ (నాటౌట్) 19, అదనం 13. (20ఓవర్లలో 5వికెట్ల నష్టానికి) 115పరుగులు.


వికెట్ల పతనం: 1/59, 2/81, 3/88, 4/89, 5/93 **బౌలింగ్:** తంజిమ్ హసన్ 4-0-36-0, తస్కిన్ అహ్మద్ 4-1-12-1, షకీబ్ 4-0-19-0, ముస్తాఫిజుర్ 4-0-17-1, రిషాద్ హొస్సైన్ 4-0-26-3,

బంగ్లాదేశ్ ఇన్నింగ్స్: లింటన్ దాస్ (నాటౌట్) 54, తంజిద్ హసన్ (ఎల్‌బి)ఫారుఖీ 0, నజ్ముల్ (సి)నబి (బి)నవీన్-ఉల్-హక్ 5, షకీబ్ (సి అండ్ బి)నవీన్-ఉల్-హక్ 0, సౌమ్య సర్కార్ (బి)రషీద్ ఖాన్ 10, తౌహిద్ హృదయ్ (సి)ఇబ్రహీం జద్రాన్ (బి)రషీద్ ఖాన్ 14, మహ్మదుల్లా (సి)మహ్మద్ (బి)రిషాద్ ఖాన్ 6, రిషాద్ హొస్సైన్ (బి)రషీద్ ఖాన్ 0, తంజిమ్ హసన్ (సి)నబి (బి)గులాబుద్దిన్ 3, తస్కిన్ అహ్మద్ (బి)నవీన్-ఉల్-హక్ 2, ముస్తాఫిజుర్ (ఎల్‌బి)నవీన్-ఉల్-హక్ 0, అదనం 11. (17.5ఓవర్లలో ఆలౌట్) 105పరుగులు.

వికెట్ల పతనం: 1/16, 2/23, 3/23, 4/48, 5/64, 6/80, 7/80, 8/92, 9/105, 10/105

బౌలింగ్: నవీన్-ఉల్-హక్ 3.5-0-26-4, ఫారుఖీ 2-0-15-1, నబి 2-0-15-0, రషీద్ ఖాన్ 4-0-23-4, నూర్ అహ్మద్ 4-0-13-0, గులాబుద్దిన్ 2-0-5-1.

అంబరాన్నంటిన సంబరాలు



ఆఫ్ఘనిస్తాన్ జట్టు టి20 ప్రపంచకప్ సెమీస్‌కు చేరడంతో అక్కడి క్రికెట్ అభిమానులు అంబరాన్నంటేలా సంబరాలు చేసుకున్నారు. కాబూల్‌లో వేల సంఖ్యలో అభిమానులు వీధుల్లోకి వచ్చి ర్యాలీ నిర్వహించారు. టి20 వరల్డ్‌కప్‌లో బంగ్లాదేశ్‌పై నెగ్గిన ఆ జట్టు.. సెమీస్‌లోకి ప్రవేశించింది. ఆ అద్భుత సందర్భాన్ని ఆఫ్ఘన్ క్రీడాభిమానులు ఫుల్ ఎంజాయ్ చేశారు. జనం భారీ సంఖ్యలో ర్యాలీ తీస్తున్న ఫోటోలు, వీడియోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. అలాగే నాన్‌గర్హార్ పట్టణంలో భారీ సంఖ్యలో క్రికెట్ ప్రేమికులు ర్యాలీ తీశారు. మ్యాచ్ ముగిసిన తర్వాత టీమ్ బస్సులోనే సంబరాలు చేసుకున్నట్లు సమాచారం. ఆఫ్ఘన్ కెప్టెన్ రషీద్ ఖాన్ తన జీవిత కల నెరవేరినట్లు పేర్కొన్నాడు. టోర్నీలో ప్రారంభంలో న్యూజిలాండ్‌ను ఓడించిన తర్వాత తమకు నమ్మకం పెరిగిందన్నాడు. ఆ ఫీల్‌ను వర్ణించలేనన్నాడు. ఈ వికెట్‌పై 135 స్కోరు పర్వాలేదనుకున్నామని, 20 రన్స్ తక్కువే అయినా, ఇదంతా మైండ్‌సెట్‌కు సంబంధించిన ఆట అని రషీద్ తెలిపాడు. ఆఫ్ఘన్ జట్టు సభ్యులపై కెప్టెన్ ప్రశంసలు కురిపించాడు. టీ20 లైనప్ చాలా బలంగా ఉందన్నాడు.

కెన్యా పార్లమెంట్‌కు నిప్పు

- పన్నుల పెంపుపై పెల్లుబుకిన ప్రజాగ్రహం
- పోలీసుల కాల్పుల్లో ఐదుగురి మృతి

నైరోబీ: పన్నుల పెంపునకు వ్యతిరేకంగా కెన్యాలో ప్రజాగ్రహం వెల్లువెత్తింది. పన్నుల పెంపు బిల్లుకు వ్యతిరేకంగా కెన్యాలో చేపట్టిన ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. ఈ ఆందోళనల్లో భాగంగా పార్లమెంటును ముట్టడించిన వేలాది మంది ఆందోళనకారులు రెచ్చిపోయారు. పార్లమెంటు ప్రాంగణంలో పలు భాగాలకు నిప్పంటించారు. ఆందోళనకారులను అదుపు చేసేందుకు పోలీసులు టియర్‌గ్యాస్ ప్రయోగించడంతోపాటు కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో కనీసం ఐదుగురు మృతి చెందినట్లు సమాచారం.

జీవన వ్యయం భారంతో సతమతమవుతోన్న కెన్యాలో.. పన్నులను పెంచేందుకు అక్కడి ప్రభుత్వం ఇటీవల ఓ బిల్లును తీసుకువచ్చింది. ఆ ఆర్థిక బిల్లుకు తాజాగా పార్లమెంటు ఆమోదం తెలిపింది. అధ్యక్షుడు సంతకం చేసేందుకు దాన్ని పంపించడమే తరువాయి. ఈ బిల్లును వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా ఆందోళనలు మొదలయ్యాయి. ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ అనేక నగరాల్లో నిరసనలకు పిలుపునివ్వగా.. పలుచోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి. అటు పార్లమెంటు ప్రాంగణంలోకి ప్రవేశించేందుకు వేలాదిమంది ఆందోళనకారులు ప్రయత్నించారు. బారికేడ్లను చొచ్చుకొని రావడంతో భద్రతా సిబ్బంది టియర్ గ్యాస్ ప్రయోగించడంతో పాటు కాల్పులు జరిపారు.



కెన్యా పార్లమెంట్‌వద్ద ఆందోళన చేస్తున్న ప్రజలు

మంధానాకు 4వ ర్యాంక్

ఐసిసి మహిళల వన్డే ర్యాంకింగ్స్ విడుదల

దుబాయ్: అంతర్జాతీయ క్రికెట్ మండలి(ఐసిసి) తాజా ర్యాంకింగ్స్‌లో భారత బ్యాటర్లు సత్తా చాటారు. మహిళలజట్టు వైస్ కెప్టెన్ స్మృ తి మంధాన 4వ ర్యాంక్‌లో నిలువగా.. కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్ రెండు స్థానాలు మెరుగుపరుచుకొని 9వ స్థానంలో నిలిచింది. దక్షిణాఫ్రికా మహిళలతో స్వదేశంలో జరిగిన మూడు వన్డేల సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేయడం, ఆ సిరీస్‌లో వీరిద్దరూ బ్యాటింగ్‌లో రాణించడంతో వారిద్దరి ర్యాంకులు మెరుగయ్యాయి. మంధాన దక్షిణాఫ్రికాపై 117, 136, 90పరుగులతో రాణించగా.. హర్మన్‌ప్రీత్ రెండో వన్డేలో 103పరుగులతో కదం తొక్కిన సంగతి తెలిసిందే. ఐసిసి మంగళవారం విడుదల చేసిన ర్యాంకింగ్స్‌లో మంధాన 738రేటింగ్ పాయింట్లతో, హర్మన్ ప్రీత్ కౌర్ 648రేటింగ్ పాయింట్లతో ఆయా స్థానాల్లో నిలిచారు. వీరిద్దరూ బ్యాటర్ల జాబితాలో టాప్-10లో చోటు దక్కించుకోవడం విశేషం.

టి20లనుంచి కూడా వైదొలుగుతున్నా.. : వార్నర్



బార్బొడాస్: ఆస్ట్రేలియా ఓపెనర్ డేవిడ్ వార్నర్ టి20ల నుంచి కూడా వైదొలిగాడు. అమెరికా-వెస్టిండీస్ వేదికగా జరిగే మెగా టోర్నీ అనంతరం టి20లనుంచి వైదొలుగుతున్నానంటూ ఇప్పటికే ప్రకటించిన వార్నర్.. ఆస్ట్రేలియా జట్టు సెమీస్‌కు చేరడంలో విఫలం కావడంతో ట్విటర్ వేదికగా తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని వెల్లడించాడు. 'భారత్‌తో జరిగిన మ్యాచ్ చివరిది' అంటు ట్వీట్ చేశాడు. అంతర్జాతీయ క్రికెట్ వన్డే, టెస్టుల పార్మాట్‌లనుంచి ఇప్పటికే వైదొలిగిన వార్నర్... టీమిండియాతో సోమవారం జరిగిన మ్యాచ్‌లో ఆరు బంతులు ఎదుర్కొని ఆరు పరుగులే చేసి నిరాశపరిచాడు.

Published and Printed by Mallajosyula Venkata Subrahmanya Sarma on behalf of Prajasakti Printers & Publishers Private Limited from D.No.27-30-4,Akulavari Street,Governorpet, Vijayawada, Krishna Dt., and Printed at Prajasakti Printers & Publishers Private Limited, D.No.14-12-19, Krishna Nagar, Tadepalli (M), Guntur Dt., Editor : Bendi Tulasi Das, Ph : 9490099275, email:editorprajasakthi@gmail.com, RNI Regd.No. 15795/68